THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

OFFICIAL REPORT

Sixth day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 2nd July 1964.

The House met at Half past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

JUTE MILLS

81—

*778 (2908) Q.—*Sri K. Appala Naidu (Revidi)*: Will hon. the Chief Minister be pleased to state;

(a) the number of Jute Mills in Andhra Pradesh at present:

(b) the number of them in Co-operative and Private Sectors respectively;

(c) whether the Government propose to establish additional Jute Mills in the State in Co-operative Sector; and

(d) if so, whether there is any scope to establish the mill in Vishakapatnam District on Co-operative basis?

The Chief Minister (Sri K. Brahmananda Reddy):
(a) 6.

(b) All of them are in the private sector.

(c) The policy of the Government of India at present is not in favour of licensing additional capacity in the country. However, the scope for permission of jute factory in the co-operative sector in the State is being examined.

శ్రీ ఎం. పిచ్చయ్య : అధ్యక్ష మహాశయా, ఇప్పుడు ఆరు జనపనార మిల్లులు పనిచేస్తున్నాయని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. అందులో ఎంత ఉత్పత్తి జరిగిందో తెలియజేస్తారా? రాష్ట్రంలో జరుగుతున్న ఉత్పత్తిలో విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ఎంత దిగుమతి అవుతుందో చెప్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ప్రొడక్షనుగురించి నాదగ్గరలేదు. చాలభాగం ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నది.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) : జనపనార శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో 75% పండుతున్నది. అందుచేత శ్రీకాకుళం జిల్లాలో సహకార జనపనారమిల్లు ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి ఆలోచన ఉన్నదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : శ్రీకాకుళం జిల్లాలో జ్యూటు మిల్లును ఏర్పాటుచేయడానికి చాలా అవకాశాలున్నాయి. Raw material ఎక్కువగా grow చేస్తున్న జిల్లా అది. Total area in the country 7.5 లక్షల ఎకరా లయితే మన రాష్ట్రంలో 1.34 లక్షలుంది. శ్రీకాకుళం జిల్లా జ్యూటు గ్రోయర్సు కో-ఆపరేటివు సొసైటీ లిమిటెడు గవర్నమెంటుని అప్రోచి అయి సెంట్రలు గవర్నమెంటుకి రికమెండు చేయవలసినదని కోరినారు. కలెక్టరు జిల్లా మార్కెటింగు కమిటీయొక్క ex-officio చైర్మనుగా రికమెండు చేసినారు. డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సుకి పంపినాము, వారి రిపోర్టు రాగానే కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని మనవి చేస్తున్నాను.

Sri S. Vemayya (Buchireddipalem): May I know the location of the six mills referred to and whether there are any proposals to expand these mills?

Sri K. Brahmananda Reddy: One is Messrs. Krishna Jute Mills Ltd., Eluru.

2. Nellimerla Jute Mills Ltd., Nellimerla.
3. Chittivalasa Jute Mills, Ltd., Chittivalasa.
4. Bhajrung Jute Mills, Guntur.
5. Hindustan General Produce Co. Ltd., Vizianagaram.
6. Arun General Industries, Vizianagaram.

శ్రీ ఎన్. వెంకటస్వామి (పరుచూరు) : అధ్యక్షా, జనపనార ప్రొడక్టుల విషయంలో చాల డిమాండుగా ఉంది. అందువల్ల ప్రయివేటు సెక్టారులోగాని పబ్లికు సెక్టారులోగాని ఎన్ని దరఖాస్తులు పెండింగుగా ఉన్నాయి? రికమెండు చేసినవి ఏమాత్రం ఉన్నాయో చెబుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ప్రయివేటు సెక్టారునుంచి అప్లికేషన్సు ఏమీ లేవు. నేను ఇప్పుడే మనవిచేసినట్లు శ్రీకాకుళం జిల్లానుంచి డిస్ట్రిక్టు జ్యూటు గ్రోయర్సు కో-ఆపరేటివు సొసైటీనుంచి అప్లికేషను వచ్చింది. కలెక్టరు సిఫార్సు చేసినారు. డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సుకి పంపినాము. అది రాగానే రికమెండు చేస్తాము.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) : కో-ఆపరేటివు సెక్టారులో ఒక జ్యూటు మిల్లును తీసుకునే విషయం ఎగ్జామిన్ చేస్తామని చెప్పారు. అయితే ఏలూరులో శ్రీకృష్ణా జ్యూటుమిల్సు 'పన్నుల బాధ ఎక్కువగా ఉంది. డిస్పోజు చేయడానికి సిద్ధముగా ఉన్నాము ప్రభుత్వ రంగములోకి తీసుకోవలసినది' అని కోరారా? ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలోచేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అది మాదగ్గర ఏమీలేదు. అది వచ్చేటట్లు ఉంటే తప్పకుండా consider చేస్తాం.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) : అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్రంలో ఉండే జ్యూటు మిల్సుకి ప్రభుత్వంగాని Finance corporation గాని లోన్సు యిచ్చిందా? ఇస్తే inefficiency of the management వల్ల ఉత్పత్తి దెబ్బ తింటున్నది కనుక take over చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : మేము డబ్బేమీ యిచ్చినదిలేదు, ఎక్కడా కూడా. ప్రొడక్షను బాగానేఉంది. Inefficiency మా నోటీసుకి రాలేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : ప్రభుత్వం ప్రయివేటురంగంలో ఉన్న జ్యూటు మిల్లుల విషయం పరిశీలిస్తుందని చెబుతున్నారు. పాత మిల్లులను తీసుకుంటే డబ్బు మురిగిపోవడం జరుగుతుంది కనుక క్రొత్తవాటిని పెట్టేవిషయం పరిశీలనచేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : జ్యూటు మిల్లులున్నాయి, ప్రయివేటు సెక్టారులోనని మనవి చేశాను. శ్రీకాకుళం జిల్లా కో-ఆపరేటివు సెక్టారుకి సిఫార్సు చేయబోతున్నామని మనవిచేశాను.

CEMENT FACTORIES IN TELANGANA AREA

82—

*809 (3631) Q.—*Sarvsri E. Ayyapu Reddy* and (*Midthur*) *G. C. Kondiah* (*Nellore*) : Will hon. the Chief Minister be pleased to state

(a) the number of cement factories in the telangana area at present ;

(b) the cement factories that have been started so far in the Third Plan ;

(c) The total production capacity of all the factories in the State in the year 1953 ; and

(d) whether any loan has been granted to any cement manufacturing concerns in the State by the Government or by the Finance Corporation ?

Sri K. Brahmananda Reddy : (a) One, Sir.

(b) No new cement factory has been stated during the Third plan period ;

(c) 12.33 lakh tons per annum in all is the licenced capacity.

(d) No, please.

శ్రీ జి. సి. కొండయ్య: సిమెంటు కొరతవల్ల ధరలుపెరగడం అనేది ఉంది. కాబట్టి సిమెంటు ఉత్పత్తి పెంచడానికి ఎక్కువ ఫ్యాక్టరీలను పెట్టే ఆలోచన ఉందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఉందని మనవిచేశాను. రామకృష్ణా సిమెంటు, కృష్ణా సిమెంటు, ఆంధ్రా సిమెంటు, పాణ్యం సిమెంటు, అసోసియేటెడ్ సిమెంటు, మంచిర్యాల యివన్నీ ఉన్నాయి. ఇదివరకు కొన్ని సిమెంటు ఫ్యాక్టరీలకు లైసెన్సు యివ్వబడినది. I think they have not gone into production. ఆంధ్రా రీజియన్‌లో India Cement Limited, Vijiayanagaram, Visakhapatnam. B. V. Krishna Reddy, Yerraguntla. తెలంగాణా రీజియన్‌లో

A. K. Cements. Bhongir;

Minerals & Fertilizers, Tandur

Andhra Pradesh Mining Corporation Ltd., Bonakallu

V. B. Rao, Alampur, Mahabubnagar District.

AG.O. has since issued a letter of intents to Sri Balreddy for establishing a unit at Asifabad.

తరువాత ఎర్రగుంట్లకు హిందుస్థాన్ షుగర్ లిమిటెడ్ ఒక యూనిటుకి apply చేసినారు.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ—టౌన్): అధ్యక్షా. మొత్తం ఫ్యాక్టరీల కెపాసిటీ 12,33,000 టన్నులని తెలిపినారు. దానిలో ఎంత ఉత్పత్తి [illegible] gap ఎంతో తెలిపిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఉత్పత్తి అవుతూనే ఉన్నది. డిమాండు అంటే ఇది మళ్ళీ సెంట్రల్ పూల్, డిస్ట్రిబ్యూషను వగైరా. మన రాష్ట్రంలో ప్రొడ్యూసుచేసినది మనమే ఉపయోగించుకోవడము కాదు, షుగరు మాదిరిగా సెంట్రల్ పూల్, లైసెన్సు యివ్వబడిన కొంతమంది ఇంతవరకు ఉత్పత్తి చేయక పోతే వారికి కూడా చెప్పడం జరిగింది.

శ్రీ జి. సి. కొండయ్య : మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నదానిలో మన అవసరాలు లెక్క వేసుకుని ఆమేరకు పంపకానికి ఉంచుకుని మిగిలినది ఎగుమతిచేయాలని ఇంకా gap ఉంటే ఇతర ప్రాంతాలనుంచి తెప్పించి డిస్ట్రిబ్యూషను చేయాలని సూచిస్తున్నాను. అది ఆలోచిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అది ఏమీలేదు. Total production in the entire country తీసుకుని సెంట్రల్ పూల్ లోంచి డిస్ట్రిబ్యూటు చేస్తారు. సిమెంటుకి కొరతగా ఉందనేది నిస్సందేహము. చీఫ్ మినిస్టర్ల కాన్ఫరెన్సులో వచ్చిన విషయం సిమెంటు ప్రొడక్షను అయినది మన needs కి సరిపోవడం లేదు. మన మైనరు ఇరిగేషను వర్క్సు, sluices, surplus weirs యిటువంటివి కట్టుకొనడానికి యిబ్బందిగా ఉంది. వారి నోటీసుకి తీసుకునివచ్చి additional capacity లైసెన్సు చేయడం, active steps తీసుకోవలసినదని కూడా చెప్పడం జరిగింది.

శ్రీ యస్. వేమయ్య : అధ్యక్షా, సెంట్రల్ పూల్ నుంచివచ్చే కోటా యొక్క latest figures ఎంత ? మన requirements సరిపోయినంతగా కోటా వస్తుందా ? అది సకాలములో move అయ్యేదానికి ఇబ్బందులున్నవని ప్రభుత్వానికి తెలుసా ? వాటిని అధిగమించడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : మనకు సరిపోయినంత లేదని మనవిచేశాను.

శ్రీ కె. రాఘవులు (జనగాం) : అధ్యక్షా, సిమెంటులో బూడిద కలుపుతున్నట్లు రిపోర్టు ప్రభుత్వానికి అందినదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : సిమెంటులో బూడిద కలిపారని మా నోటీసుకు రాలేదు.

శ్రీ యమ్. పిచ్చయ్య : అధ్యక్షా, ఇప్పుడు తయారవుతున్న సిమెంటులో control rate ని ఉల్లంఘించి బ్లాక్ మార్కెట్ లో ఎన్ని టన్నులు అమ్మకము జరుగుతోంది. దానిని అరికట్టడానికి ప్రభుత్వము చర్యలు తీసుకొన్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ప్రభుత్వ అవసరాలకు ఇంత కోటా అని, ప్రైవేటు అవసరాలకు ఇంత అని వారు distribute చేస్తారు. అక్కడనుంచి తీసుకొన్నవారు వేరే బ్లాక్ మార్కెట్ లో అమ్ముతున్నారేమో చెప్పలేను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, సిమెంటు మన రాష్ట్రానికి సరిపోవడములేదని, సెంట్రల్ పూల్ నుంచి మనకు వస్తున్నదని, ముఖ్యమంత్రిగారు చెప్పారు. మనరాష్ట్రములో 6 ఫ్యాక్టరీలు కట్టాలని అప్లికేషన్లు వచ్చినట్లు, కొన్ని recommend చేసినట్లు చెప్పారు. అవి వెంటనే production లోకి వచ్చేటట్లు చర్యలు తీసుకొంటారా? ఇండియా మొత్తముపైన సిమెంటు కొరతగా వున్నట్లు కన్పిస్తున్నది. ఈ పరిస్థితులదృష్ట్యా ఆ ఫ్యాక్టరీలను కట్టడానికి తీసుకొన్న చర్యలు ఏమి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Recommend చేయడము కాదు. India Cement Ltd., B.V. Krishnareddy, A. C. Cements, Mineral and Fertilisers, Tandur, Andhra Pradesh Mining Corporation Ltd., Bonakallu, V. B. Rao, Alampur, Mahbubnagar District ఇవన్నీ లైసెన్సు తీసుకొన్నవి. So far Andhra Pradesh Mining Corporation Ltd. Bonakallu దగ్గర లైసెన్సు తీసుకొన్నవారు activeగా proceed అవుతున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వీరికి ఎప్పుడు లైసెన్సులు ఇచ్చారు? ఇంతవరకు జరపలేదా? సిమెంటు ఖరీదు రోజు రోజు పెంచినందువల్ల ప్లానింగు ఖర్చు పెరిగిపోయి దేశానికి భారమవుతుంది. అందువల్ల ధర పెరుగకుండా చూడాలని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ లైసెన్సులు తీసుకొన్నవారు వెంటనే ఫ్యాక్టరీలు ప్రారంభించేటానికి వత్తిడి చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : తప్పకుండా తగు చర్యలు తీసుకొంటాము. లైసెన్సుహోల్డర్లకు ప్రోత్సహించి నిర్దుష్టమైన చర్యలు తీసుకోవాలని అనుకొంటున్నాము.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం): అధ్యక్షా, మన స్టేటులో తయారయ్యే సిమెంటులోగాని, సెంట్రల్ పూల్ నుంచి వచ్చే సిమెంటులోగాని మన ప్రభుత్వమువారు ఉపయోగించే సిమెంటు శాతము ఎంత? ఈ సిమెంటు ధర వరకముగా నిర్ణయింపబడుతుంది ప్రభుత్వమువారే ఒక ఫ్యాక్టరీని పెట్టినట్లయితే ఈ planned economy లో బాగుంటుందికదా, అటువంటి ఆలోచన జరుగుతున్నదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : పశాతమో నాదగ్గర information లేదు. 75% అంటున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ : అధ్యక్షా, మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీ ప్రాజక్టు బోర్డు తన తరఫున పెడతాను అని అంటే పెర్మిషన్ ఇవ్వలేదు, private firm కి ఇచ్చారు. రామకృష్ణ సిమెంటు వర్క్సు, దానికివున్న యంత్ర విభాగాలను దేశానికి ఒకటి చోట తీసుకొనివచ్చి పెట్టడమువల్ల production నష్టపడుతోందని, రాష్ట్రము మొత్తముమీద full capacity లో work చేయకపోవడానికి ఈరకమైన installations లో వున్న లోపమే కారణము అని గమనించి ఇక ముందయినా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటుందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఈ installation లోపమువల్ల మాచెర్లలో కొన్నాళ్లు దెబ్బతినడము, సరిగా produce చేయలేకపోవడం జరిగింది. తరువాత full capacity లో produce చేస్తున్నది.

శ్రీ యస్. వ్రిసాదరావు (ఖమ్మం) : అధ్యక్షా, రాష్ట్రములో కొత్తగా లైసెన్సులు ఇచ్చిన యూనిట్స్ వల్ల అదనముగా produce అయ్యే సిమెంటు ఎంత ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇప్పుడు లైసెన్సు చేసిన ప్రకారము 1 lakh 98 thousand to 2 lakh tons capacity for each.

శ్రీ ఎ. వర్వేశ్వరరావు : అధ్యక్షా, సెంట్రల్ పూల్ నుంచి రాష్ట్రాలకు ఏ basis పైన కోటాలను ఏర్పాటుచేస్తున్నారు, కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలలో కొత్త బిల్డింగ్సు కట్టుకోవలసిన అవసరం వుంటుంది. దానిలో మన ప్రభుత్వము priority [illegible] ఆంధ్ర రాష్ట్రములో [illegible]

వున్న కోటానుంచి మనకు ఇస్తున్నారా? లేక ఏ గుజరాత్‌నుంచో, రాజస్థాన్‌నుంచో మనకు సప్లయిచేస్తున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : రాజస్థాన్ అని కాదు. Total capacity in the country ఎంత అనేది చూసి, రాష్ట్ర అవసరాలను, అవకాశాను-బట్టి distribute చేస్తారు.

శ్రీ యల్. లక్ష్మణదాసు (పాతపట్నం) : అధ్యక్షా, సిమెంటు సప్లయిలో పల్లెలలోని రైతులకు చాల అన్యాయము జరుగుతోంది private merchantsకి ఇచ్చేబదులు ప్రత్యేకమైన సంస్థను ఏర్పాటుచేసి distributionకి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : కేవలము ప్రభుత్వ అవసరాలకే కాకుండా, తహశీల్‌దార్లకు, కలెక్టర్లకు ఇంత కోటా అని ఇచ్చి వారిని distribute చేయమని వున్నది.

శ్రీ టి. బాలకృష్ణయ్య (సత్యవీడు) : అధ్యక్షా, 4 వ పంచవర్ష ప్రణాళికలో కొత్తగా సిమెంటు ఫ్యాక్టరీలను ప్రారంభించడానికి ఏదయినా ప్రపోజల్సు వున్నవా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Private licensees కొంతమంది వున్నారని మనవిచేశాను. వారి విషయములో చర్యలు తీసుకోవాలని అనుకొంటున్నాము. పబ్లిక్ సెక్టారులో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ మైనింగు కార్పొరేషన్ తరఫున బోనకల్లు ఫ్యాక్టరీ ఒకటి వుంది అని మనవిచేస్తున్నాను.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు : అధ్యక్షా, All India pool అని తెలిపారు. అసలు All India production ఎంత? All India demand ఎంత ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Actual figures నాకు తెలియవు. Production కంటె demand చాల ఎక్కువగా వుంది.

శ్రీ పి. [illegible] ([illegible]) : అధ్యక్షా, [illegible]

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ప్రతి జిల్లాకలెక్టరు చేతిలోను, తహశీల్దారు చేతుల్లోను కొంత కోటాను పెట్టడము జరిగింది.

Sri P. Rajagopala Naidu : The quotas given to Tahsildars and Collectors are meant for any contractor but not for peasants. Therefore, a separate quota may be issued for the peasans.

Sri K. Brahmananda Reddy : It is not meant for contractors. It is meant for agriculturists and others.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) : అధ్యక్షా, రైతులకు 2, 3 బస్తాల సిమెంటు కావాలంటే ఒక రూపాయ స్టాంపుతో అప్లికేషన్ పెట్టాలి. దానిపైన ఓవర్‌సీర్ చేత estimate వేయించాలి. ఇదంతా చాల కష్టముగా వుంది కాబట్టి కనీసము 5 బస్తాల వరకు రైతులకు రూపాయ స్టాంపు లేకుండా అప్లికేషన్ పెట్టినా ఇప్పించేదానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అసలు production తక్కువగా వుంది. Demand చాల ఎక్కువగా వుంది. వారు చెప్పినట్లు అప్లికేషన్ లేకుండా, అవసరము ఏదో తెలియకుండా ప్రతి వారికి అప్లికేషన్‌పైన 5 బస్తాలు ఇచ్చే శక్తి వుంటే తప్పకుండా ఇవ్వవచ్చు కాని అటువంటిది లేదు.

శ్రీ పి. గున్నయ్య : అధ్యక్షా, తహశీలుదార్లు సప్లయి చేసేపద్ధతి సామాన్య ప్రజలకు కొంచెము ఇబ్బందిగా వుంది. అందువల్ల పంచాయితీ సమితి ద్వారా ఈ సిమెంటును సప్లయిచేయడానికి ఏదయినా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : బాగానే వుంది. ఆలోచనచేస్తాము.

శ్రీ పి. కోటేశ్వరరావు (పెదకాకాని) : అధ్యక్షా, రైతులు తహశీలుదార్లకు సిమెంటు కోసము అప్లికేషన్ పెట్టుకొన్నప్పుడు ప్రతి బస్తాకు రు. 2/-లు ముడుపు చెల్లించుకొంటేనే గాని కోటా ఇవ్వడంలేదని ప్రభుత్వ దృష్టికి వచ్చినదా ? అలాంటిది లేకుండా చేయడానికి ప్రత్యేకమైన శ్రద్ధతీసుకొంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : [illegible]

శ్రీ యస్. లక్ష్మణదాసు : అక్కడా, కర్నూలు, తహశీలుదార్ల చేతులలో పెర్మిట్స్ ఇచ్చే అధికారము ఉన్నప్పటికి అక్కడ private merchants stockists అవడమువల్ల stock వస్తుందనగానే వారు పెర్మిట్స్ సంపాదించుకొంటున్నారు. కాబట్టి వారిచేతిలోనుంచి తీసివేసి ఏదయినా ప్రత్యేకమైన సంస్థను ఏర్పాటుచేసి పంపకముచేస్తే అందరికి అందుతుంది. ఇది ఆలోచిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇవన్నీ ఆలోచించిన తరువాతనే ప్రస్తుత పద్ధతి నిర్ణయించడము జరిగింది.

EXPORT OF IRON ORE STONE

83—

* 812 (3706) Q :— *Sri S. Vemavva* :— Will hon. Minister for Finance be pleased to state :

(*a*) the quantity and quality of iron ore stone exported during 1962–63 upto 31–12–1963 from the State to other countries and other States ; and

(*b*) the amount realised for the above quantity ?

The Minister for Finance (Dr. M. Chenna Reddy) :—

(*a*) The Honourable Member presumably desires information for the years 1962 and 1963. If so, a quantity of 3, 91, 993.20 tons of Iron Ore has been exported during the said period as detailed below :

1. Feb 58% to 61%	7,031 tons
2. fe 62%	1,23,980 ,,
3. More than 62% fe	1,37,813.20 ,,
4. fe 65%	23,169 ,,
Total	3,91,993.20

(*b*) About Rs. 30 lakhs.

శ్రీ ఎస్. వేమయ్య : ఏ ఏ ప్లేసెస్ నుండి ఎక్స్‌పోర్ట్ జరుగుతున్నది ? ఎక్స్‌పోర్ట్ చేసే క్వాంటిటీని డిస్ట్రిక్ట్ చేసే ప్రపోజల్ వున్నదా ? ఈ క్వాంటిటీ అంతా పోతే తరువాత మనకు రా మెటీరియల్ కొరత వచ్చే ప్రమాదం వున్నదా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి: 3 లక్షల 91 వేల టన్స్‌తో జిల్లావారి లెక్కలు ఉన్నాయి. 1962 వ సంవత్సరంలో నెల్లూరు నుండి 2,691 టన్నులు, కర్నూలు నుండి 22,447 టన్నులు, అనంతపురం నుండి 5,000 టన్నులు, కమ్మం నుండి 65,536 టన్నులు, కృష్ణా నుండి 1,02,084,24 టన్నులు, 1963 వ సంవత్సరంలో కర్నూలు నుండి 27747.18 టన్నులు, అనంతపురం నుండి 18769, నెల్లూరు నుండి 4340, కమ్మం నుండి 57855, కృష్ణా నుండి 87534.77 టన్నులు ఎక్స్‌పోర్టు అయ్యాయి. ఎక్స్‌పోర్టు ఆంధ్రాపోర్ట్సు నుండి ప్రక్క మైసూరు రాష్ట్రం నుండి వచ్చేది కూడా వుంది. మన రాష్ట్రంలోని జిల్లాల నుండి పోయే సంఖ్య యిచ్చాను. ఈ ఎక్స్‌పోర్ట్సును తగ్గించి ఎందుకు డిస్కరేజ్ చేయాలని అనిపిస్తున్నదో నాకు తెలియటం లేదు. మనం ఎక్స్‌పోర్ట్సుచేసి ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ సంపాదిస్తున్నాము. ఎన్నటికైనా మనం స్వయంగా ఉపయోగించుకొనే పరిస్థితి కలిగితే మనకు వు డవలసిన కెపాసిటి, స్టాప్సు పైన తగిన చర్య తీసికొనటానికి వీలుంటుంది.

శ్రీ యం. పిచ్చయ్య (పేకాలావుపేట) : మన రాష్ట్రంలోని ముడి ఇనుము మన రాష్ట్ర అవసరాలకు ఎంత ఖర్చు పెడుతున్నారో మంత్రిగారు తెలియచేస్తారా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : మన అవసరాలకు చూసుకొనే ఈ పని చేస్తున్నాము. ఎక్కడయితే కాన్‌సన్‌ట్రేషన్ వున్నదో అక్కడ పెద్ద స్టీల్ ప్లాంట్ పెట్టటం జరుగుతుంది.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు : 30 లక్షల రూపాయలు విలువచేసే ఐరన్ ఓర్ ఎగుమతి చేశామని మంత్రిగారు చెబుతున్నారు. డబ్బుకు ఎగుమతి చేసే బదులు ముడి పదార్థాన్ని ఎగుమతి చేసి ఫినిష్డ్ గుడ్స్ తీసుకొనేటట్లు బార్టర్ సిష్టమ్ ప్రవేశ పెడితే బాగుంటుందేమో ఆలోచిస్తారా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి: ఇది మన స్టేటు వక్ కెట్టు కాదు. కేంద్రంవారు చూస్తారు. మనకు కావలసిన ఫారిన్ ఎక్స్ఛేంజ్‌కు ఉపయోగపడితే దానికి ఉప యోగించుకొంటాము కాని, అంతకంటె ఏమీ లేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఇది మన స్టేట్‌లో ఎక్కడా లేదు కనుక ప్రోత్సహించటానికి కొత్తగూడెం, కృష్ణ మధ్యలో ఒక బ్లాస్ట్ ఫర్నేస్ పెట్టా లని ప్రభుత్వ ఆలోచన వుందని లోగడ చెప్పటం జరిగింది. కృష్ణ జిల్లా నుండి ఎక్కువ ఎగుమతి అవుతున్నది కాబట్టి ఆ ప్రాంతంలో బ్లాస్ట్ ఫర్నేస్ పెట్టటానికి అవకాశం వున్నదా? అక్కడ పెడితే అంత క్వాంటిటీ ఎవైలేబులిటీగా వుంటుందా? ఆ విషయం గురించి ప్రభుత్వం ఏమి ఆలోచించింది ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : యాక్చ్యువల్‌గా ఎన్ని టన్నులు కావాలి అనేది ఇప్పుడు చెప్పలేను. దానిని దృష్టిలో పెట్టుకొని, ఇటువంటివాటికి అవకాశంవుంచి ఈ పని చేయటం జరుగుతున్నది.

Sri E. Ayyapu Reddy : May I know, Sir, the percentage of the total quantity which has been exported through the port in Andhra ?

Dr. M. Chenna Reddy : If the percentage is meant for the entire country, Sir, I can give one example. In 1959 as against 3.36 lakhs of tons that were exported from Andhra ports, 24.34 lakhs of tons were exported from the ports of this country. It will be roughly about 12% of the entire exports from this country.

శ్రీ యస్. వేమయ్య : ఎవరెవరికి లైసెన్సులు ఇచ్చారు ? అంతా మన రాష్ట్రానికి చెందినవారేనా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : మన రాష్ట్రానికి చెందినవారు, వేరే వారు వున్నారు. రూల్సు ప్రకారం ఎవరెవరు ఎప్లయి చేస్తారో వాటి ప్రకారం జరుగుతుంది.

DEFENCE METALLURGICAL LABORATORY AND RESEARCH LABORATORY IN HYDERABAD

84—

*840 (3964) Q.—*Sri Vemayya* :— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there are proposals with the Government to establish Defence Metallurgical Laboratory and Defence Research Laboratory in Hyderabad West Taluk during the current year; and

(b) the estimated cost of the scheme?

Sri K. Brahmananda Reddy: (a) Yes, Sir.

(b) Information is not available.

ఈ లాండ్‌ను ఫ్రీగా ఇస్తామని చెప్పడం జరిగింది. మెటలర్జికల్ లేబొరేటరీస్‌కు 250 ఎకరాల భూమి వుంది. డిఫెన్స్ డెవలప్‌మెంట్ అండ్ రిసెర్చి లేబొరేటరీస్‌కు కూడా మేము ఎంక్వయిర్ చేశాము. 241 acres of private land and about 20 acres of Government land అవి డిఫెన్స్ అథారిటీస్‌కు ఇచ్చాము. ఇంకా కొద్ది లాండ్ గురించి పేచీవస్తే దానినికూడా Special Deputy Collector సెటిల్ చేశారు. ఆ కాస్తా కూడా ఇవ్వటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ ఎస్. వేమయ్య: లాండ్ విషయం మాత్రమే మంత్రిగారు తెలియ చేశారు. ఈ స్కీమ్ ఎస్టాబ్లిష్ చేయటానికి ఎంత డబ్బు అవుతున్నది? మన ప్రభుత్వము, కేంద్రప్రభుత్వము కలిసి ఇస్తున్నవా, లేక కేంద్రప్రభుత్వమే ఇస్తున్నదా, రెండు ప్రభుత్వములు ఇస్తుంటే ఎంతెంత భాగం ఇస్తున్నది?

Sri K. Brahmananda Reddy: It is a completely Government of India Project.

శ్రీ పి. రాజగోపాలనాయుడు: ఈ భూమిని హైదరాబాదులో ఏ ప్రాంతంలో సేకరించారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: మెటలర్జికల్ లెబోరేటరీస్‌కు కంచెన్‌బాగ్ ఏరియా వద్ద ఇస్తున్నాము. ముందు డిఫెన్స్ డెవలప్‌మెంట్ అండ్ రిసెర్చి లేబొరేటరీస్‌కు మైహారం లైన్స్ వద్ద ఇస్తామన్నారు. కాని దానిని మార్చి కంచెన్‌బాగ్ ఏరియాలో ఎడ్జసెంట్‌గా వున్న ప్రదేశాన్నే ఇస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): ఎక్వైర్ చేసి ఫ్రీగా ఇస్తామని చెప్పామన్నారు. కాని లాండ్ ఎక్వైర్ చేసినతర్వాత ధర ఇవ్వవలసిందని అడగడంచేత కొంత ఢిలే అయింది. ఆ సమస్య పరిష్కారమైనదా, అవుతున్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : మేము ధర ఇవ్వవలసిందని అడగలేదు. ప్రక్కనున్న లాండ్ కొద్దిగా ఎక్వైర్ చేయటానికి కొద్ది పేచి ఉంటే అదికూడా సెటిల్ అయింది. దానికి కూడా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇష్యూ చేయబోతున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ప్రక్కనున్న లాండ్‌ను ఎక్వైర్ చేసినప్పుడు మన ప్రభుత్వం కాస్ట్ పే చేసిందా లేక కేంద్రప్రభుత్వం చేసిందా లేక హై ప్రైస్ అయ్యేటప్పటికి వెనక్కు తగ్గారా ?

Sri K. Brahmananda Reddy: So far 341 acres of private land and 19.43 acres of Government was handed over to the Defence authorities.

AGENCY ALLOWANCES

85—

*1138 (4004F.) Q.—*Sri A. Lakshmi Naidu (Naguru)*:— Will the hon. Minister for Finance be pleased to state :

(a) the action taken on the Memorandum submitted by Sri A. Lakshmi Naidu, M.L.A., to the hon. Chief Minister on 27-7-1963 regarding the sanction of Agency Allowances in Bhadragiri - Agency area, Parvathipuram Taluk, Srikakulam District during his visit to Tadikonda ; and

(b) whether any orders have been sent sanctioning the same, and if so, when ?

Dr. M. Chenna Reddy :—The Memorandum stated to have been submitted to the then Chief Minister on 27—7—1963 is not traceable. It may, however, be informed that no Agency Allowance as such is sanctioned to Government Servants. The hon'ble Member may be referring to the unhealthy localities special pay. It may be stated that Bhadragiri along with 55 other places in the Agency has been declared as healthy after taking into

consideration the spleen rate etc. prevailing at these places as reported by the Director of Public Health and the payment of unhealthy localities' special pay to the employees working at these places has been stopped with effect from 1—8—1963. If any further information is required the hon'ble Member is requested to kindly furnish a copy of his Memorandum.

(a) In view of the reply given against (a) above, this does not arise.

27—7—63 తేదీన ముఖ్యమంత్రిగారికి సమర్పించబడినట్లు చెప్పబడిన మెమొరాండమ్ యొక్క ఆచోకి తెలియదు. ప్రభుత్వ ఉద్యోగులకు ఏజన్సీ భత్యం - భృత్యం - పేరుతో ఏవిధమైన బత్యం - భృత్యం - మంజూరుచేయలేదు. గౌ. సభ్యులు బహుశః అన్ హెల్దీ లోకాలిటస్ స్పెషల్ పేస్ గురించి ప్రస్తావించి ఉంటారు. ఏజన్సీ ప్రాంతపు భద్రగిరి మరి 55 ఇతర ప్రదేశములు ఆరోగ్యకరమైన ప్రదేశములుగా నిర్ణయింపబడినవి. ఆరోగ్యశాఖ డైరెక్టరు నివేదిక ప్రకారం ఆయా ప్రాంతములలో స్ప్లీన్ రెట్ తదితర విషయములను పరిశీలించి పిమ్మట పై విధంగా నిర్ణయించడమైనది. పై నిర్ణయానుసారము 1—8—63 లగాయతు ఆయా ఉద్యోగులకు అన్ హెల్త్ స్పెషల్ పే ఆపుచేయడమైనది. ఇదికాక అదనంగా సమాచారం వలయుచో గౌ. సభ్యులు తమ మెమొరాండమ్ యొక్క నకలు అందించగోరుతాను.

(బి) పై సమాధానం దృష్ట్యా ఈ ప్రసక్తి లేదు.

శ్రీ పి. గున్నయ్య : అధ్యక్షా, ఏజన్సీలో ఏజన్సీ ఎలవెన్సు లేదని చెబుతున్నారు. ఇదివరకు ప్రభుత్వంవారు ఏజన్సీ ఎలవెన్సు ఇచ్చేవారు. ఇప్పుడు అలాగా సంవత్సరం, సంవత్సరంన్నర నుంచి ఏజన్సీ ఎలవెన్సు ఇవ్వకుండా ఉన్నందు వల్ల అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులుగాని, గవర్నమెంటు ఆఫీసర్సు ఎవరైనాసరే మరి కనీసం నెలకు ఒక 50 రూపాయలైనా మందులు కొనుక్కొని వెళ్లుతున్నారు. అధ్యక్షా, ఇలాంటి పరిస్థితులలో వాళ్ళకు తప్పకుండా ఏజన్సీ ఎలవెన్సు ఇచ్చి ఏజన్సీ ప్రజల యొక్క సంక్షేమాన్ని ప్రభుత్వం కాపాడడానికి [illegible] ప్రయత్నం చేస్తారా ?

డా. ఎమ్. చెన్నారెడ్డి : అధ్యక్షా, ఇదివరకు ఈ ఎలవెన్సును జనరల్ హెల్త్ కండిషన్సు ఆరోగ్య పరిస్థితులనుబట్టి ప్రత్యేకించి అడవి ప్రాంతములలో మలేరియా రావడం దానిదృష్ట్యా ఇది అన్‌హెల్త్ అనే పేరుతో ఎలవెన్సులు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఇప్పుడు స్ప్లీన్ రేట్ - స్ప్లీన్‌మలేరియాలో పెరిగి పోతూ ఉంటాయి. వాటినంతా వెరిఫైచేసి అవసరంలేదని చెప్పి డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ హెల్తు రిపోర్టు ఆధారంగా ఇవి ఆపివేయబడ్డాయి.

AMENDMENT TO UNIVERSITIES ACT

86—

*187 (3653) Q.—*Sarvasri B. Sriramamurthy (Vijayanagaram) M. Pitchaiah and A. Sarveswara Rao* :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the Government are proposing to amend certain provisions of the Universities Act ;

(b) if so, what are those provisions which are proposed to be amended ;

(c) whether it is a fact that the Centre has communicated to the State a Model Bill for Universities and requested for their consideration and acceptance ; and

(d) what is the opinion sent by the Government on the same ?

Sri K. Brahmananda Reddy : (a) Yes, Sir.

(b) Not yet decided.

(c) No.

(d) Does not arise.

శ్రీ బి. శ్రీరామమూర్తి : అధ్యక్షా, [illegible]

అసలు సవరించాలనే కోరిక ఎందుకు కలిగినదో ఏ పరిస్థితులలో సవరించాలని కోరిక కలిగినదో దయచేసి తెలియజేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఇప్పుడు ఇక్కడ పి. వి. జి. రాజుగారు ఎడ్యుకేషన్ మినిష్టర్‌గా ఉండగా ఒక కమిటీని నియమించారు సుందరయ్యగారి అధ్యక్షత క్రింద. స్టాండర్డ్సు అని, యూనివర్సిటీస్ అనేక అంశాలను పెట్టి, దానిపైన మినిష్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, చాగ్లాగారు నాకు ఉత్తరం రాశారు. ఇటువంటి కమిటీ అవసరంలేదు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు చర్యలు తీసుకొంటున్నారు అని. నేను తరువాత సుందరయ్యగారితో కూడ మాట్లాడి ఈ కమిటీ అవసరంలేదు అనేటటువంటి నిర్ణయానికి రావడం జరిగింది. అయితే ఆ సందర్భంలోనే యూనివర్సిటి ఆక్టును చాగ్లాగారికి రిప్లయిచేసేటప్పుడు, అక్కడ ఉంటేఉండవచ్చు నేను కాదు అనడంలేదు - ఇక్కడ ఉన్నటువంటి సుందరయ్యగారి కమిటీని రద్దుచేశాము. కాని యూనివర్సిటీ ఆక్టును మళ్ళీ ఒకసారి తనిఖీ చేయవలసినటువంటి అవసరం ఉన్నది.

Regarding the amendment of the Universities Acts, we can consider the question with the Opposition also and bring an amendment. Steps will be initiated for the purpose. The objects of the Bill will deal with effective representation in the syndicates to the Members of the Legislature to ensure democratic methods and with regard to the term and appointment of the Vice-Chancellors etc. అనేటటువంటి ఉద్దేశములతో యూనివర్సిటి ఆక్టును ఎమెండ చేయాలనేటటువంటి సంకల్పం ప్రభుత్వానికి ఉన్నది.

శ్రీ ఎమ్. పిచ్చయ్య : అధ్యక్ష మహాశయా, సుందరయ్యగారి కమిటీని రాజకీయ ఒత్తుడులకు లొంగిపోయి ప్రభుత్వం రద్దుచేసినమాట వాస్తవమేనా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ; అది తమరు సుందరయ్యగారిని అడిగి ఆ ప్రశ్న వేస్తే బాగుండేది. రాజకీయ కారణాలు ఏమీ లేవు. నేను సుందరయ్యగారితో మాట్లాడినాను. వారు అనవసరం అనుకున్నారు. అన్నీ అనుకొన్న తరువాతనే ఈ కమిటీని రద్దుచేశామని మనవిచేశాను. లేనిపోనటువంటి అపోహలను పెట్టుకోవడం మర్యాద కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఈ యూనివర్సిటీలకు మారేటప్పుడు వైస్ ఛాన్సలర్ ఎట్లా నిర్ణయించాలి అని చెప్పేసి ఆలోచిస్తున్నారు. ఇప్పుడు ఉన్నటువంటి ఈ పానల్ నామినేషన్ను తీసేసి మళ్ళీ ఎలెక్షన్ను పెట్టాలనే అభిప్రాయం గవర్నమెంటుకు ఉన్నదాండి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: నేను ఇప్పుడు ఏమిచెప్పలేనండి. ఆ అంశాలు గౌ. సభ్యులు, అపోజిషన్‌లో ఉన్నటువంటివారు గాని మా సభ్యులుగాని, అంతా మాట్లాడుకొన్న తరువాత, వైస్‌ఛాన్సలర్లతో మాట్లాడుకొన్న తరువాత ఒక నిర్ణయానికి రావలసిఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అంటే ఇప్పుడు ఉన్నటువంటి పద్ధతి బాగా లేదని అభిప్రాయపడిందాండి గవర్నమెంటు? లేకపోతే అసలు ఆలోచనే రాదు కదా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అంతా బాగా ఉన్నదని అనుకుంటే అసలు ఎమెండ్‌మెంట్ అనేటటువంటిది ఎందుకు వస్తుంది ?

శ్రీ ఎ. సర్వేశ్వరరావు: ఇప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు ఒక మోడల్ బిల్ తయారుచేసి రాష్ట్రాలకు పంపించారనేటటువంటిది తెలియందనుకోండి. అది ఇంతవరకు చేరలేదు అన్నారు. అసలు ఈ ప్రశ్న వచ్చిన తరువాత అయినా ఎన్క్వయిరీ చేసిఉండాలి. మోడల్ బిల్ అనేది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తయారుచేసి రాష్ట్రాలకు పంపించారా లేదా ? ఒకవేళ రాకపోతే రాకపోవచ్చును. అదే కాకుండా మరో ఎమెండ్‌మెంట్ బిల్లు తీసుకొస్తామంటున్నారు. కొన్ని సూచనలు చూపించారు. ఆ ఎమెండ్‌మెంట్ బిల్లు ఎప్పుడు తీసుకొస్తారో చెప్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అదేనండి, నేను మాట్లాడిన తరువాత, సాధ్యమైతే నవంబర్ సెషన్‌లో తీసుకొనిరావాలని ఉన్నది. నేను ఇప్పుడు ఇక్కడ ఈ వేదికనుంచి వాగ్దానం చేయలేను.

GOVERNMENT HOSPITAL AT REPALLE

87 —

*2139 Q.—Sri K. Satyanarayana (Repalle): Will the hon. Minister for Health and Medical be pleased to state;

(a) whether there are any proposals for the repairs and electrification of Government Hospital at Repalle, Guntur District ; and

(b) if so, whether it will be taken up this year ?

The Minister for Health and Medical (*Sri Y. Sivarama Prasad*) : (a) The answer is in the affirmative.

(b) The work could not be taken up this year for want of funds. It will be taken up during 1964-65.

శ్రీ యం. పిచ్చయ్య : అధ్యక్ష మహాశయా ! ఎలెక్ట్రిఫికేషన్ తీసుకుంటామన్నారు, సంతోషం. 8 సంవత్సరాలనుండి ఆ హాస్పిటల్‌కు వైట్ వాష్ చేయలేదండి. ఆ హాస్పిటల్ ముఖాన కొంచం సున్నం దయచేసి రాయిస్తారాండి.

శ్రీ వై. శివరామప్రసాద్ : అది దర్యాప్తుచేసి అవసరమైతే చేయిస్తామండి.

INDIAN MEDICINE BOARD

88—

*18 (2142) Q. *Sri P. Venkata Reddy* (*Put by Sri Vavilala Gopalakrishnayya*) : Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that the election of members to the Indian Medicine Board, Government of Andhra Pradesh have not yet been conducted since a long time ; and

(b) if so, when the Government propose to conduct elections to the Board ?

Sri Y. Sivaramaprasad : (a) It is presumed that the member refers to the Andhra Boards for Ayurveda and Homeopathy. If so, the answer is in the affirmative.

(b) An Integrated Bill for the whole State in the place of the existing Andhra Ayurvedic and Homeopathic

Medical Practitioners Registeration Act 1956 which extends to the Andhra area and the Medical Act No. 1 of 1312 Fasli which is in force in the Telangana area is being drafted by the Law Commission. After the Integrated Bill is passed into an Act, a new Board will be constituted in accordance with the provisions of the Act.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఇప్పటికి ఇన్‌టిగ్రేటెడ్ బిల్లు రూపంలోకి వచ్చినదాండి ?

శ్రీ వై. శివరామప్రసాద్ : వస్తూ ఉందారి, ఇంకా రాలేదు.

GOVT. MAHARAJA HOSPITAL, VIJIANAGARAM

89—

*117 (3010) Q.—*Sri G. Suryanarayana (Ramathirtham)*: Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether any report has been recieved by the Government from the Director of Medical Services regarding the shifting of the Government Maharaja Hospital from its present location to a place near the Maharani Hospital Vizianagaram ;

(b) if so, when the work will be taken up ; and

(c) the estimated expenditure of the Government for the said purpose ?

Sri Y. Sivaramaprasad: (a) The answer is in the negative.

(b) and (c) Do not arise.

(ఎ) [illegible]

(బి) అండ్ (సి) [illegible]

శ్రీ జి. సూర్యనారాయణ : [illegible]

[illegible]

విజయనగరం మహారాణీ హాస్పిటల్ అని ఉంది. అక్కడ ఏమో 1961 లో ఆరోగ్యశాఖా మంత్రి మన పి. వి. జి. రాజుగారు ఉండేటప్పుడు ఒక మెమొరాండం ఇచ్చాను. దానిపైన ఎన్‌క్వయిరీకూడ జరిగింది. అక్కడ భూమి కూడ స్వీకరించబడ్డది. 54 ఎకరాల గవర్నమెంటు పోరంబోకు లాండ్ ఉన్నది. అందులోకి మార్చడానికేమో డైరెక్టర్ ఒక రిపోర్టుకూడ పంపించి ఉన్నాడు. దాని తాలూకు పరిస్థితి ఏమి ఉన్నది అంటే, ఏమీ లేదు అంటే మరి ఏమైపోయినట్లు ఈ కాగితాలన్నీ, ఈ తీర్మానాలన్నీ. బహుశః నేను డైరెక్టరుగారిని కూడ కలిశాను మొన్న మార్చిలో. వారు ప్రభుత్వానికి పంపించానని చెప్పారు. ప్రభుత్వం అది గ్రాంటు చేయడంలో ఉన్నది. ఆ స్థలంకూడ మంచి విశాలమైన ప్లేస్ అని చెప్పారు.

శ్రీ వై. శివరామప్రసాద్ : అది డైరెక్టరు దగ్గర నుండి అభిప్రాయం తెప్పించబడినదండి, డైరెక్టరుగారు మహారాజాస్ హాస్పిటల్ మంచి స్థలంలోనే ఉంది, అందరికి అందుబాటులో ఉంది కాబట్టి అది మార్చడానికి అవసరం లేదని వారు చెప్పారు. ఈ ఎక్‌స్టెన్‌షన్ కోసమని చెప్పి కొంత భూమి ఎక్వయిర్ చేయాలని దానిని గురించి దర్యాప్తు జరిగింది. ఒక కాలేజీకి చుట్టుపట్ల ఉన్నది 80,500. ఇంకో కాలేజీకి చుట్టుపట్ల ఉన్నది 46,000 కావడంచేత ఇప్పుడు ప్రస్తుతం ఆ ప్రపోజల్సు డ్రాప్ చేయబడుతున్నాయండి ధనం మాంద్యంచేత.

RADHABAI PALNITKAR MEDICAL COLLEGE HYDERABAD

90—

*1154 (4005-Z) Q.—*Sri Vithal Rao (Adilabad)*: Will the hon. Minister for Health and Medical be pleased to state :

Will the Government allow the diploma holders of "Radha Bai Palnitkar Homeopathic College" to practice in modern medicine on par with the Ayurvedic Diploma holders.

Sri Y. Sivaramaprasad: The Government have decided to permit the holders of the diploma of G. D. I. M. (Homeopathy) of the Radha Bai Palnitkar Medical College, Hyderabad to prescribe drugs of Modern Medicine under Rule 2 of the Drugs Rules, 1945 provided that they

undergo house-sergeoncy for a period of one year at any of the Government District Headquarters Hospital in the State.

శ్రీ విఠల్ రావు: [illegible] ఉద్యోగాలు [illegible] appoint చేస్తారు.

శ్రీ పై. శివరామప్రసాద్: తెలియలేదండి.

శ్రీ విఠల్ రావు: హౌస్ సర్జన్‌షిప్ కంప్లీట్ చేసిన తరువాత ప్రభుత్వం వాళ్ళకు ఉద్యోగాలు ఇస్తుందా? ఇస్తే ఏ స్కేల్ మీద ఏపాయింట్ చేస్తుంది?

శ్రీ పై. శివరామప్రసాద్: వీళ్ళతో పాటు ఉద్యోగాలు మట్టుకు రావండి. వాళ్ళకు modern drugs మట్టుకు prescribe చేయడానికి ఫర్మిషన్ మాత్రం ఇవ్వబడుతుందని మనవి చేస్తున్నాను.

ACCOMMODATION PROBLEM IN IMPORTANT CITIES

91—

*84 (2409) Q.—*Sri A. Sarveswara Rao*: Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether the Government are aware that the Union Ministry of Works Housing and Rehabilitation has drawn up a Rs. 140 crore construction programme to meet the shortage of accommodation and residential units in important cities like Delhi, Bombay, Calcutta and Madras; and

(b) what are the steps taken by the Government to include Hyderabad in that programme?

The Minister for Municipal Administration (Sri A. Venkata Ramayya): (a) Yes, Sir.

(b) The Government of India have stated that there is no proposal at present for inclusion of Hyderabad in that programme.

(ఎ) తెలుసునండి.

(బి) ప్రస్తుతం ఆ కార్యక్రమంలో హైదరాబాదును చేర్చే ప్రతిపాదన లేదని రాష్ట్ర ప్రభుత్వంవారికి తెలియపరిచారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : భారత ప్రభుత్వంవారు పత్రికటించిన ప్రకటన లోనే ఈ హైదరాబాదును మినహాయించి ప్రకటించారండి. అందుచేత ఇతర రాజధానులను దానిలో చేర్చడంలో బేసిస్ ఏమిటో, మనది ఎందుకు చేర్చలేదు దానిని గురించి మనం ప్రెస్ చేసి జరిపించుకుంటే ఎక్కువ ఉపయోగం ఉంటుంది కదా. దానిని గురించి మనం ఏమి చేశాము అని ప్రశ్న. సమాధానం చెప్పమని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకట్రామయ్య : ఆ విషయాన్ని గురించే ఆంధ్ర ప్రభుత్వం భారత ప్రభుత్వానికి రాసిందండి. రాసినప్పుడు ఇక్కడ ఉన్నటువంటి జనాభా యొక్క నిష్పత్తినిబట్టి, సెంట్రల్ గవర్నమెంటువారి కార్యాలయాలు, వారి సిబ్బంది మొదలైనటువంటివారు మన హైదరాబాదు పట్టణంలో ప్రస్తుతం తక్కువ ఉన్నారు కాబట్టి అందువల్ల ఈ హైదరాబాదు పట్టణాన్ని ప్రస్తుతం తీసుకోవడంకు వీలులేదని మార్చిలోనే వారిదగ్గర నుంచి సందేశం వచ్చింది.

శ్రీ వి. శ్రీకృష్ణ : అధ్యక్షా, ప్రస్తుతం ఇప్పుడు లేదు అన్నారు అవకాశం, అంగీకరించలేదని. కనీసం పోనీ 4వ ప్రణాళికలో ప్రభుత్వం 70 కోట్లు ఖర్చుపెట్టి హైదరాబాదు సిటీ అభివృద్ధికి 7 స్టోరేడ్ బిల్డింగ్సు కట్టడానికి ఏదో ప్రయత్నం ఉన్నదంటున్నారు, అదైనా నిజమేనా ?

శ్రీ ఎ. వెంకట్రామయ్య : అది ఇప్పుడు ఉన్నటువంటి విషయాన్ని గురించి ఆ ఎస్టాబ్లిష్‌మెంటును గురించి అడగడం జరిగింది. 4వ ప్రణాళికలో ఉన్నటువంటి విషయాన్ని గురించి నేను ఇప్పుడు చెప్పడం సరైనది కాదేమో అనుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వ అధికారులు ఉన్నటువంటి కేంద్రాలలోనే పెడతారాండి. మనకు కొన్ని ఆఫీసులున్నాయి. లేక మన హైదరాబాదు కేంద్ర ప్రభుత్వ దృష్టిలో లేదా ? కేంద్ర ప్రభుత్వ అధికారులే కాకుండాను మనకు కూడాను తెలిటిమేట్‌గా రైట్ ఉన్నది. తరువాత అది [illegible] అవుతుంది. అందువల్ల ప్రభుత్వం దాని విషయంలో [illegible] తీసుకొని సాధిస్తుందా థర్డ్ ప్లాన్‌లో అయినా ?

శ్రీ ఎ. వెంకటరామయ్య : ఈ విషయాలన్నీ విస్తృతంగా పరిశీలించే, ఆంధ్ర ప్రభుత్వము Central Government కు వ్రాయడం జరిగింది. అందువల్ల వారు అనుకొంటున్న పరిస్థితిలో ప్రస్తుతం ఇక్కడ అవసరం లేదు అనేటటువంటి భావముతోనే వ్రాసి ఉంటారని భావిస్తున్నాను.

SLUM CLEARANCE SCHEME IN WARANGAL

92—

*139 (3218) Q.—*Sri N. Mohan Rao* (*Ghanpur*) : Will the hon. Minister for Municipal Administration be pleased to state,

(a) whether the Government are in receipt of any represetation dated 30-11-1963 from Sri B. R. Bhagwandas, Warangal regarding the Slum Clearance Scheme; and

(b) if so, the action taken by the Government thereon ?

Sri A. Venkataramayya: (a) The answer is in the affirmative.

(b) The matter is being examined in consultation with the Warangal City Municipality.

(ఎ) అందినది.

(బి) వరంగల్ మునిసిపాలిటీతో ఆ విషయం పరిశీలనలో ఉన్నది.

CONSTRUCTION OF HOUSES FOR SCAVENGERS IN NELLORE MUNICIPALITY

93—

*142 (3231) Q.—*Sri S. Vemayya*, Will the hon. Minister for Municipal Administration be pleased to state

(a) whether there are any proposals with the Government to construct houses for the scavengers in Nellore Municipality during 1964-65; and

(b) If not, the reasons therefor ?

Sri A. Venkataramayya : (a) and (b) : The Nellore Municipal Council has decided to construct houses for the scavengers in Nellore Municipality during 1964-65. There

are no proposals with the Government for the construction of houses to the scavengers.

(ఎ) and (బి) నెల్లూరు పురపాలక సంఘం వారు 1964—65 సంవత్సరంలో నెల్లూరు పురపాలక సంఘమునకు సంబంధించిన పాకీవారికి గృహములను నిర్మించుటకు నిశ్చయించారు. ప్రభుత్వంవద్ద పాకీవారికి గృహములను నిర్మించే ప్రతిపాదనలు ఏమీ లేవు.

శ్రీ ఎస్. వేమయ్య : Next, Fourth Plan లో నైనా ఇళ్ళు కట్టే పథకము ఉన్నదా అండి? ఈ జిల్లాలో గాని, ఇతర మునిసిపాలిటీలలో కూడా ఇస్తున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ ఎ. వెంకటరామయ్య : Fourth Planలో కాదు, ఈ Planలో కూడా ఉన్నది. నెల్లూరులో ఈమధ్యనే, ఈ పాకీవారి ఇళ్ళకోసం, 50 ఇళ్ళకు sanction చేయడం జరిగింది. డబ్బుకూడా వారు draw చేశారు.

శ్రీ ఎస్. వేమయ్య : ఈ ఇళ్ళు sanction చేసేటప్పుడు, అవి cityకి చాలా దూరంగా ఉండకుండా సాధ్యమైనంతవరకు city లోపలనే ఉండేటట్లు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే వారు cityలో పనులకు వచ్చిపోవడానికి వీలుగ ఉంటుంది, వారికి ఇబ్బంది లేకుండా ఉంటుంది. కనుక అటువంటి ప్రయత్నాలు ఏమైన సాగినాయా? లేకపోతే, అవి సాగించడానికి ప్రయత్నంచేస్తారా ?

శ్రీ ఎ. వెంకటరామయ్య : City మధ్యలో అంటె చాలా కష్టమని భావిస్తున్నాము, స్థలసేకరణకూడా ఇబ్బందిగా ఉంటుంది. అందువల్ల స్థలము ఎక్కడ బాగా విశాలంగా, అనుకూలంగా దొరికితే అక్కడ కట్టడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

SUBSIDIES FOR THE CONSTRUCTON OF LATRINES IN RURAL AREAS

94—

*185 (3629) Q.—*Sri E. Ayyapu Reddy* :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether any grants or subsidies are given for the construction of latrines for women in the rural areas ; and

(b) whether the scheme of providing grants for latrines for Harijans, has been abandoned ?

Sri A. Venkataramayya :—(a) and (b) No, Sir.

Sri E. Ayyapu Reddy : I put the question Sir; but I do not know how it has come to be answered by the Minister for Municipal Administration. It is concerning the Panchayat Raj and rural areas.

Mr. Speaker : Have you got the information ?

శ్రీ ఎ. వెంకటరామయ్య : Information ఉన్నదండి. గౌ. సభ్యులు చెప్పినమాట వాస్తవమే. ఇది latrines అనేటటువంటి ఉద్దేశంతో మునిసిపాలిటీల క్రింద రావడం జరిగింది. దీనికి answer :

(ఎ) and (బి) లేదండి.

శ్రీ ఇ. అయ్యప్పురెడ్డి : అధ్యక్షా, గ్రామీణప్రాంతాలలో స్త్రీలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేసే విషయం గురించి, 2 సంవత్సరములనుంచి చెప్పుతున్నాము. స్వాతంత్ర్యం వచ్చి 17 సంవత్సరాలు అయినప్పటికినీ, మన నాగరికతకుగాని, మన అభివృద్ధికిగాని ఇది లక్షణం కాదండి. గ్రామీణప్రాంతాలలో ఉన్నటువంటి స్త్రీలకు మరుగుదొడ్లు కలిగించకపోవడం, దాన్ని గురించి ప్రభుత్వము ఇదివరకు ఏలాటి చర్య తీసుకోకుండా పోవడం చాలా శోచనీయము. On behalf of the illiterate and inarticulate women of the rural areas, I raise a voice of Protest, Sir. I want the Government to take note of my protest.

శ్రీ ఎ. వెంకటరామయ్య : వారు చెప్పిన విషయాన్ని పంచాయతీ ప్రభుత్వము 1963—64 లో Budgetలో కూడా కొంత ధనాన్ని కేటాయించడం జరిగింది. అన్ని జిల్లాలలో కూడా వాటికి పంచిపెట్టడం [illegible] వరకు ప్రత్యేకించి latrines provide [illegible] [illegible]

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : గ్రామాలలో ఉండే latrines విషయం మునిసిపాలిటీల మినిష్టరుగారికి hand over చేశారా అండి ?

Mr. Speaker : On behalf of the Minister for Panchayat Raj, he has taken this

EXECUTIVE ASSISTANTS IN THE DIRECTORATE OF SOCAL WELFARE

95—

130 (3132) Q.—*Sri T. K. R. Sharma (Kurnool)*:—Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether the post of Executive Assistant attached to the Directorate of Social Welfare is governed by any rules of Recruitment ;

(b) if not, the reasons therefor ; and

(c) in the absence of any rules of Recruitment, whethr the General Rules for State and Subordinate Services were applied in filling up the post ?

The Minister for Social Welfare (Smt. T. N. Sadalakmi) :— (a) No, Sir.

(b) The post was created temporarily for a period of one year initially on experimental basis; and hence the question of framing of ad-hoc rules was not contemplated. Proposals for continuance of the post have been received and orders have been issued in G. O. Ms. No. 799, Education, dated 17-3-64. The question of framing ad-hoc rules for the post has since been taken up for consideration by the Government.

(c) No, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇదివరకు out of order గా, irregular గా appoint చేసినప్పుడు, దాన్నిగురించి ఏమిచేశారు. అది [illegible]

ఏమైన జరిగిందా? అట్లు చేసినందుకు కారణం ఏమిటో తమకు వివరించి దానిపైన చర్య తీసుకొన్నారా ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి: Experiment చేయడానికి ఒక post Sanction చేయించుకొన్నాము. దానికొరకు rules ఏమీ ప్రత్యేకంగా చేయించుకోలేదు. కొన్ని check up చేయడానికి, Departmentలో కొంత work వారికి hand over చేయడానికి ఈ post create చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఎవరిని appoint చేశారు. ఆ కేడర్‌ను వేయడానికి కారణాలు ఏమిటి? ఆయన పని ఏమిటి? ఆయన qualifications ఏమిటి ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి: Departmentలో ఉండే ఒక clerkను appoint చేశారు. అతని grade 180—350. వారి కార్యక్రమము, he will be in immediate charge of the Government. 14 Purposes ఉన్నాయండి. Hand over చేసినవి 7. అవి చదవమంటే, మీ అనుమతితో చదువుతాను.

He will be in immediate charge of Government reception and telephone; he will be in charge of arrangements for V I. Ps and other officers visiting the institutions under the control of this department in or around the twin cities; he will perform liadson duties between this directorate and other heads of Departments and also the several institutions both under the control of this and other departments and will gather and put up necessary information pertaining thereto.

ఈ విధంగా చాలా arrangements hand over చేయబడినాయి.

శ్రీ ఎస్. వేమయ్య: Ad-hoc Rules రాకపోయినట్లయితే, మరి వాళ్ళకు జీతాలు ఎలాగువస్తాయి. Rules ఎప్పుడు వస్తాయి. అంతవరకు వాళ్ళకు జీతము ఇవ్వబడదా?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : వారికి ఇప్పుడు ఉన్నజీతమే ఉన్నది, జీతము increase చేయలేదు, Departmentలో ఉన్నవారినే ఈ executive postsకు temporaryగా తీసుకున్నారు.

శ్రీ టి. బాలకృష్ణయ్య : ఈ ఉద్యోగులకు కావలసినటువంటి అర్హతలు ఏమిటి? వారు చేసేటటువంటి పనులు ఏమిటి ? ఈ ఉద్యోగులకు ఇచ్చేటటువంటి జీతము, స్కేలు ఏమిటి ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : ముందే మనవిచేశాను.

శ్రీ తావిలాల గోపాలకృష్ణయ్య : ఆయన ఏమైన tour చేయడము, ఇక్కడే ఈ ఆఫీసులో వచ్చినవాళ్ళందరిని స్వీకరించడం ఇదంతా చేస్తూఉంటే అసలు ఎంతవరకు T. A. ఖర్చుచేస్తారో చెప్పగలరా ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : చేస్తూన్నారు అనే. మరొకసంవత్సరం కూడా extend చేయబడింది.

HOUSE SITES TO THE HARIJANS OF CERTAIN VILLAGES IN WEST GODAVARI DISTRICT

96—

35 (541) Q.—*Sri S. Vemayya* :—Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether the Government provided house sites to the harijans of the following villages in West Godavari District :

(1) Nelapogula village, Bhimavaram taluk.

(2) Yadavolu village, Kovvur taluk.

(3) Doddepudi (S. No. 203-2B) village, Polavaram taluk ; and

(b) if not, the reasons therefor ?

Smt. T. N. Sadalakshmi :—(a) Not yet, Sir.

(b) Proceedings under the Land Acquisition Act are at the final stage and soon after they are completed, the sites will be assigned to the Harijans.

శ్రీ యం. వేమయ్య: ఈ అన్నిగ్రామాలలో వేరువేరుగా ప్రతిదాని యొక్క స్టేజీ ఏవిధంగా ఉన్నదో తెలుసుకొనుటకు వీలులేదా.

శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి: Nelpogulapalli Village :—In this case, the draft Notification and draft declaration were approved and published in the state Gazette dated 10-1-63 and 18-4-63.

యాదవోలు విల్లేజి— ఇదికూడ final stageలో ఉన్నది. దానికికూడ ఈ అవార్డు ఎంక్వైరీ జరగగానే house sites ఇవ్వబడతాయి.

గండిపూడి విల్లేజి— దీనికికూడ 6 ఎకరాల 15 సెంట్లు ఎక్వైర్ చేయడానికి ప్రపోజ్ చేయబడింది. దీనికికూడ నోటిఫికేషన్, డిక్లరేషన్ సంపూర్తిఅయినది.

HARIJANWADAS IN CHITTOOR DISTRICT

97—

*16 (980) Q.—*Sri T. Balakristayya* :—Will the hon. Minister for Social Welfare be pleased to state :

(b) the number of harijanwadas situated on patta lands in each taluq of Chittor District ; and

(b) whether there is any proposal to acquire such patta lands and assign them to the harijans who are already dwelling on patta lands ?

Sri M. N. Lakshminarasayya ;

(a) 12 in Palamaner taluk.

23 in Madanapalle taluk.

18 in Bangarupaliem taluk.

16 in Punganur taluk.

6 in Puttur taluk.

[illegible] in Satyavedu taluk.

23 in Chittoor taluk.
19 in Voyalpad taluk, and
5 in Kuppam taluk.

128 in all

(b) The State Social Welfare Advisory Committee at its meeting held on 21-7-1961 recommended that if the Harijans occupied patta lands and acquired occupancy rights they should be converted into village sites and pattas granted to the occupants. Government in Revenue Department have issued instructions to all the Collectors to take action accordingly.

శ్రీ టి. బాలకృష్ణయ్య : Lands acquire చేసి పట్టాలు ఇవ్వాలని కలెక్టరుకు సందేశం ఇచ్చామని మంత్రిగారు సెలవిస్తున్నారు. ఇప్పటివరకు ఆ కార్యక్రమం ఎంతవరకు జరిగింది ? ఇంతవరకు జరగకుండాఉంటే ఇప్పుడైనా త్వరితంగా జరిగేట్లు చూస్తారా ?

శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి : రెవిన్యూ డిపార్టుమెంటు ఇన్‌స్పెక్ట్ చేస్తోంది. త్వరగా జరగటానికి చూస్తాము.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : రెండు సంవత్సరాల నుంచి acquire చేసిన భూములకు ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదు. Allot కూడ సరిగా చేయడం లేదు. Acquire చేస్తే వెనువెంటనే పట్టాలుఇచ్చేట్లు, వారికి allot చేసి ఇచ్చేట్లు చేస్తే మంచిది. ఆ విధంగా ఆర్డర్సు పంపుతారా ?

శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి : Acquire. చేయగనే పట్టాలు, ఇవ్వడానికి అభ్యంతరం ఏమీలేకుండా ఉంటే తప్పకుండా బడ్జెటు చూసుకొని చేస్తాము.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఇందులో బడ్జెటు, డబ్బుసంగతి లేదు. ఎక్వయిర్ చేసినప్పుడు కాంపెన్‌సేషన్ ఇస్తారు. తర్వాత హవుస్‌సైట్స్‌గా మారుస్తారు. తర్వాత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పట్టాలు ఇవ్వవలసి వుంటుంది. కాని హవుస్‌సైట్స్‌గా మార్చినతర్వాతకూడా పట్టాలు ఇవ్వడంలేదు. వాటికి

పట్టాలు యిచ్చి ఎలాట్ చేస్తే తప్ప ఇండ్లు కట్టుకొనుటకు వీలులేకుండా వున్నది. దానికి డబ్బు, బడ్జెటు అడ్డం రాదు. కాబట్టి స్పెసిఫిక్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్యూ చేస్తే వారు ఇమీడియేట్‌గా చేస్తారు.

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి : అలా చేస్తామండి.

శ్రీ ఎస్. వేమయ్య : ఈ ప్రశ్నలో రెండు విషయాలున్నవి. పట్టా భూములు acquire చేసి వారికి డబ్బు యివ్వవలసి వున్నది. 2. పట్టా లేండ్స్ హరిజనులు అంతముందే కొనుక్కొని ఇండ్లు కట్టుకొని ఉంటున్నవారున్నారు. కాని వారినుంచి శిస్తులు వగైరా వసూలు చేస్తున్నారు. వాటిని హౌస్‌సైట్స్ క్రింద కన్వర్ట్ చేయమని పదేపదే చెప్పటం జరిగింది. అవి హౌస్‌సైట్స్‌క్రింద కన్వర్టు కానందువల్ల అనవసరంగా శిస్తులు కట్టవలసివస్తోంది. దీనిని అధిగమించటానికి త్వరితంగా చర్యలు తీసుకుంటారా? దానికి గవర్నమెంటుకు డబ్బు కట్టవలసిన అగత్యం ఎరైజ్ కాదు.

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి : అది వాస్తవమైన విషయమే. అది రెవెన్యూ డిపార్టుమెంటులో వుంటుంది. హౌస్‌సైట్స్‌గా కన్వర్టుచేసి వున్నవి కనుక్కొని త్వరితంగా యిచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ టి. వి. రాఘవులు : హౌస్‌సైట్స్ ఎక్వైర్ అయిన తరువాత ఎలాట్‌మెంట్ డిలే అవడంలో కోర్టులో ఎవార్డు ఎన్‌హాన్స్‌మెంటుకు పిటిషన్లు వుండుట కారణమా, లేక ఆ ఆలశ్యానికి ఇతరత్రా కారణాలు ఉన్నవా ?

శ్రీ టి. ఎస్. సదాలక్ష్మి : కొంత ఫండ్సుకూడా కావలసి వుంటుంది. ఒక్కొక్కప్పుడు పొంతం డిక్లరేషన్ వచ్చినతర్వాత అబ్జెక్షన్స్ వస్తాయి. దానివల్ల కూడా డిలే అవుతుంది.

శ్రీ జి. సి. వెంకన్న : రాష్ట్రమొత్తంగా యీవిధంగా పట్టాభూములలో ఇళ్లు కట్టుకొన్న హరిజనులు చాలామంది ఉన్నారు. ఇది గవర్నమెంటు జనరల్ పాలసీగా తీసుకొని అవి ఎక్వైర్ చేయిస్తే వాళ్లు డబ్బుకట్టుటకు తయారుగా వున్నారు. కనుక జనరల్ పాలసీగా తీసుకొని ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ జరిపి పట్టాలు ఇప్పించుటకు ప్రయత్నం చేస్తారా ?

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి : అది ఇదివరకే చెప్పియున్నాను. కొత్త [illegible] కన్సిడరేషన్‌లో ఉంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఈ ఆలస్యానికి కారణం ప్రత్యేకించి సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారు ఎక్వైయిర్ చేయుటం జరుగుతోంది. ఎక్వైయిర్ చేసినతరువాత ఆ ఫైలు తహసిల్‌దారుకు పంపి పట్టాలు యివ్వమని అడగడం జరుగుతోంది. వారికి వీరికి సరియైన సంబంధం లేనందున పట్టాలు యివ్వడం ఆలస్యం అవుతోంది. ఎక్వైర్ చేసేది సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు, యిచ్చేది రెవిన్యూ డిపార్టుమెంటు. కోఆర్డినేషన్ ఉండడంలేదు. కాబట్టి గవర్నమెంటు ఎక్వైర్‌చేసిన ఆఫీసరునే పట్టాలు యివ్వడానికి వేస్తే యిసారు. ఇప్పుడు దానిని మార్చి డిప్యూటీ కలెక్టరు ఎక్వైర్ చేయాలని మళ్లీపంపారు. జిల్లాలో సమితి పిటీషన్స్ విచారించి ఫైనలైజ్ చేయాలని డిప్యూటీకలెక్టరు ఎక్వైర్‌చేయాలని పంపారు. పట్టాలు తహశీల్దార్ ఇవ్వాలన్నారు. ఈ ప్రొసీజర్‌ను సింప్లిఫై చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటూరా ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : గత క్వశ్చన్ అవర్స్ టైములో హామీ యిచ్చాను. తిరిగి పునఃపరిశీలన చేసి యీ ప్రొసీజర్‌ను షార్టెన్ చేయడానికి ఆలోచిస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ : కాంపెన్‌సేషన్‌యిచ్చి లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ పూర్తి అయినతరువాత ప్లాట్స్ ఎలాట్ చేయుటంలో డిలే అయిన కేసులు రాష్ట్రంలో చాలా వున్నవి. వెంటనే పరిశీలించి రెండు, మూడు మాసాల లోగా అన్నింటి డిస్పోజల్సు పూర్తిఅయ్యేటట్లు శ్రద్ధ తీసుకుంటూరా ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : తప్పనిసరిగా.

శ్రీ కె. రామారావు (గుడివాడ) : హవుస్‌సైట్స్ కొరకు పిటీషన్స్ పెట్టినతరువాత ఎవరు ఎంక్వయిరీ చేస్తున్నారో ఎవార్డు ఎవరు యిస్తున్నారో కాంపెన్‌సేషన్ ఎవరు యిస్తున్నారో చెబుతారా ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : డిప్యూటీకలెక్టరు ఎవార్డుపాస్‌చేస్తే ఎక్వైర్ చేస్తున్నారు. రిక్లమేషన్ ఆఫీసర్ ఎంక్వయిర్ చేస్తారు. స్టేండింగు కమిటీకి ఒప్ప చెబుతారు. ఆ తరువాత ప్రొసీజర్ వున్నది..

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఈ మధ్య ప్రొసీజర్ మార్చి పంచాయతీ [illegible] అప్లికేషన్ పెట్టుకోవాలి. వారు విచారించిన తరువాత, డి. ఎస్. పి. డి. కి తహశీల్దార్ ప్రకటించాలని ఎక్విజిషన్ [illegible]

జిల్లాపరిషత్తు యివ్వాలని ఆర్డర్ వచ్చినట్లు డిపార్టుమెంటు చెప్పుతున్నారు. కాగా ఒకరికొకరికి సంబంధం లేకుండా పోతున్నది. [illegible]

(శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి : పరిశీలించి చెప్తాను.

(శ్రీ) టి. బాలకృష్ణయ్య : ఈ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుంచి జిల్లాపరిషత్తుకు హేండోవరు చేయుటకు ముందు ప్రత్యేకంగా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు యీ కార్యక్రమం జరిపిస్తున్నారు. ఇప్పుడు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లుకు ఒప్పచెప్పారు. ఈ రెవెన్యూ ఆఫీసరు, తహశీల్దార్లు వీళ్ళందరూ ఇప్పుడు కలక్షన్స్ వర్కు ఇతరపనులు ఎక్కువగా వున్నందున యీ పనులు వారు చేయడంలేదు. చేయలేరుకూడా. కనుక యీ విషయంలో ప్రత్యేకంగా స్టాఫ్ ను వేసి ఎక్స్పెడైట్ చేసి యివ్వడానికి మంత్రిగారు పూనుకుంటారా, హామీ ఇస్తారా అని అడుగుతున్నాను ?

(శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి : బాలకృష్ణయ్యగారు ఆన అడిగిన ప్రశ్నతే అడుగుతూవుంటారు. గతసారి ఒక హామీ యిచ్చాను. ఇప్పుడుకూడా ఒక హామీ యిచ్చాను. అది ఇదివరకు హామీయిచ్చిన ప్రశ్నకే అని మనవిచేస్తున్నాను.

Mr. Speaker : She is prepared to give an assurance for everything. Members will please make a note how far she is able to implement.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : డబ్బుకొరతవల్ల ఉంది; అది వేరేవిషయము. డబ్బు వచ్చినతర్వాత; ఎక్వయిర్ చేసినతర్వాత అక్కడక్కడ కోర్టులకు పోవడం జరిగింది. ఏమైనా - మనం ఎక్వయిర్ చేసి డబ్బుయిచ్చినతర్వాత వారికి పట్టాలు ఇవ్వడంలోగాని; లేక, శీఘ్రంగా ప్రొసీజర్ ను outshort చేయటానికిగాని; లేక, సమన్వయపరచటానికిగాని, ఒకసారి యీవర్కింగ్ రెవ్యూ చేయదలచుకొన్నాను.

So far as Government is concerned we certainly want to review the delays that are occurring in giving pattas to Harijans.

Mr. Speaker: I request the Ministers not to give any assurances, but once they give an assurance on the floor of the House, I request them to implement it at any cost in time. They are not bound to give an assurance;

once they give an assurance on the floor of the House, please see that it is implemented under any circumstances. Mr. Srikrishna was putting a question whether in two or three months the Minister will please take steps to see that all these cases are disposed of. "తప్పనిసరిగా చేస్తామన్నారు" Will it be possible for the Government to do it in two or three months. Hundreds of cases are pending.

Sri K. Brahmananda Reddy. Land has been acquired after acquisition. As regards the delay in giving pattas to the individual Harijans, that matter will be expedited.

శ్రీ పి రాజగోపాలనాయుడు : ఎక్వయిర్ చేసేదానికి ప్రత్యేకమైన staff వేస్తామన్నారు. ఇప్పుడు ఒకసంవత్సర కొంతమంది staffను వేయడం. ఇంకో సంవత్సరం తీసివేయడం జరుగుతున్నది. ఈ ఎక్వయిర్ చేసే కార్యక్రమము ఎప్పుడూ జరిగేదికనుక, చాలా ఏళ్ళు యీ ఎక్విజిషన్ జరుగుతుంది కనుక పర్మనెంట్ స్టాఫ్‌ను వేస్తారా? That will be the only possible solution.

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి : Extra staff విషయం బాలకృష్ణయ్య గారు అడగగా, యీ ప్రొసీడింగ్ చాలా లెంగ్దీగా ఉన్నదని, దానివిషయం ఆలోచిస్తామని నేను ఎస్యూరెన్సు ఇచ్చాను. ఆ ప్రశ్న రిపేటెడ్‌గా వస్తున్నది కనుక రిపీటెడ్‌గా ఎస్యూరెన్స ఇస్తూఉన్నాను. ముందు సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్‌కు యీ హక్కుకూడా ఉండినది. ఆ ప్రొసీజర్ బాగా ఉంటుందని చాలమంది గౌరవసభ్యుల యొక్క అభిప్రాయము. తర్వాత కన్సల్‌టేటివ్ కమిటీలు వేసుకొంటున్నాము. ఆ ప్రొసీజర్ ఏవిధంగా వేసుకొంటే బాగుంటుంది; త్వరగా పని జరుగుతుంది అనే విషయం కన్సల్‌టేటివ్ కమిటీలో చర్చించి, ఎక్స్‌ట్రా స్టాఫ్‌ను వేసుకోవటమా, లేక తగ్గించటమా, అన్నదికూడా అందులో ఆలోచించి తగిన ప్రొసీజర్‌ను ఎడాప్ట్ చేస్తామని నేను మాటిమాటికి ఎస్యూరెన్స్ ఇస్తున్నాను.

HOUSE SITES TO THE HARIJANS OF GANGANENIPALEM

98—

*11 (1701) Q.—*Sri V. Visweswara Rao*:—Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether the harijans of Ganganenipalem had applied for house sites, neatly two years back to the District Social Welfare Officer, Krishna District?

(b) whether it is a fact that this village though given priority but was not provided with house sites since 2 years, and

(c) if so, way?

Smt. T. N. Sadalakshmi :—(a) and (b) The answer is in the affirmative.

(c) Due to paucity of funds.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, ఫండ్స్ లేక ఆగిపోయిందని మంత్రి గారు చెబుతున్నారు. ఫండ్స్ కావలసింది చెయ్యలేకపోయాము. అసలు ప్రొసీజర్ ఎంతవరకు జరిగింది? ఆ ప్రొసీజర్ జరగటానికి వచ్చిన ఇబ్బందులు ఏమిటి? డ్రాఫ్ట్ డిక్లరేషన్‌గాని; డ్రాఫ్ట్ నోటిఫికేషన్స్‌గాని ప్రకటించటం జరిగిందా? దానికి వచ్చిన అభ్యంతరాలు ఏమిటి? అసలు విచారణ ఎన్నిసంవత్సరాలకు పూర్తి అవుతుందో మంత్రిగారు చెబుతారా?

Smt. T. N. Sadalakshmi : It is reported that the District Social Welfare Officer, Krishna has inspected the Harijanwada of Gangannapalem on 9-2-63. The Wada is found to be congested.

అక్కడ ఒక టెంపుల్ ల్యాండ్ ఇవ్వాలని అనుకొన్నారు. ఆ టెంపుల్ ల్యాండ్‌కు అబ్జక్షన్ వచ్చింది. పంచాయితీ ప్రెసిడెంట్ అబ్జక్షన్ రెయిజ్ చేశారు. తర్వాత జనరల్ బాడీలో డిస్కస్ అయినది. ఆ సైట్ ఇవ్వవచ్చునని జనరల్ బాడీ ఎగ్రీ చేసింది. అది ఇంకా ఇనిషియల్ స్టేజిలో ఉన్నది. అది పూర్తిగా ప్రొసీడింగ్స్ అయినతర్వాత ఆ సైట్స్ శాంక్షన్ చేయటానికి ఆలోచిస్తాము.

HOUSE SITES TO THE HARIJANS OF SOME VILLAGES IN VIZIANAGARAM TALUK

99—

*153 (3359) Q.—*Sri G. Suryanarayana* :—Will the hon. Minister for Social Welfare pleased to state :

(a) whether the representation of the harijans of the Bondapalli, Devupalli and Puridipenta village of Vijayanaram taluk, requesting for house sites have been received by the Social Welfare Officer ;

(b) if so, since how long they are pending; and

(c) the action taken thereon?

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి : (ఎ) విజ్ఞప్తులు చేరాయి.

(బి) బొండపల్లి 1961, దేవుపల్లి 1960, పురిటిపెంట 1950.

(సి) బొండపల్లి—ఈ ఎవార్డ్ ఎంక్వయిరి దశలో ఉంది.

శ్రీ జి. సూర్యనారాయణ : ఇది పూర్తిగా పరిష్కారము అయినదా ? అయితే ఒక్కొక్క గ్రామానికి ఎంతెంత గ్రాంటు ప్రభుత్వము మంజూరుచేసింది ? ఆ గ్రాంటు అయిన గ్రామాలలో హరిజనులకు ఎంతకాలంలో ఇండ్ల స్థలాలు ఇస్తారు ?

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి : ఎంక్వయిరి ఇంకా పూర్తికాలేదండి. ఎంక్వయిరీ పూర్తి అయినతర్వాత, ఆ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ పూర్తిగా అయిన తర్వాత సైట్స్ ఇస్తామండి.

HOUSE SITES TO THE HARIJANS OF BALLA VILLAGE

100—

163 (3433) Q —*Sri A. P. Vajravelu Chetty (Kuppam)* :— Will the hon. Minister for Social Welfare to be pleased to state :

(a) whether the Harijans of Balla village in Kuppam Sub-Taluk, Chittoor district were allotted house-sites ;

(b) if so, when ;

(c) whether the sites have been handed over to them individually ; and

(d) if not, the reasons therefor ?

Smt. T. N. Sadalakshmi :— (a) Yes, sir.

(b) In 1958;

(c) Yes, Sir;

(d) Does not arise.

శ్రీ ఎ పి. వజ్రవేలు చెట్టి . అధ్యక్షా, ఈ హాస్పైటల్ ఆస్తి ఇండి విజ్యువల్ గా హేండోవర్ చేసినట్లుగా మంత్రిగారు చెప్పారు. కాని నిన్న మొన్నటి వరకు అవి జరగలేదు. ఆ ప్లాట్ దాదాపు 8½ ఎకరాలు అట్లాగే పడిఉన్నది. దాంట్లో గుంటలు అంతా తీసుకొంటున్నారుకాని, వారికి హేండోవర్ చేయలేదు. వారు ఇచ్చిన జవాబు సత్యదూరంగా ఉందికాబట్టి తిరిగి విచారిస్తారా ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : వారు రిపోర్టులోమాత్రం ఇచ్చేశారని వచ్చింది. ఇవ్వటం జరగకుండా ఉంటే 'ఆ' విషయమై నేను పరిశీలన చేస్తాము.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు) : అధ్యక్షా, అసలు వాస్తవంగా ఇవ్వలేదనే విషయం తెలుస్తుంటే, ఇచ్చారు-అని ఇక్కడకు రిపోర్టు పంపినటువంటి అధికారుల పైన ఏదన్నా చర్య తీసుకొంటారా? అవాస్తవమైన రిపోర్టు పంపిన ఆ అధికారి ఎవరో కనుక్కొంటారా?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : ఆ రిపోర్టు వచ్చినపుడు—వాస్తవంగా ఎట్లా ఇవ్వలేదని తెలుస్తుంది? మెంబర్స్ చెబుతున్నారు. వారు ఆఫీసర్స్ ఇచ్చింది నిజమా? లేక మెంబర్స్ హౌసులో చెప్పేదినిజమా? నేను, వారు వచ్చినరిపోర్టు కరెక్టుఅని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :- కావచ్చును. వారికి వచ్చిన రిపోర్టు కరెక్టు కాదని నేను అనను. అయితే అది కరెక్టుకాకపోతే, ఆ ఏజెన్సీకి అవాస్తవమైన రిపోర్టు పంపినందుకు శిక్షాచర్య తీసుకొంటారా? అన్నది నా ప్రశ్న. ఎందుకంటే ఆ ప్రతిపక్షవర్గంనుండి వచ్చిన సభ్యులు నిన్నటివరకు ఇవ్వలేదని చెబుతున్నారు. ఇచ్చారని మంత్రిగారికి రిపోర్టువచ్చిందంటే—[illegible] 15 రోజు [illegible] ఎప్పుడు [illegible] ఆ [illegible] చేస్తారా ?

Smt. T. N. Sadalakshmi :—The sites were handed over to the grantees in the year 1958.

శ్రీ టి. నాగిరెడ్డి : అది ఇంకా చాలా ఘోరమైనవిషయము. 1958 లో ఇండివిడ్యువల్ గా హేండోవర్ శేశారనేది మంత్రిగారికి వచ్చిన రిపోర్టు. అయితే 1964 జులై ఇప్పటివరకు హేండోవర్ చేయులేదని ఆ నియోజకవర్గంనుండి వచ్చిన మెంబరు చెబుతున్నారు. 6 సం॥లు మెంబర్ కు తెలియకుండా ఏమీ ఉండదు. ఆ విషయంలో విచారణ జరిపించి, ఆ విచారణయొక్క ఫలితాలు మంత్రిగారు యీ టేబుల్ మీద ఉంచుతారా ?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి : గౌరవసభ్యులు అనుకొన్న ప్రకారంగా అక్కడ జరిగితే, అది పునఃపరిశీలన చేయించవచ్చును. కాని అక్కడ కొన్ని house sites ఇచ్చేశారు. కొన్ని ఇళ్ళు నిర్మాణమయినట్లు; కొందరు వారికిచ్చిన house sitesలో ఇంకా కన్ స్ట్రక్షన్ చేయకుండా ఉన్నారనే విషయంకూడా మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నప్రకారంగా ఆ house sites ఇంతవరకుకూడా ఇవ్వకుండా ఉన్నట్లయితే పునఃపరిశీలన చేయిస్తాను.

Mr. Speaker : What is exactly the postion; probably there is some mistake with regard to the village itself.

శ్రీ ఎ. పి. వజ్రవేలుచెట్టి : మంత్రిణిగారు చెప్పే order యొక్క ఒరిజినల్ వాదగ్గర ఉన్నది. దానిప్రకారం ఎలాట్ చేసినట్లు ఉన్నదికాని, ఇండివిడ్యువల్ గా హేండోవర్ కాలేదు. అంటే సర్వేయర్ ను పంపించి; దానిని 30 partsగా విభజించి దానికి నెంబర్లుఇచ్చి వారి స్వాధీనం ఇండివిడ్యువల్ గా చేయలేదు. దానినిగురించి నేను మొట్టమొదట 7—9—62న వెల్ ఫేర్ ఆఫీసర్ కు రిప్రజెంట్ చేశాను. ఆ పేపర్స్ తహశీల్ దార్ కు ఇచ్చేశామని వారు చెబితే; నేను తహశీల్ దారుకు, కలెక్టరుకు 5—11—63న రిప్రజెంట్ చేశాను. అది జరగలేదు—మళ్ళీ జమాబందీ టైములో కలెక్టర్ తో నేరుగా వారే వేరే రిప్రజెంట్ చేశారు. నేను సెపరేట్ గా 18—6—64న తేదీన ఇచ్చాను. దానికి కలెక్టర్ గారు "ఇది ఒక్కటే అయిసొలేటెడ్ ఇన్సిడెంట్ కాదు; ఇట్లాంటివి ఎన్నో ఉన్నాయి; ఆ భూమి మా స్వాధీనంలో ఉన్నదనే విషయంకూడా నాకు తెలియదు; మళ్ళీ విచారించాలి" అని చెప్పారు.

Sri K. Brahmananda Reddy : Anyway, Sir, now as the member says that he has got information which is different from what is contained here we will certainly get the correct information - the latest information - and inform the House.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) : ఈ సందర్భంలో మెంబరు particulars యిచ్చారు కాబట్టి, తప్పకుండా పరిశీలన చేస్తామని చెప్పాడు. చాల సంతోషం. ఒక మెంబరు ఏదైనా అడిగినప్పుడు మంత్రిగారు లేచి మా రిపోర్టు నిజమో, మెంబరు చెప్పింది నిజమో ఎలా తెలుస్తుంది అని చెప్పడం న్యాయంగా లేదు. మెంబర్లపైన అంత ఉదాసీన భావం మంత్రులకు ఉండడం మంచిదికాదు.

శ్రీమతి టి. యన్. సదాలక్ష్మి : మాకు ఆఫీసర్స్ note పంపిస్తారు. ఆఫీస్‌లో file లో ఉండే సంగతి వీరు తీసుకువచ్చి ఎట్లా యిస్తారని మేము ఊహించగలుగుతాము. Members కు file లో ఉండే విషయాలు వారికి అందుతాయని నేను అనుకోలేదు.

శ్రీ జి. బాపనయ్య (నిడుమోలు): File లో ఉన్నవన్నీ కరక్టా? మేము చెప్పినవన్నీ తప్పా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇక్కడ చెప్పినవి తప్పు అనే ప్రశ్న లేదు మాకు వచ్చిన information చెప్పినారు. ఆ information మీరు doubt చేస్తున్నారు. Doubt చేసినప్పుడు result ఏమిటంటే మళ్ళీ కనుక్కొని ఆ information పొరపాటుగా ఉన్నదా, నిజమా కాదాఅని విచారణ చేయాలిగాని. ఇది అబద్ధం చెబుతున్నారు అనే point arise కాదు. Information పైన సమాధానం చెప్పారు. ఆ information correct కాదు అనే అనుమానం వారు చెబుతున్నారు. Clarify చేసుకుంటే సరిపోతుందిగాని. యిందులో అబద్ధం నిజం అనే మాట కాదు.

మిస్టర్ స్పీకర్ : విశ్వనాథంగారు object చేసేది ఏమిటంటే— మెంబరు గారు చెప్పేది నిజమో, వారు చెప్పేది నిజమో అని మెంబరుగారు చెప్పనది సందేహాస్పదంగా మాట్లాడారు. దానిని వారు ఆక్షేపణ చేస్తున్నారు.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి : వారు అబద్ధం చెప్పుతున్నారని కాదు. వారికి ఉన్న information కూడ correct కాకపోవచ్చు. అన్నీ enquire చేయిస్తే సరిపోతుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం . కరక్టో, ఇన్‌కరెక్టో అంటే సత్యంగా ఉండును. మెంబరుగారు చెప్పినవి అబద్ధమో..………అని అన్నారు ఆవిడ.

శ్రీ టి. నాగిరెడ్డి : అసలు ఆ ఆఫీసర్స్ యిటువంటి information పంపుతున్నారని అనడమే ఒక అపవాదు. It is an insult to the House if the answer is not correct. Officers యిలాంటి information పంపుతున్నారు అంటే— వారి ఎడల మనం ఎంత indulgentగా ఉంటున్నాం అనేది కనబడుతున్నది ... కొంచెం indulgence తగ్గించి, strict verification వాళ్లు చేయకపోతే action ఏమి తీసుకుంటున్నారు మీరు? అనేదికూడ ఒక point. ఏమి action తీసుకోకపోతే— if you are indulgent to them like that, how can the Government run by the administration or the Ministry ?

శ్రీ వి. శ్రీకృష్ణ : Individualగా hand-over చేశారా అనేది ప్రశ్న. Social Welfare Department లో 1958లో hand over చేశామని సమాధానం వస్తే 1964లో కలెక్టరు మా స్వాధీనంలో ఉన్నదో లేదో తెలియదు అని చెబుతున్నాడు. 1958 నుంచి 64 దాకా 6 ఏళ్ళు ఎవరి స్వాధీనంలో ఉన్నదో తెలియని పరిస్థితిలో ఉన్నది. రాష్ట్రం మొత్తం అటువంటి cases ఎన్ని ఉన్నాయి అవి పరిశీలించి action తీసుకోడానికి ప్రత్యేకమైన శ్రద్ధతో ప్రభుత్వం సిద్ధం కావాలి, ఇది చాల serious విషయం అని చెబుతున్నాను.

శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి : నాకు 1958 లో hand over చేసినారు అని వచ్చినది. అది కాదని మీకు అనుమానంగా ఉన్నప్పుడు పునః పరిశీలన చేయిస్తాను. ఇంకా ఎందుకు hand over చేయలేదు. చేయకుండా ఉండడానికి కారణం ఏమి, చేయకుండా ఉండి చేసినామని నాకు information యిచ్చి, ఈ విధంగా ఎందుకు చేశారనేదికూడ పరిశీలింప చేయిస్తాను. దానికి దగిన చర్య తీసుకుంటాను.

Mr. Speaker : The Minister will please get information by 10th of this month and place the information on

the Table of the House and if the information that is now furnished to the House is found to be incorrect, please take action against the concerned officer and inform the House; and if the information is found to be false certainly, it means breach of privilege-giving false information to the House by the Minister based on the report of the officer; if that information is found to be false certainly it is a serious thing and I will ask them to take action.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఆ రిపోర్టులో వాళ్లకు grant ఇచ్చినట్లు ఏమైనా ఉన్నదా ? అది కూడ తెప్పించమనండి.

Mr. Speaker : Yes.

Sri P. Rajagopal Naidu : Yesterday, I regret to say that I have informed the House that the Vivek Vardhini School is collecting fees for Harijan girls. But Mr Naik informs me that they are not collecting fees; only special fees they are collecting. I am giving this information to the House that they are not collecting fees; they are collecting only special fees.

PAPERS PLACED ON THE TABLE

Rules made under the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

The Minister for Panchayat Raj (Dr M. N. Lakshminarasiah): Sir, I beg to lay on the Table under sub-section (2) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 a copy of the following Rules made in exercise of sub-section (1) of Section 69 of the said Act, and notified in the following issues of the Andhra Pradesh Gazette ;—

<table>
<tr><th>Rules issued in G. O. Ms. No. and date.
(1)</th><th>Reference to the Gazette with dates.
(2)</th></tr>
<tr><td>1. G.O.Ms.No. 116, Panchayat Raj (Establishment II) Department, dated the 18th February, 1964.</td><td>Andhra Pradesh Gazette, Part VII dated 12-3-1964.</td></tr>
<tr><td>2. G O Ms.No. 180 Panchayat Raj (Samithi III) Department, dated 27—2—1964.</td><td>Rules Supplement to Andhra Pradesh Gazette Part VII dated 19-3-1964.</td></tr>
<tr><td>3. G.O.Ms.No. 281, Panchayati Raj (Samithi III) Department, dated 20—3—1964.</td><td>Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazetre dated 9—4—1964.</td></tr>
<tr><td>4. G.O.Ms.No 243 Panchayati Raj (Samithi III) Department, dated 16—3—1964.</td><td rowspan="2">Rules Supplement to Part VII of the Gazette, dated 16—4—1964.</td></tr>
<tr><td>5. G.O Ms.No. 289 Panchayati Raj (Samithi. III) Department, dated 21—3—1964.</td></tr>
</table>

Mr. Speaker: Papers laid on the Table.

BUSINESS OF THE HOUSE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నేను క్రిందటి సంవత్సరంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ మీద ఒక ప్రివిలేజ్ మోషన్ యిచ్చి ఉన్నాను. నాకు information కూడ కావాలని అడిగినాను.

మిస్టర్ స్పీకర్ : దేనివి గురించి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Hyderabad Municipal Corporation Act ప్రకారంగా annual report ప్రతి సంవత్సరము కూడ శాసనసభా

వేదికమీద పెట్టాలి. అది యింతవరకు ఎక్కడా పెట్టలేదు. దానిమీద Privilege Motion యిచ్చాను. అది దయచేసి consideration లో ఉంచాలి.

మిస్టర్ స్పీకర్ : ఆ విషయం నేను రేపు విచారించి చెబుతాను.

MOTION OF THANKS ON ADDRESS BY THE GOVERNOR

Sri Pillalamarri Venkateswarlu: Sir, I beg to move :

Add the following at the end :—

But regret to note the failure of the Government to check the rising prices of food-stuffs and other necessaries of life by/taking proper measures such as State Trading in foodgrains and starting rice mills in State sector.

Add the following at the end : -

But regret to note the failure of the Government to compensate the rise in the cost of living D.A. with C A. the cost of living indices both in the public and private sector.

Add the following at the end :—

But regret to note the failure of the Government to probe into the fire accidents in Vijayawada by appointing an open judicial enquiry in the matter.

Add the following at the end :—

But regret to note that the Government are trying to make political capital but of the unfortunate fire accidents by implicating local leaders of the Communist party.

Add the following at the end :—

But regret to note the failure of the Government to take steps to distribute banzar lands to the agricultural

labourers and landless poor who are already cultivating those lands and further, regret to note the failure of the Government to give pattas to those who are already cultivating the forest banzer lands.

Add the following at the end :—

But regret to note the failure of the Government to thke into consideration the growing burden on the peasantry and take steps to reduce the additional land revenue levied.

Add the following at the end :—

But regret to note the failure of the Government to extend the concessions given by the Government to the N. G. G. Os. to the employees of various categories in the Electricity Department.

Add the following at the end :—

But regret to note the failure of the Government to take adequate steps to help the growers of tobacco in the State for the timely disposal of the crop of this year.

Mr. Speaker : Amendments moved.

Sri P. Rajagopal Naidu : Sir, I beg to move :

Add the following at the end :—

But regret for not distributing banjar lands to the landless poor.

Add the following at the end :—

But regret for not reducing the exhorbitant land revenue inspite of the agitation and satyagraha carried on by the peasants of the State.

Mr. Speaker : Amendments moved.

Sri T. Nagi Reddy : Sir, I beg to move :

Add the following at the end :—

But regret to note the smug complasancy of the Government in relation to growing prices of food and other essential commodities and failure to furnish the Legislature with the immediate steps the Government propose to take in this regard.

Add the following at the end :—

But regret to note the failure of the Government to appoint a Judicial Committee to conduct an enquiry into fires in Vijayawadn where thousands were rendered houseless.

Mr. Speaker : Amendments moved.

Sri D. Seetaramiah : Sir, I beg to move :

Add the following at the end :—

But regret to note that the Government has failed to note the utter failure of rains so far in Chittoor District and more so in Madanapalli division with consequent delay in tilling the soil.

Add the following at the end :—

But regret to note that the Government has failed to insist on the State Electricity Board to supply power to irrigation in each of the permanently draught affected taluks of the State.

Add the following at the end :—

But regret to note that the Government has not averted clashes and riotings during the elections to Gram

Panchayats and Panchayat Samithis and thereby have stupendously failed in conducting the said elections preperly.

Add the following at the end :—

But regret to note that the indirect electiens to Panchayati Samithis and Zilla Parishads are most undemocratic inasmuch as they do not reflect the democratic opinien of the common people and most dangerous inasmuch as they fan up worst rivalries, clashes and riotings as are evidenced in the recent elections to the said bodies and also rogret to note that the Government have failed to revert to direct elections to the above bodies despite the above valuable experience.

Add the following at the end :—

But regret to note that the elections to Madanapalli Municipality were held in June 1964 centrary to the assurance given by the Minister for Municipal Administration on the floor of the House during March, 1964 that elections to all Municipalities will be held after the enactment of the consolidated Municipalities Bill, 1964.

Add the following at the end :—

But regret to note that the reduction of the Blocks from 448 to 321 was done with prejudice and not on the basis of any unifarmly applied principle.

Add the following at the end :—

But regret to note the continuous failure of the Government in taking up Bahuda Project near Nimmanapalli of Madanapalli Taluk, which is permanently a famine affected taluk.

Add the following at the end :—

But regret to note that this Government has been neglecting to concede the main demands of the N.G.G Os. teachers and Fourth Grade Employees.

Add the following at the end :—

But regret to note that the Government has miserably failed to raise the salaries of N. G. G. Os, Toachers and Fourth Grade Employees by a flat rate of Rs. 10/- and to tag their dearness allowance to the price index.

Add the following at the end :—

But regret to note that the Government has failed in informing this House as to how the retrenched Ministerial staff and the Extention officers working in the abolished Blocks are going to be absorbed.

Add the following at the end :—

But regret to note that the Government has failed to reduce the Land Revenue Additional Assessment and to distribute the Government banjar lands to the landless poor despite wide democratic opinion, huge agitation demonstrations and Satyagraha involving thousands of peasants and agricultural labour and led by the opposition parties.

Add the following at the end ;--

But regret to note the failure of the Government to throw every each of the unassessed waste lands and poromboke lands for the production of more agricultural produce as a step to check the rise of prices of such produce as was done during 1943-1945.

Add the following at the end :—

But regret to note the adverse attitude of the Government in imposing heavy penalties on the cultivation of

unassessed wastelands and poromboke lands involving thousands of Agricultural labourers and poor peasants who have this cultivation as a last resort to eke out their livelihood.

Add the following at the end :—

But regret to note that the Government has failed to enhance the grant for scholarships, fee consessions etc. To pupils after abolishing the caste or community basis as the number of applicants on the economic basis has increased many fold.

Add the following at the end :—

But regret to note failure of the Government in providing free education for boys up to the completion of Secondary Education.

Add the following at the end :—

But regret to note the failure of the Government in

checking soaring prices of food grains and other necessities of life.

Mr. Speaker : Amendments moved.

Sri A. Sarveswara Rao : Sir, I beg to move :

Add the following at the end :—

But regret to add that the Government's utter failure to control soaring prices of the consumer goods particularly food artieles like rice and pulses is hitting the people thereby.

Add the following at the end :—

But regret to note nothing is said about the ways and means to improve the common man's daily income.

Add the following at the end .—

But regret to note nothing is said about the agitation by N G G Os, for enhanced D. A. in tune with the cost of living index and the village officer's plight.

Add the following at the end :—

But regret to note nothing is said about the Godavari road-rail bridge and the anicut which is cracking.

Add the following at the end :—

But regret to note that no mention is made regarding the hardship enceountered by the many peasants who are victims to Additional Land Revenue assessment and relief proposed to such persons and distribution of cultivate waste lands to the agricultural labour.

Mr. Speaker : Amendments moved.

Sri G. Rama Rao : Sir, I beg to move :

Add the following at the end :—

Corruption rampant in all departments of Administration especially in judicial, Revenue, P. W. D. and Panchayati Raj and the measures taken to eradicate it.

Add the following at the end :—

Corruption, communal feelings, and reactions and exploitations of all forms by money, and force, developed in the recent Panchayat Raj Elections.

Add the following at the end :—

Failure to Government to acquire house sites for Harijans and Girijans in the least possible time from the time an application received.

Add the following at the end :—

Failure of Government to allot sufficient funds for acquisition of house sites for Harijans and also for making indifinite and inconsistant charges in the rules relating to the handling of the problem by departments.

Add the following at the end :—

Failure to give instructions to all heads of colleges and Universities, and High Schools, not to collect fee from Harijans and Girijans immediately after they join the institutions.

Add the following at the end :—

Failure to grant permanent Pattas to the lands already granted an temporary Pattas, and in occupation since a long time, for the lands in Pedalanka, Kalidindi, Varivaka, etc. villages of Kaikalur Taluk, Krishna District.

Add the following at the end :—

Failure to control the rising prices of rice, of and other commodities

Mr. Speaker: Amendments moved.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move :

Add the following at the end :

But regret no mention was made to curb to raising prices good of other essential articles.

Add the following at the end :—

But regret for not mentioning about the fourth University.

Add the following at the end :

But regret to not mentioning about difficulties of the parents and students for having so many note books and by changing the text books frequently and also for non availabilities of the text books.

Mr. Speaker : Amendments moved.

శ్రీ కె. యల్. నరసింహారావు : Sir, I beg to move .

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి :

కాని పాలకవర్గ పార్టీకి అనుకూలమైన ఫలితాలు వచ్చుపద్ధతిలో పంచాయితీ సమితులను ప్రభుత్వం మార్చినందుకు విచారిస్తున్నాం.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి :

కాని ఆహార ధాన్యాల ధరలు ఆకాశాన్నంటియున్న యీదశలో ప్రభుత్వం ఆ ధరలను అదుపులోపెట్టి ప్రజల ఇబ్బందులను తొలగించుటలో విఫలత జెందినందుకు విచారిస్తున్నాం.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి :

కాని బంజరు భూములను, ఖారిజ్ ఖాతా పోరంబోకు బంచరాయి భూములను పేద రైతాంగానికి, వ్యవసాయ కార్మికులకు పట్టాలిచ్చుటలో జాగుచేస్తున్నందుకు అధిక తావాన్లు విధిస్తున్నందుకు విచారిస్తున్నాం.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి :

కాని అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దుచేయుటకు ప్రభుత్వం అంగీకరించనందుకు విచారిస్తున్నాం

Mr. Speaker : Amendments moved

Sri K. Govinda Rao : Sir, I beg to move ;

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి ;

విశాఖపట్నం జిల్లా ఆహార విషయంలో కొరతజిల్లా బియ్యం ధరలు రోజు రోజుకు పెరిగిపోతూ ఉన్నాయి. ఒక్కొక్కవారి బియ్యం దొరకడములేదు. అయినప్పటికి యింతవరకు చౌకడిపోలు తెరవబడలేదు.

తీర్మానమునకు చివర యీ విషయముకు చేర్చాలి :

రసాయినిక ఎరువుల పంపకము సహకార సంఘములకు ఒప్పగించినా, విశాఖపట్టణం జిల్లా కో-ఆపరేటివు మార్కెటింగు సొసైటీవారు యింతవరకు ప్రైమరీ సొసైటీలను పంపకము చేయబడనందుకు, దొంగమార్కెటులో రసాయినిక ఎరువులు కావలసిన మేరకు దొరకుచున్నవి. వర్షాలుపడ్డవి, రైతులు సహకార సంఘములద్వారా సరఫరా అవుతుందనే నమ్మకం లేనందున దొంగ మార్కెటులో కొంటున్నారు దొంగమార్కెటులో అమ్మకొనేవారికి అవకాశము యిచ్చుటకే కో-ఆపరేటివు ద్వారా యింతవరకు సరఫరా కాబడలేదని ప్రజలు భావించుచున్నారు.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి :

విశాఖపట్నం జిల్లాలో, అనకాపల్లినుంచి చిట్టివలస వెళ్లే రోడ్డులో 1958వ సంవత్సరము వరదలో కూలిపోయిన బ్రిడ్జి యింతవరకు పునరుద్ధరించే ప్రయత్నము చేయబడనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి :

విశాఖపట్నంజిల్లా, అనకాపల్లి-చోడవరం రోడ్డులో అనకాపల్లి మునిసిపల్ ఏరియాలో యున్న రైలురోడ్డుక అండర్‌బ్రిడ్జి నిర్మాణమునకు రాష్ట్రప్రభుత్వము ఆర్థికంగా భరించవలసినది లేకపోయినా, యింతవరకు సదరునిర్మాణము శాంక్షను చేయనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి :

విశాఖపట్నంజిల్లాలో, డి. విశాఖపట్నం అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివు సొసైటీ ఏరియాలోని చెఱకు సరఫరాచేయు గ్రామములరోడ్లు అన్ని సుగర్ కేన్ సెస్ స్కీములోచేర్చకుండా పైగా ఫ్యాక్టరీకి ఎలాంటిసంబంధం లేని మరికొన్ని రోడ్లు చేర్చినందుకు.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి :

విశాఖపట్నంజిల్లాలో ముఖ్యంగా అనకాపల్లితాలూకాలో జూదములు అరికట్టనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి :

గోదావరికి ధవళేశ్వరంవద్ద కట్టిన ఆనకట్టకు నిర్దేశించిన వందసంవత్సరముల ఆయుష్షు ఏనాడో తీరిపోయింది. దాని స్థానంలో మరో బ్యారేజి నిర్మాణం చేయవలసి యుండగా అట్టిది చేయకపోగా – ఆనకట్ట పగులుచున్నప్పటికీ బ్యారేజీ నిర్మాణం విషయం తలపెట్టనందుకు విచారము తెలుపుటకై.

Mr. Speaker : Amendments moved.

Sri P. Syamasundara Rao . Sir, I beg to move ;

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి :

గోదావరిపై రైలురోడ్డు కమ్ రోడ్ బ్రిడ్జినిర్మాణంవిషయమై గవర్నరుగారి ఉపన్యాసంలో ఏమీ చెప్పకపోవడం ఆందోళనకరమైన విషయమనీ అందుకు విచారము తెలుపుటకై.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి :

దేశంలో కలరా వచ్చే ప్రమాదం వున్నదని కేంద్రప్రభుత్వము హెచ్చరించి నప్పటికీ యీ నెల మూడవ వారంలో ఖమ్మంలో 8 గురు కలరావల్ల చనిపోయి నట్లు వార్తలువచ్చినా రాష్ట్రవ్యాపితముగా కలరా అరికట్టేచర్యలు తీసుకోనందుకు విచారము తెలుపుటకై.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి :

పశ్చిమగోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెం కోడేరు రోడ్డుపై ఆవంతవద్ద నున్న నక్కలకాల్వ బ్రిడ్జి కూలిపోయి 8 మాసములు కావస్తున్నది. అందువల్ల తూర్పుగోదావరినుండి గోదావరిదాటి యిటువచ్చేవారికి నర్సాపురం తాలూకాలో నున్న పోడూరు సమితిలో నున్న గ్రామాల ప్రజలకు వంతెన లేనందువల్ల మరే విధమైన ప్రయాణసౌకర్యం లేక యించుమించు మిగతా జిల్లాలతో సంబంధాలు తెగిపోయినట్టయిపోయినవి. ఆ యినప్పటికీ ఆ వంతెననిర్మాణం త్వరితం చేయు విషయంలో ప్రభుత్వం త్వరితమైన చర్య తీసుకోనందుకు విచారము తెలుపుటకై.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి :

బర్మానుండి తరలివస్తున్న భారతీయులలో ఆంధ్రులుకూడా హెచ్చుసంఖ్యలో నున్నారు. వీరిలోనే అనేకులు బర్మాలోనే తరతరాలుగా ఉంటూ, అక్కడేపుట్టి భారతదేశంలో ఏమీ ఆధారం లేనివారుకూడా గత్యంతరంలేక భారతదేశం వస్తున్నారు. అట్టివారికి మద్రాసుప్రభుత్వం కాలనీలు ఏర్పాటుచేసి తగిన వృత్తులు ఏర్పాటు చేయతలపెడుతుండగా మనప్రభుత్వం అట్టిఏర్పాట్లు ఏమీచేయకున్నందుకు.

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి :

ఏనాడో నిర్మింపబడి కాలం తీరిపోయి యిరుకుగావున్న వంతెనలస్థానంలో క్రొత్తవంతెనలు కట్టక "వంతెన అపాయము. బరువు బండ్లు పోరాదు" అన్న బోర్డులు యిటీవల చాలాచోట్ల కట్టడం — ముఖ్యంగా పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురంతాలూకాలో చాలా వంతెనలకు కట్టినారు—బాధ్యతగా ఎంచడం తప్ప అవి కూలిపోకముందే వాట్ని నిర్మించి ప్రజలకు పబ్లిక్ సంస్థయైన ఆర్. టి. సి. కి నష్టం రాకుండా చూడనందుకు విచారం తెలుపుటకు.

Mr. *Speaker* · Amendments moved.

Sri M. *Pitchayya* ; Sir, I beg to move :

తీర్మానమునకు చివర యీ విషయం చేర్చాలి :

గుంటూరుజిల్లాలో వాగు, దొంకరోడ్డు, మురుగుకాలువల పోరంబోకు సాగుదార్లపై ఇరవై రెట్లు పెనాల్టీలు విధించే ప్రభుత్వ విధానాలను విరసిస్తూ వివరించనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయం చేర్చాలి :

గుంటూరుజిల్లాలో ఆర్. టి. సి. బస్సులు నడిపే విధానం దారుణంగా తయారయి ప్రజలు ప్రయాణ సౌకర్యములకు ఉపయోగపడడం స్థితిని వివరించ వందుకు.

Mr. *Speaker* ; Amendments moved.

Sri M. Pitchayya : Sir, I beg to move :

తీర్మానమునకు చివర యీ విషయము చేర్చాలి :

విశాఖజిల్లా సత్యవరం గ్రామం దగ్గర తాండవనదికి గండ్లు పడినప్పటికి ఆ నదికి పడిన గండ్లు సకాలంలో పూడ్చించలేని ప్రభుత్వ అసమర్థతను జతపర్చనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి :

విశాఖజిల్లా పాయకరావుపేట బ్లాకులోని రేఖావానిపాలెం దగ్గర ఖామి కాలువకు కంపకర్రకట్టుకు బదులు రాతి కట్టడానికి నిరాకరిస్తున్న ప్రభుత్వ అసమర్థతను గవర్నరుగారి ఉపన్యాసంలో పొందుపరచనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి :

ధాన్యం ధరలు యితర జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి నప్పటికి ఆ ధరలను అదుపులో పెట్టడానికి నిరాకరిస్తు పేదప్రజల జీవనపరిస్థితులు దుర్భరంగా చేయడానికి ఆచరణలో తోడ్పడిన ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు గవర్నరుగారి ఉపన్యాసంలో జతపరచనందుకు

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి :

వ్యవసాయ కార్మికుల కూలిరేట్లు దారుణంగ పడిపోయినప్పటికి వారికి కనీస వేతనాలచట్టం అములుపరచడానికి తిరస్కరిస్తు, సంవత్సరంలో అన్నిరోజులు పనికల్పింపవలెనను బాధ్యతను స్వీకరించనందున అర్థాకలికి, పస్తులకు గురియగుచున్న వ్యవసాయ కార్మికుల దుస్థితిని ప్రసంగంలో తీసుకురానందుకు.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి :

ప్రతి పట్టణంలోను గ్రామంలోను చౌకడిపోలు తెరచి పేదలు, మధ్యతరగతి ప్రజలకు తిండిగింజలు యితర జీవితావసర వస్తువులు సప్లయి చేస్తాననే హామీ ప్రభుత్వం తరపున లేనందుకు.

తీర్మానమునకు చివర యీ విషయమును చేర్చాలి :

బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టేటిస్టిక్స్ డిపార్టుమెంటులో గత ఆరు సంవత్సరాలుగ హరిజనులకు గిరిజనులకు ఉద్యోగములు యివ్వటంలో పక్షపాతంగ వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరిని విరమించనందుకు.

తీర్మానమునకు చివర యీ క్రింది విషయము చేర్చాలి :

జిల్లాపరిషత్తు ఉద్యోగాల్లో హరిజన గిరిజనులకు తగినన్యాయం కలుగచేయనందుకు నిరసన తెలియజేయడానికి.

తీర్మానమునకు చివర యీ క్రింది విషయము చేర్చాలి :

దేశంలో నానాటికి పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి తగిన పథకాలు వేయడానికి నిరాకరిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసించనందుకు.

తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి :

హరిజనులకు గిరిజనులకు యిండ్లస్థలాలు సేకరించడానికి కేటాయిస్తున్న స్వల్పనిధులకు నిరసన తెలియచేయనందుకు కేటాయించిన నిధులు కూడ సకాలంలో సక్రమంగ ఖర్చుపెట్టనందుకు.

Mr. Speaker: Amendments moved.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపైన చర్చచేసే సమయంలో మామూలుగా ప్రభుత్వ విధానం అంతటినీ కూడ అవగాహన చేసుకోవడం, అవసరం అయితే విమర్శించడం, యింకా వీలు ఉన్నట్లయితే అందులో మంచి ఉన్నట్లయితే చెప్పడం కూడ చాల మామూలు అయింది. అది మంచిది కూడాను. నాకు ప్రభుత్వాన్ని పొగుడుదామని ఉన్నది. పొగుడుదామని రెండు ఏళ్ళు అయి యత్నం చేస్తున్నాను. వీలులేక పోతున్నది. ముఖ్యంగా ఆంధ్రలో కాన్ని ఇండియా అంతటినీ బాధ పెడుతున్నటువంటి ధరల సమస్య. మొట్టమొదట యీవన్నందిన్నీ బాధ పెడుతున్నది ధరల సమస్య కాదనుకున్నారు. తరువాత దేశం అంతా చెప్పుతున్నారు ధరలు అన్నింటిపై ఆకాశం అంత ఎత్తున ఎగిరాయి.

అయితే, యీ ధరలు ఎప్పటినుంచి ఎగురుతున్నవి, ఎప్పుడైతే మనవారు ప్లానింగ్ ఆరంభించారో ఆరోజునుంచి ధరలు మీదకు పోవడం ప్రారంభించాయి. అది ప్లానింగు లక్షణమూ, లేక అది ధరలక్షణమూ, తెలుసుకోవడం కష్టం. ముఖ్యంగా, జనసామాన్యం చాలా హెచ్చుగా వున్న దేశం మనది. జనసామాన్యానికి కావలసినది ఆహార ధాన్యాదులు, వస్త్రాలు వగైరాలు వీటన్నింటి ఖరీదులు

హెచ్చు అయిపోతున్నవి. అందులో ఏమీ వివాదం లేదు. గవర్నరుగారి అడ్రెస్‌లో వీటిని అరెస్టుచేస్తున్నాం, అరెస్టు అయ్యాయి చాలామటుకు అన్నారు. నేను మనవి చేసేది—అరెస్టు చేసిన వెంటనే అవి కస్టడీలో నుంచి ఎస్కేప్ అయిపోతున్నవి. 1951 లోనూ అలాగే వ్రాశారు ప్లానింగ్ ఎవాల్యుయేషన్ రిపోర్టులలో చూసినా, ప్లానింగ్ కమిషనువారు వ్రాస్తున్నవి చూసినా యిదివరకు రిపోర్టులో కూడా అదేవిధంగా వ్రాస్తూవుండేవారు. అరెస్టు చేస్తున్నాం అన్నప్పటికి, ప్రైసెస్ సత్యాగ్రహములలాంటివి కాబట్టి వెంటనే లొంగవు. ఇండియా దేశం అంతటిలోనూ అలాగే వున్నది. 1951 వ సంవత్సరంలోనే, యీ ప్లానింగ్ కమిషన్ రిపోర్టు చర్చలకు వచ్చినప్పుడు నేను ఒక అంశం చెప్పాను అక్కడ, కాంపోజిట్ స్టేట్‌లో ప్లానింగ్ కమిషన్ రిపోర్టు అంతా చూసినట్లయితే ఆహార ధాన్యాల యొక్క కొరత సమస్య యొక్క అర్జెన్సీ ప్లానింగ్ కమిషన్‌కి బోధపడినట్లులేదని దానిపై నేను చెప్పడం తటస్థించింది. అదే మొదటి వాక్యం. పాకిస్తాన్ విడిపోయిన తర్వాత, బర్మా పోయిన తర్వాత ధాన్యం పండే స్థలాలు చాలావరకు తగ్గిపోయాయి. అందుచేత, 1951 వ సంవత్సరంలో ప్లానింగ్ కమిషన్ వారు ప్లాన్ వేసుకున్నప్పుడే దేశానికి ముఖ్యమైనది ఆహారం అనే విషయం వారు గుర్తించి వుండవలసింది. కాని అప్పుడు వారావిషయం గుర్తించలేదు గుర్తించలేదు అని నేను చెప్పినప్పుడు చాలా మంది నాది రూరల్ మైండ్ అని, లేక రియాక్షనరీ మైండ్ అని బాక్‌వర్డ్ మైండ్ అని అన్నారు. దేశాన్ని ఇండస్ట్రియలైజ్ చేసుకుంటూ వెళ్లవచ్చునని, అంతగా కావాలంటే ధాన్యం import చేసుకొనవచ్చునని అన్నారు కాని ఈ సంవత్సరం ప్లానింగ్ కమిషన్ రిపోర్టులో ఏమి వ్రాశారంటే—మొదటి ప్లాన్ అయిపోయిన తర్వాత 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాల కొరత వుంటుందని వ్రాశారు. అది ఎవరయినా ప్లాన్ అంటే నమ్ముతారా, మొదటి ప్లాన్ అయిపోయిన తర్వాత 20 లక్షల టన్నులు, 58 వ సంవత్సరానికి, కొరత వుంటుందని సూచించారు. అందుకే వారికి అర్జెన్సీ తెలియలేదని నేను అన్నాను. ఇప్పుడు ఏమి అయింది మూడవ ప్లాన్ అయ్యేటప్పటికి ఎన్ని లక్షల టన్నులు కొరత వుంటుందని అన్నారు ? 35 లక్షల టన్నుల కొరత అన్నారు. ఈ విధంగా ప్లానింగ్‌లోనే ఒక పొరపాటు వున్నది. దానివలన వేజెస్ హెచ్చు అయిపోతాయి, ప్రాజెక్టు కాస్ట్స్ హెచ్చు అయిపోతాయి. గవర్నమెంటు ఎస్టాబ్లిష్‌మెంటు, అడ్మినిస్ట్రేటివ్ ఛార్జెస్ హెచ్చు అయిపోతాయి. మొదట్లోనే ప్లానర్స్ గుర్తించక పోవడం వలన

యిది వస్తున్నది. అసలు మొదటనే గుర్తించినట్లయితే ఏమి చేయాలి. దేశంలో ఎక్కడెక్కడయితే చిన్నచిన్న నీటివనరులు వున్నవో వాటినన్నింటినీ బాగు చేయించి వుంచవలసినది. రోజూ ప్రశ్నోత్తరములలో మనం వింటూనే వున్నాము. అధ్యక్షులవారు గుర్తించి వుంటారు. మా ప్రాంతంలో చెరువులు పదిహేనేళ్లయి మరమ్మతులు లేవని, 30 ఏళ్లనుండి మరమ్మతులు లేవని మన మిత్రులు చెబుతూ వుంటారు. చిన్న చిన్న నదులు ఎన్నో వున్నవి, మన ఆంధ్ర రాష్ట్రంలో. వాట న్నింటిని మరచిపోయి, ఈ సమస్యను యింత పెద్దదిగా తీసుకొచ్చారు. ఎప్పుడైతే ఆహార ధాన్యాల కొరత హెచ్చు అవుతుందో, మిగిలినవాటి ఖరీదులు కూడా వెంటనే హెచ్చు అయిపోతాయి. ప్రాజెక్టుల, యిండస్ట్రీస్ కాస్ట్ హెచ్చు అయి పోతుంది. అందుచేతనే 90 కోట్ల వరకు అని ప్లాన్ వేసిన భాక్రానంగల్ ప్రాజెక్టు 220 కోట్లు అయితేనేగాని పూర్తి కాలేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కూడా మొదటి 95 కోట్లతో అయిపోతుంది అన్నారు. ఇప్పుడు 158 కోట్లవరకు వెడు తున్నది. మనవారు ప్లాన్ వేసి, ఆ ప్లాన్ డిజైన్ అప్రూవ్ అయి, టెక్నికల్ క్లియరెన్స్ వచ్చేలోపల ఎస్టిమేట్సు మారిపోతున్నవి. దినదినం ఖరీదులు పెరిగి పోతున్నవి. అగ్రికల్చర్ అనేది చాలా ముఖ్యమైనదని, ఆహార ధాన్యాల విషయంలో స్వయం పోషకత్వం చాలా ముఖ్యమైనదని రెండు సంవత్సరాలయి గుర్తించారు. అందుకయినా తప్పకుండా సంతోషించ వలసిందే. నేను మనవి చేస్తున్నాను—మన రాష్ట్రంలో ప్లానింగ్ కమిషన్ కూడా ప్రపంచంలో వున్న అన్ని విషయాల సంగతి కూడా ఆలోచిస్తు తమయొక్క కాలం అంతా వృధా పుచ్చకుండా, వారు ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల పాటు ఆహార ధాన్యాల కొరత ఏర్పడకుండుటకుగాను మన దేశంలో వున్న నీటి వనరులను అన్ని వుపయోగించి, భూమి అంతా ఉపయోగించి, యావన్మంది కర్షకులూ తమ శక్తిని వినియోగించే పద్ధతిలో ఈ సమస్యపై దృష్టిని కేంద్రీకరిస్తే మన దేశానికంతటికీ వుపకారం చేసిన వారమవుతామని నేను మనవి చేస్తున్నాను.

రెండవ సమస్య యావన్మందినీ బాధపెడుతున్నటువంటిది— కరప్షన్ - ఒక ఏడాది క్రిందటి వరకు కూడా యిటువైపు వుండే పక్షంనుండి కరప్షన్ గురించి మాట్లాడితే, ఊరికే అపోజిషన్ వారు ఎప్పుడూ కరప్షన్ గురించి మాట్లాడతారు. ఊరికే మాట్లాడడం వల్ల కరప్షన్ అందరి నోట్లోకి వస్తున్నది. ఎక్కడ వున్నది కరప్షన్ ? అని గట్టిగా దబాయిస్తూ వుండేవారు. గత సంవత్సరం లెజిస్లేటర్స్‌ను

అంతా కూడకెట్టి పండిట్ జవహర్లాల్ నెహ్రూగారు — మన అందరికే పూజ్యులు. పెద్దలు—ఆయన వుపన్యాసంలో కూడా ఏమన్నారంటే, where is corruption except in the mouth of those who are talking about it అన్నారు. నా మనసు చివుక్కుమన్నది అవాళ. ఎప్పుడైతే పెద్దలు ఆ విధంగా కరప్షన్ లేదు అంటారో ఆ రోజునే వెంటవెంటనే జామెట్రికల్ ప్రపోర్షన్ అది హెచ్చు అవుతూ వుంటుంది, అన్ని ranks లో కూడా అదే సమయంలో, అక్కడ గవర్నమెంటు వారు మాత్రం కరప్షన్ బాగా వున్నదని వారు ఒక నిశ్చయానికి వచ్చి ఒక విజిలెన్సు కమిషన్ వేయడం, అలాంటి విషయాలు జరిగాయి. తర్వాత సంతానం కమిషన్ రిపోర్టు వచ్చింది. సంతానం కమిషన్ రిపోర్టు అంతా చదివితే చాలా బాగుంటుంది లెజిస్లేటర్సు అందరికీ, మంత్రులందరికి ఈ రిపోర్టు అంతా చదివితే ఎంతో బాగుంటుంది. ఎందుకంటే ఇందులో అంతా ఆఫీసర్సుపై వ్రాసి వున్నది. ఆ కారణంచేత చాలా బాగుంటుంది. నిన్న పత్రికలలో ఉన్నతస్ కమిటి నివేదికలోని రికమెండేషన్సు వద్దని. అందులో కూడా చాలామటుకు సంతానం కమిటీ రికమెండేషన్సు మోస్తరుగానే వ్రాసి వున్నది. ఉద్యోగులు తప్పకుండా న్యాయంగా వుండాలి. అసలు ఉద్యోగస్థులు స్థిరం మెంబర్సు మూడు. నాలుగేళ్లు వుంటారు. వారయితే శాశ్వతంగా రిటైరయ్యేవరకూ వుంటరు. ఉద్యోగులంతా న్యాయంగా వుండవలసిందే. అది ఏ మాత్రం నేను కాదనను. అయితే ఈ అరాచకము ఎక్కడనుండి వస్తుంది ? కరప్షన్‌కు తెలుగులో లంచగొండితనం అంటారు. నేను అరాచకం అంటాను. అంటే—రాజ్య పరిపాలనలో రాజ్య పరిపాలన చేసే అధివేతల్లో ఏదయినా లోటు వుంటే అది లోటు ఇష్టమైన అధికార వర్గాలలో, అనధికార వర్గాలలో లంచగొండితనంగా, మరొక రూపంతోను, పరిణమిస్తు వుంటుంది. అందుచేత పూర్వకాలంనుంచి పరిపాలన చేసేవారియొక్క స్థితి హెచ్చు అయిన స్థితిలో వుండాలని ఎప్పుడూ చెబుతూ వుండడానికి కారణం అదే, వీరంతా ఒకరిపై మరొకరు నిందలు వేసుకొనడంకంటె, ఎవరెవరు పూర్తి అయిన స్థానాలు ఆక్రమిస్తారో, మెంబర్సు కానివ్వండి, మంత్రులు కానివ్వండి లేక స్థానికంగా రాజకీయ పార్టీ నాయకులుగా వున్నవారుగానివ్వండి, యేమైనప్పటికీ, కూడా, ఆ పార్టీవాళ్లు యీ పార్టీ వారు అనే వివక్షత లేకుండా యేమున్నది ఆత్మ సంస్కారం చేసుకుంటేనే దేశంలో కరప్షన్ పోతుంది తప్ప లేకపోతే, ఎవరయితే పెద్దలై, రాజకీయ నాయకత్వం వహిస్తున్నారో వారు ఆత్మ [illegible] పరచుకోవాలి. లేకపోయినట్లయితే దేశానికి అనర్థ దాయకం అవుతుంది. కరప్షన్ [illegible]

మైన రూపాలతో, సహస్రాక్ష, సహస్రపాద, సహస్రశీర్షమై, విశ్వమంతటినీ ఆవరించడమేగాక యింకా మీదకు వెళ్లి పోతుంది. దానికి అటు ఢిల్లీలో వున్న పెద్దవారు యివతల రాజ్యాంగములోనున్న చిన్నవారు యావన్మందీ కూడా— అందులో మెంబర్సును కూడా చేర్చుతున్నాను—అంతా దీక్షపూని న్యాయంగా, శీలంగా, నీతిగా, ధర్మచట్టంగా, అశోక చక్రాన్ని మన యొక్క జాతీయ చిహ్నంగా పెట్టుకున్నాం గనుక, ఒక నూతన జీవితాన్ని గడుపుతామని దీక్ష వహించక పోయినట్లయితే, యీ రికమెండేషన్స్ ఎన్ని అయినప్పటికి ఏమీ లాభంలేదు. సంతానం కమిటీ రిపోర్టులో అన్ని డిపార్టుమెంటులలో ఎంతెంత మంది వున్నారో నంబరు యిచ్చారు. ఇంతమంది కరప్టు, ఇంత మందిపైన కంప్లయింట్స్ వున్నాయి, ఇన్ని డిస్పోజ్ ఆఫ్ అయినాయి అని. ఇంత మందిమీద ఎంతమంది ఉద్యోగస్థులను పర్యవేక్షణకు వేయగలరు? పోలీసు డిపార్టుమెంటు వారిపైన కంప్లయింట్స్ వున్నాయి, వారిమీద మరే పోలీసు డిపార్టుమెంటును వేయగలము? కష్టమ్ము. ఎక్సైజు, ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటులలో బ్రహ్మాండమైన కరప్షను జరుగుతోంది అంటే అసలు యీ లోటు ఎక్కడ ఆరంభమయింది? మంత్రివర్గంలో వున్నవారు, పెద్దలు ఎవరుకూడ మనసుకు కష్టపెట్టుకోకుండావుంటే నేను ఒకటి మనవి చేస్తాను. నేను ఒకవేళ మంత్రివర్గంలో వున్నప్పటికీ చెప్పవలసిన మాటే యిది. ఇంగ్లీషులో ఒక సామెత వుంది. 'The fish rots from head downwards' అని. తప్పు మీదవుంటేనే క్రిందకు వస్తుంది కాని లేకపోతే రాదు. పైనవున్నవారు న్యాయంగా వున్నట్లయితే బాగా క్రింద వున్నవారి విషయమై పర్యవేక్షణ సులభమై, తప్పు చేసినవారిని శిక్షించడానికి వీలవుతుంది. సంఘాన్ని బాగుచేయడానికి వీలవుంది. కాని, మీద వున్నవారిలోనే న్యాయం లేకపోతే మాత్రం క్రిందవారిని ఎంతమందిని డిస్మిస్ చేస్తున్నప్పటికి ప్రయోజనం వుండదు. న్యూస్ పేపర్సులో ఇంతమంది సబ్ఇన్‌స్పెక్టరులను తీసేశాము, నాన్‌గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసరులను యింతమందిని తీసేశాము అని వస్తూవుంటుంది. మనం పదిహేను సంవత్సరాల నుంచి చూస్తూనే వున్నాము. డిస్మిసల్ సంఖ్య హెచ్చు అవుతూనేవున్నా, మొత్తంమీద కరప్షను హెచ్చు అయిందనే వాతావరణం వుంది. రాజగోపాలనాయుడుగారు యీ విషయం గురించి సునిశితంగా చెప్పారు కాబట్టి ఆ సంగతులన్నీ నేను తిరిగి చెప్పను. రాజ్యాంగ విధానం ఒక మంచినీళ్ళ చెరువు అనుకోండి. మంచినీళ్ళ చెరువులో పై భాగంలో 7-8 అడుగుల ఎరకు నీరు బాగావున్నట్లయితే అది పానయోగ్యంగా వుంటుంది. క్రింద ఎక్కడైనా బురద

వున్నప్పటికి నీరు పాడుకాదు. మీదవున్న నీరే పరిశుభ్రంగా లేకపోతే పాన యోగ్యమైన నీరు కాదు. ఆ చెరువు ప్రయోజనకారి కాదు. చిన్న వారు ఆస్థుల విషయంలో చెప్పారు. సంతానం కమిటి రిపోర్టులో అదే చెప్పారు. మంత్రుల విషయమై, శాసన సభ్యుల విషయమై— వారు వచ్చినప్పుడు ఎంత ఆస్థులు వున్నాయో, తరువాత ఎంత పెరిగాయో తెలుసుకోడానికి ఒక కమిషను ఏర్పాటు చేయాలి, విజిలెన్స్ కమిషను అంత ప్రయోజనకారి కాదు అని కూడ చెప్పారు. అది వాస్తవమే. మనలోనే లోట్లు వున్నట్లయితే, ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, నీతిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించాలి. చిన్న రాజ గోపాలనాయుడుగారు చెప్పారు. కాంగ్రెసు కమిటీవారు కూడ రెండు మూడు సంవత్సరాల క్రిందట చెప్పారు. శాసన సభ్యులుగా వచ్చేనాటికి ఎంతెంత ఆస్థులు వున్నాయి, ఇప్పుడు ఎంతవున్నాయి అనేది తెలుసుకోడానికి అలిండియా కాంగ్రెసు కమిటీ— వర్కింగ్ కమిటీకూడ చెప్పినట్లు వున్నది. ఒక్క కాంగ్రెసువారే కాక, ఇతర పక్షాలవారు కూడ ఆచరించ వలసినటువంటిది. అప్పుడు సూత్ర ప్రాయంగా చెప్పారుకాని, ఆచరించినట్లు కనుపించదు. ఆ సూత్రం చెప్పిన తరు వాత కూడ ఆస్థులు చాలామందికి బాగా పెరిగిపోతున్నాయని వార్తలు వస్తున్నవి ఇదంతా కరప్షను— అధికార వాంఛవల్ల, ధనవాంఛవల్ల వస్తుంది. మానవుడు పుట్టిన తరువాత, అధికారంపైన, ధనంపైన వాంఛ వుండటం సహజం. కాని, దానికి పరిమితి దాటినట్లయితే సంఘానికి, తనకు కంటకంగా వుంటుంది. అట్టివారు ఉన్నత పదవిలో వుండడానికి వీలుండదు ముఖ్యమంత్రిగారు యీ విషయంలో అన్ని పార్టీలవారితో కలిసి, సలహాలు తీసుకొని— ఫార్మల్‌గా కాకపోతే ఇన్ ఫార్మల్‌గానైనా రహస్యంగా ఒక చిన్న కాన్ఫరెన్సు పెట్టుకొని నూతనంగా నీతి వంతమైన భారతదేశాన్ని ఎట్లా పునఃసృష్టి చేయగలమనేది ఆలోచించాలి. పండిత నెహ్రూగారు పోయారు. భారతదేశం యొక్క అధినేత నేను, భారతదేశమంటే నేను అని చెప్పగలిగిన వ్యక్తి దేశంలో లేరు. ఇటువంటి సమయంలో సంఘబలం వల్లనే దేశాన్ని ముందుకు తీసుకువెళ్ళగలం కాని, మరొక విధంగా కాదు. ఇది ప్రతిష్ఠతో కూడుకున్న వ్యవహారంగా చూడకుండా మనకు ఏమి లోపాలున్నప్పటికీ అందరూకూడ ఒక దీక్ష వహిస్తే ఆ దీక్ష అనే అగ్నివల్లనే ఇదివరకు వున్న లోటు పాట్లు దగ్ధమైపోయి నూతన చరిత్ర ఆరంభించడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను.

అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ వేశారు. అందులో కొంతవరకు ఆలోచించడానికి వీలవుతుంది కాని ప్రమోషన్సు ఇరెగ్యులర్‌గా జరుగుతున్నాయని, అనేక ఎక్స్‌ట్రేనియస్ కన్సిడరేషన్సువల్ల కొంతమంది ముందుకు వెడుతున్నారని, వారికి వీలుగా జి. ఓ. లు, అమెండుమెంటులు వస్తూండడం మామూలు అయిపోయిందని అప్పుడప్పుడు చర్చలలోకూడ వస్తున్నది. అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ చెప్పే సూత్రాలలో యివి వచ్చినప్పటికీ, రాకపోయినప్పటికీ కూడ, ఇవి ఇదివరకు అంగీకరించిన సూత్రాలే కాబట్టి ప్రమోషన్స్ విషయంలో సీనియారిటీ, మెరిట్— బాలన్స్ స్ట్రయిక్ చేసి— ప్రత్యేకంగా ఒక ఉద్యోగస్థునికోసం ఒక ప్రత్యేక జి. ఓ., ప్రత్యేక సవరణ రాకుండా చేసినట్లయితే చాలవరకు న్యాయంగా వెళ్ళడానికి వీలు వుందని మనవి చేస్తున్నాను. ప్రస్తుతం యీ ప్రశ్న అనేక వర్గాలలో వస్తోంది. పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులో యివన్నీ వస్తాయి. ఇంజనీర్లు చాల ముఖ్యులు, మనకు తెలిసినవారు, బంధువులు, స్నేహితులు వుంటారు. గవర్నమెంటు సర్వెంట్సు వచ్చి చెప్పకూడదని ఎన్ని సూత్రాలు వ్రాసినప్పటికీ యిటువంటివి వచ్చి చెవిలో పడుతూనే వుంటాయి. ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటులో డివిజనల్ ఇంజనీర్లను సూపరింటెండింగ్ ఇంజనీర్లుగా మార్చే కాలం వచ్చిందట ఈ సందర్భంలో ఎక్స్‌ట్రేనియస్ కన్సిడరేషన్స్‌కు ఎవరినీ సాక్రిఫైస్ చేయకుండా మెరిట్‌నుబట్టి, సర్వీసునుబట్టి న్యాయం జరుగుతున్నదో లేదో ముఖ్యమంత్రిగారు కూడ దఖలు పుచ్చుకోవలసిందని మనవి చేస్తున్నాను. రెండు సంవత్సరాలయింది. ఇరెగ్యులర్ ప్రమోషన్స్ విషయమై బడ్జెటు స్పీచ్‌లో నేను మాట్లాడడం జరిగింది. నాకు ఒక మంత్రిగారు నీ ఉపన్యాసంలో నా డిపార్టుమెంటుకు సంబంధించి ఏమైనా ఇండికేట్ చేశావా అని ఉత్తరం వ్రాశారు. అయితే అందులోమాత్రం లేదు. ఉత్తరం వ్రాసినందుకు వారికి నా కృతజ్ఞత తెలియజేసాను కాని నేను అనుకున్న డిపార్టుమెంట్లు మిగిలినవి; ఏ మంత్రులూ అట్లా వ్రాయలేదు వ్రాయవలసిన అగత్యం లేదనుకోండి ఒక మంత్రిగారు మర్యాదగా ఉంటుందని వ్రాసారు నాకు చెప్పినా, చెప్పకపోయినా— మేము మూడు నెలలు బాధ పడితేనే మూడు వాక్యాలు చెబుతామని నమ్మండి. ఇక్కడ అపోజిషన్‌లో ఉండడంచేత ఏదో ఒక మాట విసిరేస్తారనే ఉద్దేశంతో తీసుకోవద్దని మనవి చేస్తున్నాను. రాకరాక, చెబుదామా, మానదామా అని ఆలోచించి, చెబితే మంత్రికి కష్టంగా ఉంటుందో అని, ఎంతో restraint తో ఏదో చెబుతాము. దానిని indication తీసుకుని కొంతవరకైనా మంత్రులు వ్యవహరిస్తే మాకు చాలా సంతోషంగా ఉంటుంది.

చిన్న విషయం. Jaggery విషయం చాలా ఇబ్బందిగా ఉంది. అనకాపల్లి చాలా పెద్ద మార్కెటు. తూర్పు గోదావరిలో కూడా పరిశ్రమలు చాలా తక్కువగా వస్తున్నాయని వార్త వచ్చింది. వ్యవసాయ మంత్రిగారు కొంచెం చూస్తే సంతోషిస్తాము. Post basic steel plants రెండు కావాలని విదేశీ experts మనకు చెప్పినట్లు ఆ కారణంచేత విశాఖపట్నంలో ఒకటి, గోవాలో ఒకటి పెడతామని చెబుతున్నట్లు మనకు తెలుసు. పదాదిగా వార్తలు వస్తున్నాయి ఈ మధ్య 15 రోజుల క్రితం మాకు వార్త వచ్చింది. విశాఖపట్నం వద్ద steel plant ఉంటుందా, పోతుందా అనే అనుమానం కలిగే వార్త ఆ స్టీల్ మిల్ ఏ కారణం చేతనైనా పోతుందేమో; అందుచేత అక్కడ నుంచి ఉత్తరాలు వచ్చేవరకు ఆగకుండానే మనమంతట మనమే ఏ వార్త వచ్చినప్పటికి వెయ్యి కళ్ళతో కావలసిన అంచనాలను బట్టి జాగ్రత్త చేసుకునేందుకు ఆలోచించ వలసిందని స్టీల్ మిల్లు పోకుండా యత్నం చేయవలసిందని ప్రార్థిస్తున్నాను. స్టీల్ మిల్లు విషయంలో ఒకటి చెప్పడానికి అవకాశం ఉంటుంది. విశాఖపట్నంలో నీటి సప్లై ఉందా, లేదా అనేది. నీటి సప్లై అనేది కష్టమైన విషయం కాదు. త్రాగే నీరు బొంబాయికి 150 మైళ్ల దూరం నుంచి తెచ్చుకుంటున్నారు. గోదావరి విశాఖపట్టణానికి 120-130 మైళ్ల కంటే హెచ్చు దూరం లేదు. ఇదివరకు రామపాద సాగర్ ప్రాజెక్టు తెస్తామనుకున్నప్పుడు alignment వేయబడే ఉంది గోదావరి నీరు విశాఖపట్నం తెచ్చి హార్బర్‌లో కలపటానికి, ఇప్పటి Caltex Refinery ప్రక్క మంచినీళ్ల కెనాల్, నావిగేషన్ కెనాల్, ఇరిగేషన్ కెనాల్ అన్నింటికి నీటికి వచ్చేటట్లుగా alignment వేయబడి ఉంది. ఆ alignment ప్రకారం నీరు వచ్చేటట్లుగా లేక పోతే పంపింగ్ ద్వారానైనా అవసరమైన నీరు తీసుకు రావడానికి యత్నం చేయాలి. పంపింగ్ వల్ల ఎంత నీరు వస్తుందని అనుకోవచ్చును. వస్తుంది. రష్యాలో రివర్‌డామ్ వద్ద పంపింగ్ చేయవలసి వచ్చినప్పుడు దగ్గరదగ్గరగా గోదావరి డెల్టాపై divert చేసే water ఎంత ఉన్నదో అంత water పంపింగ్ వల్లనే వారు మళ్ళిస్తున్నారని విన్నాను. నీరు లేదనే అభ్యంతరం వల్ల మనకు దక్కకుండా పోయే పరిస్థితి రాకుండా చూడడానికి ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. చిన్న చిన్న నదులతో మంచి దానివి ఇవ్వడానికి ప్రజలకు అభ్యంతరంలేదు. వారికి అభ్యంతరమల్లా మా వోట్లో మమ్ము కొట్టి మీరు మాత్రం అక్కడకు వెళ్లకుండానే, అందులో న్యాయం ఉంది. ఈ స్టీల్ మిల్లు water అభ్యంతరం వల్ల పోతుందనే భయం పోయేటట్లు చేయవలసిందని ప్రార్థిస్తున్నాను. పరిపాలనలో

లోటు ఉంటే అనేక విధాలుగా ప్రజలలో పరిణమిస్తుంది. నేను పురాతనం వాణ్ణిగా మాట్లాడుతున్నాను అనుకోకండి. విజయవాడలోని దహన కాండకు కూడా అదే కారణం పెద్ద ఎత్తున ఉన్నవారిలో న్యాయమైన బుద్ధి పోయినపుడు అరాచకం ఊహలు ఇతరులకు కలగడంలో ఆశ్చర్యం లేదు. పెద్దవారికి దేవాలయాలను పడగొట్టాలని ఉంటే చిన్నవారికి ఇండ్లు కాల్చుకోవాలన్నదానిలో అభ్యంతరం ఏమి కనిపిస్తుంది? అందుచేతనే పరిపాలకులనే వారు చాలా జాగ్రత్తగా ఉండాలి. కార్యా కార్యములయందు ఇది చేయవచ్చునా లేదా అన్నప్పుడు విచక్షణ చేసే సమయంలో దేనివల్లనయితే నష్టం వస్తుందని అనుభవజ్ఞులంటారో అది నవీన బుద్ధికి కాదని తోచినప్పటికీ కూడా, కార్యా కార్యములందు అనుమానం వచ్చినపుడు విచికిత్స వచ్చినపుడు దానికి పూర్వ సాంప్రదాయం అవలంబిస్తే అరాజకం బుద్ధి ఎవరియందు ఉండదు. చిన్నవారికి తప్పుడు బుద్ధులు పుట్టవు. భద్రాచలం ఉంది. అక్కడ రామదాసు కట్టిన గుడి విశ్వ ప్రఖ్యాతమైనది. యావన్మందికి తెలిసినదే. అక్కడకు వెడితే రామదాసు గుడి వద్ద మనకు కనిపించేది కేవలం గుడే కాదు; 12 సంవత్సరాలు కారాగృహ వాసం చేసిన చరిత్ర. కేవలం భక్తి అన్నది దేవాలయ రూపంలో పరిణామం పొందింది. అక్కడకు వెళ్ళినపుడు ప్రతి రాయి కూడా రామా, రామా అంటూంటాయి, 1960 వ సంవత్సరంలో ఇక్కడ ప్రభుత్వానికి దేవాదాయ మంత్రిగారికి దానిని పునరుద్ధరణ చేయాలనే బుద్ధి పుట్టింది. చాలా మంచి ఉద్దేశం. నేను కూడా అంతకు పూర్వం ఒక పర్యాయం అవకాశం వచ్చినపుడు చేద్దాం అనుకున్నాను. అపుడు రాష్ట్రాలు రెండూ వేరుగా ఉండడమువల్ల ఇక్కడి ముఖ్యమంత్రిగారికి మాకు సంప్రదింపులు సరిగ్గా కాకపోవడంవల్ల ఆగిపోయింది. పునరుద్ధరణ కార్యక్రమానికి ఎవరూ ఎప్పుడూ అడ్డరు. కాని పునరుద్ధరణ అంటే అర్థం చేసుకోవాలి. సమూలంగా నిర్మాణాలను నిర్మూలన చేయడం పునరుద్ధరణ ఎప్పుడూ కాదనేది గ్రహించితేనే ఇప్పుడు ఈ భద్రాచలం చరిత్రలోని రచ్చ అందరికి బోధపడుతుంది; లేకపోతే శాసన సభలోని యావన్మందికి దానివిషయమై అంత రుచి ఉండదు. ఒక మనిషి జబ్బుగా ఉన్నాను అని ఆసుపత్రికి వెడితే అతని శరీరం ఎంతవరకు ఉంటుందో అంతవరకు ఆ శరీరాన్ని బాగుచేయడానికి డాక్టరు యత్నం చేయాలికాని వీడు ఎలాగు చచ్చిపోతాడు కాబట్టి వెంటనే shoot చేయాలనే medical treatment ఎక్కడా ఉండదు. దేహంతో దేవాలయాలను పరిపోల్చారు దేహో దేవాలయః అలయాన్ని దేహంతో పోల్చడానికి కారణం అదే. మామూలు అయిన వస్తువు-

బల్ల ఇక్కడ ఉంది అనుకోండి. అది రమణీయంగా లేదని మనం అనుకొంటే మరొక శిల్పిచేత దానిని మార్పించవచ్చును. దేవాలయాల విషయమై ప్రత్యేకమైన ఆగమశాస్త్రాలు ఉన్నాయి. ప్రతిరోజు చిల్లర చిల్లర అభిప్రాయాలతో వాటిని మార్చకూడదు. భద్రాచలంలో రెండు ఉన్నాయి. ఒకటి ఆగమశాస్త్రం, రెండవది రామదాసుయొక్క కారాగృహ ఫలితం. భక్తి సంగతి తీసివేయండి, రామదాసు 12 సంవత్సరాలు బాధపడి కట్టినది. మనం చూస్తూనే ఉన్నాము ఇది రామదాసు ఉన్న కారాగృహం అని వారు చూపిస్తూనే ఉంటారు. అక్కడకు పోయి చూస్తే రామదాసు కట్టిన దేవాలయం ఈరోజు సమూలంగా నిర్మూలనం అయిపోయిందంటే ఎవరి గుండె బ్రద్దలు కాదని నేను మనవిచేస్తున్నాను. ఇక్కడ చరిత్ర ధ్వంసమైపోతోంది. కేవలం దేవాలయ ధ్వంసమే కాదు. చేయవచ్చునా, మానవచ్చునా అనేది వివాదాంశముగా కొంతమంది తీసుకువచ్చారు. చేయకూడదనే దానికి నేను కొన్ని కారికలు పత్రికలలో వ్రాస్తే దాని అర్థం అవికాదు అన్నారు. అది అవునా, కాదా అనేది నలుగురూ కూర్చుంటే తెలుస్తుంది. ముఖ్యంగా ఉన్న సూత్రం. అట్టే కాలయాపన కాకుండా మనవి చేస్తాను. అందులో ఏమి ఉన్నదంటే ఏ విమానం అయినా పునర్నిర్మాణం చేయదలచుకుంటే శిథిలావస్థ అయితేనే. అంటే పడిపోవాలని. మనకు దేహాంతర ప్రాప్తి ఎప్పుడు వస్తుంది? దేహాంతర ప్రాప్తిలో నమ్మకం ఉన్నవారికి మనవి చేస్తున్నాను. దేహం పడిపోయిన తరువాత వస్తుందికాని, దేహం ఉండగా రాదు. దానంతట అదే శిథిలమైపోతేనే పునర్నిర్మాణం అని చెప్పారు కాని లేకపోతే లేదు. అందుచేతనే మీరు భువనేశ్వర్ వెడితే వాలుగైదు బ్రహ్మాండమైన temples పడిపోయి ఉన్నాయి, పాడైపోయాయి, అయినప్పటికి శిథిలం కాలేదు. ఆ దేవాలయాలను కట్టడానికి ఎవరూ సాహసించలేదు. దేవాలయం వరకు ఏల? మా యింటి దగ్గర వేపచెట్టు ఉంది. వేపచెట్టు పెద్దది అవుతూంటే పునాదులకు ఇబ్బంది వస్తుందని వేపచెట్టు కొట్టాలంటే మా ఊరిలో ఏ పనివాడుకూడ వేపచెట్టు కొట్టను అన్నాడు. వేపచెట్టును అమ్మవారుగా చూచుకోవడం పల్లెటూళ్లలో అలవాటు. వేపచెట్టును కూడా కొట్టము అంటారు. ఇటువంటిది దేవాలయాన్ని పడగొట్టారు. అర్థంకా. వారు వ్రాసినది ఏమిటంటే. దివ్యం విమానం యదభూత్తు యత్ప్రమాణం యాకృతం పురాతనాద్య దేవ — అది పడిపోయిన తరువాత మవ్వు కట్టవచ్చునని, అది ఏవిధంగా పూర్వం ఉండో ఏ మానంతో, ఏ వస్తువుతో, ఏ ఆకారంతో ఉండో ఆ విధంగానే కట్టాలి. అన్యథా కల్పనా రాష్ట్రే రాజ్ఞో రాష్ట్ర వ్యసనం — రాష్ట్రానికి, ప్రజ

లకుకూడా నష్టం వస్తుంది. గోవిందరాజస్వామి ఆలయం విమానం గోపుర శిఖరం పడింది. కొద్దికాలంలో నెర్రెపూగారు పోయారు. ఇక్కడ దేవాలయం పడగొట్టారు. కొద్దిరోజులలో విజయవాడలో దహనకాండ అయినది. వారిమీద వారిమీద చెబితే ఏమిలాభం? ఎవరిమీద చెప్పినా వారికి ఎందుకు ఈ బుద్ధి పుట్టింది? పెద్దలైన ట్రస్టీలు, గవర్నమెంటు అప్పాయింట్ చేసిన కమిటీవారే దేవాలయాలు పడగొట్టదలచుకుంటే పూరికొంపను పడగొట్టటానికి అభ్యంతరం ఏమివస్తుందని మనవిచేస్తున్నాను. అజీర్ణమైనా అంగహీనం కానపుడు నువ్వు కట్టకూడదు అన్నారు. జీర్ణావస్థ కానిదే, జీర్ణమై క్రిందకు పడకపోతే నువ్వు కట్టడానికి వీలులేదని అందులో వ్రాసారు. అజీర్ణం కానిదే అంటే జీర్ణం అయిపోయినా క్రింద పడకపోతే కట్టడానికి వీలులేదని అందులో వ్రాసి ఉంది. గర్భాలయం గురించి అప్పుడు కూడా ఆ విధముగా వ్రాశారు. ఒక పండితమ్మన్యుడు, ఎలా అయినప్పటికీ అందులో ఉన్నటువంటి వారు తప్పకుండా పోషించుకోవాలి, వారు చేసేటటువంటి కార్యాలు, చిన్న విమానాలు మార్చవచ్చునని ఒక శ్లోకం చూపించారు. మార్చకూడదనే శ్లోకం తరువాత, పది శ్లోకాల తరువాత అది ఉంది. మొదటి రెండు శ్లోకాలలో వ్రాసిన దానికి విరుద్ధముగా పది శ్లోకాల తరువాత స్వవచన విఘాతం చేసుకునేటటువంటి గ్రంథకర్త ఎవడూ ఉండడు. మొదటిదానిలో జీర్ణం కానిదే కొట్టకూడదని అన్న తరువాత పది శ్లోకాలైన తరువాత కొట్టవచ్చునని వ్రాయడుకదా. అందుచేత వారు అర్థం చేసుకొన్నది పొరపాటు. గర్భాలయాలు కొట్టకూడదు. ఆ విధముగా కాని చిన్న చిన్న ఆలయాలు చుట్టూరా ఉంటాయి. వాటికి అంగంగా ఉన్న ఆలయాల విమానాలు కావలిస్తే మార్చుకొనవచ్చునని వారు చెప్పారు. అయితే పడకొట్టేశారు, కనుక పడగొట్టవచ్చునా లేదా అనే వాదనతో ప్రసక్తి లేదు. పడగొట్టిన తరువాత ఏమి చేయాలంటే పూర్వం ఏ విధముగా ఉందో, రామదాసు ఏ విధమైన పరిణామాలతో కట్టాడో ఆ విధముగానే కట్టించవలసినదని గవర్నమెంటువారిని ప్రార్థిస్తున్నాను. ఇది మామూలుగా లెజిస్లేచరులో ఎందుకు వచ్చిందని ఎవరైనా అడుగవచ్చు. మన ఆంధ్ర దేశంలో ఉన్న టెంపిల్సు విషయమై కాదు, కాని తెలంగాణాలో ఏదు టెంపిల్సు విషయంలో గవర్నమెంటు వారు స్వయముగా ట్రస్టీలు. కాన్స్టిట్యూషనుమాట ఎలా ఉన్నప్పటికి గవర్నమెంటువారు ట్రస్టీ కాబట్టి పడిపోయిన దేవాలయం ప్రస్తుతం మిగిలిన వాదోపవాదాలతో సంబంధం లేకుండా పునర్నిర్మాణం చేసి తప్పకుండా ఉన్నది ఉన్నట్లుగా

కట్టించవలసినదని కోరుతున్నాను. వారుకూడా ఏమి అంటున్నారంటే మేము మార్చలేదు అన్నారు. మేము వెలుపలి కొలతలు మార్చలేదు. లోపటిది మారుస్తున్నాం అంటున్నారు. వెలుపలి కొలతలు మారకుండా లోపలి కొలతలు ఎలా మారుతాయో తెలియదు. ఇలా మారుస్తాం అన్నారు. గోడ మందం పత్తువ తప్పించి, గోడ బాగా దళసరిగా ఉన్నటువంటి గోడను సన్నంగా చేసి లోపలి విస్తారం చేస్తున్నాం అన్నారు ఇది చాలా పొరపాటైనది దేవాలయం కట్టడం నాలుగు వందల సంవత్సరాలు, వేయి సంవత్సరాలుకోసం కడతారు. ఇదివరకు వెడల్పు తగ్గించకూడదు. ఇది ముఖ్యంగా చెప్పడానికి కారణం ఏమిటంటే ఒక ఉదాహరణ క్రింద మనవి చేశాను. దేశంలో ఆస్తికులు ఉన్నారు, నాస్తికులు ఉన్నారు కాని ఆస్తికుల సంఖ్య హెచ్చు. ఆస్తికత్వం మీదే మన రాజ్యం అంతా ఏర్పాటైనది అందుచేత గవర్నమెంటు ట్రస్టీ కాబట్టి ఈ విషయమై informal conference అయినా పెట్టి ఏమి చేయాలో ఆలోచించాలి. పడగొట్టేశారు. పది కొండు అడుగుల క్రిందికి పోయింది. ఇసుకమీద కట్టారని చెప్పారు. గోదావరి ఆనకట్ట ఇసుకమీదే కట్టి ఉంది. కృష్ణా బ్యారేజి ఇసుకమీదే వుంది. Rock వరకూ ఎప్పుడూ కూడా వెళ్ళం. అందులో "వాలుకేవ పూర్యతాం" ఇసుకతో పూర్తి చేయమన్నారు. సరుమగా foundation రావడం కోసమని చెప్పి విగ్రహం శిలమీద ఉంది. Foundation లో ఉన్న టువంటివి పెద్ద బ్రహ్మాండమైన బండలన్నీ ఉన్నాయి. వాటిని కొట్టదానికే ఇంత కాలం పడుతున్నప్పుడు అది కేవలం ఇసుక కాదు. బండకీ బండకీ మధ్య ఇసుకవేసి పూరించారు, అందుకోసం నేను అనేది ఇప్పుడు తిరిగి కట్టేటప్పుడు సక్రమాణంగా కట్టించడానికి ఏర్పాటు చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను. అయితే ముఖ్యమైన గవర్నమెంటు పరిపాలనా విధానంలో చిన్నభాగం అనుకోండి ధరలు అదుపు విషయం నా కోరిక ప్లానింగ్ ప్లానింగ్ అనేది మామూలుగా ఇతరులకు వదిలిపెట్టి ఆహార ధాన్యాల అభివృద్ధి విషయమై సేద్యం అభివృద్ధి విషయమై సస్యక్షేత్రం అభివృద్ధి, నీటి వనరుల అభివృద్ధి విషయమై ఒక సంవత్సరం రెండు సంవత్సరాల పాటు దృష్టిని కేంద్రీకరించినట్లయితే మనం దేశంలో ఉన్నటువంటి ధాన్యం కొరత సాధించగలం. దానివల్ల ఆహారధాన్యాల ధరలు అన్నీ కూడా తగ్గించుకోగలం అని రెండవది మనవి చేస్తున్నాను. అరాచకత్వం పోవాలంటే మనం యావన్మంది ఇతర పార్టీలను పిలిచి కూర్చుని ఏ విధముగా ఒక నీతి అయిన రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోగలమని ఆలోచించాలి. మనమీద భారం పడింది, ఇదివరకు గాంధి

గారు రక్షిస్తారు, నెహ్రూగారు రక్షిస్తారు అని అనుకున్నాము. కాని వారు లేరు. ఆ బాధ్యత అంతా మన అందరి మీద పడింది. మాపక్షం వారిపక్షం అనేటటు వంటిది లేకుండా యావన్మంది కలిసి ఒక నీతి అయిన పునాదులపైన మన రాజ్యం సుస్థిరం చేయడానికి ఏర్పాట్లు గవర్నమెంటువారు చేయవలసినదని ప్రార్థిస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి, అధ్యక్ష మహాశయా, రెండు రోజుల క్రితం ఉన్నితన్ కమిటీ రిపోర్టు ప్రభుత్వం మాకు అందించడం జరిగింది. గవర్నరు ప్రసంగంలో మాత్రం గ్రామోద్యోగుల వ్యవస్థ గురించి ఒక మాటా లేదు. బహుశా లేకపోవడం కూడా మంచిదే ఏమో. ఎందుకంటే సుప్రీంకోర్టు గ్రామోద్యోగస్థుల వంశపారంపర్య హక్కును రద్దుచేస్తూ ఇచ్చిన తీర్పు అనంతరం ఒక శాశ్వత పద్ధతిని గ్రామోద్యోగుల వ్యవస్థను నిర్మాణం చేయాలని ప్రభుత్వం ప్రత్యేకించి ఒక కమిటీ వేయడం జరిగింది. 1961 లో వేసినటువంటి ఈ కమిటీ రిపోర్టు ఈ మధ్య మాకు అందించడం జరిగింది. దీనిమీద ప్రభుత్వం తాలూకు నిర్ణయం యింతవరకు తీసుకోలేదు. ఏమయినప్పటికీ ఇందులో ఉన్న అంశాలు పరిశీలించితే చాల ఘోరమైన అంశాలున్నాయని విశదం అవుతుంది. ప్రస్తుతం ఆంధ్ర తెలంగాణా ప్రాంతం రెండింటినీ కలిపి గ్రామోద్యోగులు మొత్తం సుమారు 50 వేల మంది పనిచేస్తుంటే వారు ఇచ్చిన సిఫార్సుల అనంతరం అది అమలు జరిగితే 15 వేల మంది పని చేయడం జరుగుతుంది. 35 వేల మందికి ఉద్యోగం పోతుంది, అదే రకంగా village servants విషయం చూస్తే ఏడువేల మందికి ఉన్న ఉద్యోగం పోవడం జరుగుతుంది. గ్రామోద్యోగుల వ్యవస్థను సంస్కరిస్తామనే ఉద్దేశంతో శాశ్వతమైన పద్ధతులలో వారికి కావలసిన ప్రయోజనాలను కల్పించాలని కోరుతున్నాము. కాని ఈ రోజున కమిటీ ఇంత ఘోరమైన నిర్ణయం చేయడం జరిగింది. అంతే కాదు. కమిటీవారు ప్రత్యేకించి కొన్ని అర్హతలను (qualifications) నిర్ణయం చేయడం జరిగింది. స్కూలు ఫైనలువరకు అర్హత ఉండాలని నిర్ణయం చేశారు. ఆ రకమైన అర్హత ఉన్నవారు కూడా ప్రస్తుతం విలేజి ఆఫీసర్స్‌గా ఉన్నవారు కూడా అప్లికేషన్లు పెట్టుకొనడము, సెలెక్టు చేయడమా మానడమా అనేది పునరాలోచన చేయడం జరిగింది. ఉద్యోగం పోతున్న 35 వేల మంది కాక ఉన్న 15 వేల మంది కూడా స్థిమితమైన పరిస్థితి అనుకొనడానికి కావలసిన సావకాశం లేదు. వారుకూడా ప్రత్యేకించి సెక్యూరిటీ చెల్లించాలి. అప్పుడు మాత్రమే వారిగురించి ఆలోచించాలని ఇందులో ఉంది. అందుచేత ఈ రకమైన సూచనలు

చేస్తున్న కమిటీ రిపోర్టు ప్రభుత్వం అమలు చేయకుండా ఇంతవరకు ఉండడం ఎంతైనా మంచి విషయం, అమలు చేయకపోవడం మాత్రమే కాదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు పూర్తిగా అనుగుణంగా లేనికారణంగా ఈ కాలంలోనే ఒకటి అమలు చేయవలసిన అవసరం లేదని. చేసేటట్లయితే గ్రామోద్యోగులకు తీరని నష్టం కలుగుతుందని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. ఈ మధ్య మదరాసులో ఒక నిర్ణయం తీసుకున్నారు, ప్రస్తుతం ఉన్నటువంటి గ్రామోద్యోగులను retrench చేయడం జరుగలేదు. వారు యధావిధిగా పని చేసుకోవడం జరిగింది. ఏ జీతాలను అధికంగా పెంచడం ఆ ప్రభుత్వం చేయలేదు. అదే రకంగా ప్రస్తుతం ఉన్న మొత్తం సిబ్బందిని శాశ్వత పద్ధతిని ఉద్యోగం చేసుకునే సావకాశం కల్పిస్తే జీతం పెంచకపోయినా ఫరవాలేదు. చూసుకుందాం. పిలువవచ్చును. రిట్రెంచిమెంటు మాత్రం లేనటువంటి స్థితిలో ఒక నిర్ణయానికి రావాలని ముందుగా సూచిస్తున్నాను. గవర్నరు ప్రసంగంలో పరిశ్రమలను గురించి పేర్కొనలేదు. పారిశ్రామికాభివృద్ధిని ఆశిస్తున్న తరుణంలో దానిగురించి హెచ్చుగా చెప్పినట్లయితే బాగుంటుందనిపించింది. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషనుకు చైర్మనుగా వున్న పెద్దలు పత్రికలో ప్రకటన చేస్తూ కొత్త ప్రాజెక్టులు వస్తున్నాయని వారు పేర్కొనడం జరిగింది. Pig Iron plant 3, 4 కోట్లతో నిర్మించడానికి పూనుకున్నామని ప్రకటించడం జరిగింది. మూడుకోట్లతో గ్లాసుఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నాం అని దానికి కూడా క్లియరెన్సు సర్టిఫికేటు వస్తుందని చెప్పారు. ఇంత పెద్ద ప్రాజెక్టులు రాష్ట్రంలో ఏర్పాటు చేయుటానికి ప్రయత్నం జరుగుతున్నటువంటి ఈ సందర్భంలో గవర్నరు ప్రసంగంలో వాటిని గురించి పేర్కొని ఉంటే ఎంతయినా బాగుంటుందని నాకు అనిపించింది.

ముందుగా మాట్లాడుతూ విశ్వనాధంగారు చెప్పినట్లు మన అందరి దృష్టిని ఆకర్షించిన ముఖ్య విషయము ఒకటి వుంది. అది steel plant. విశాఖపట్టణములో పెట్టాలని చాలా కాలమునుంచి ప్రయత్నము జరుగుతోంది. కాని ఈ మధ్య పత్రికలలో చూసిన వార్తనుబట్టి అది మనకు వచ్చే అవకాశము లేదని, మన ఆశ అడియాస అయ్యే పరిస్థితి వుందని ఆందోళన కలుగుతున్నది. అందువల్ల ఈ steel plant విశాఖ పట్టణములో ఏర్పాటు చేయుటానికి ప్రత్యేకముగా కృషి చేయవలసినది అని మనవి చేస్తున్నాను. Public sector లో చూసుకొన్నపుడు 1, 2 ప్రణాళికా కాలములో కేంద్ర ప్రభుత్వము outlay 2500 కోట్లు అయితే మన రాష్ట్రములో 40 కోట్లు ఖర్చు పెట్టడము జరిగింది. ఇది చాల తక్కువ.

3వ ప్రణాళికలో industrial projects పైన 1260 కోట్లు వెచ్చిస్తే మన రాష్ట్రములో 48 కోట్లు ఖర్చుచేసే దానికి నిర్ణయము చేయబడింది. ఇది చాల తక్కువే. అందువల్ల రీజినల్ ఇంబాలన్స్ పోవాలనే ఉద్దేశ్యముతో ఈ steel plant మనకు రావడానికి తీవ్రమైన కృషి చేయాలని కోరుతున్నాను.

కాందిశీకులగురించి ప్రత్యేకముగా గవర్నరుగారి ప్రసంగములో పేర్కొనడం జరిగింది. వారి rehabilitation గురించి ఆలోచించడము మంచిదే కాని దానితో పాటు goldsmiths rehabilitation కొరకు చేస్తున్న ప్రయత్నాలను గురించి కూడ పేర్కొనివున్నట్లయితే బాగా వుండేదని అనిపించినది. కేంద్రప్రభుత్వము నుంచి మనము సంపాదించిన 20 లక్షల రుణములోను 6 లక్షలు మిగిలివున్నదని. దానితో 5 industrial schemes ని ఏర్పాటు చేస్తున్నట్లు విజయనగరంలో ఒక స్కీము వుంది అని బడ్జెటు ప్రసంగములో చెప్పడము జరిగింది. మాసాలు గడుస్తున్నది. కార్యరూపము దాల్చలేదు. ఈ స్కీమును withdraw చేసు కొన్నట్లు తెలుస్తున్నది. కాందిశీకుల rehabilitation గురించి ఆలోచిస్తున్న రోజులలో Goldsmiths rehabilitation కొరకు వున్న స్కీమును withdraw చేస్తే నిజముగా ఆందోళనకరమైన పరిస్థితి అవుతుంది. కాబట్టి దీనినిగురించి ప్రభుత్వము అశ్రద్ధ చేయః ద్దుఅని, ఇదివరకు తలపెట్టిన industrial projectsని అమలుచేయాలని ఈ సందర్భములో కోరుతున్నాను. ఇర్రిగేషన్ ప్రాజక్టులకు సంబంధించి ఆలోచించినపుడు పెద్దపెద్ద ప్రాజక్టులను చేపట్టినతరువాత వాటి ఫలితాలు కొద్దికాలములో రావు. మనము పెట్టిన మొత్తము ఖర్చురూపములో కన్పిస్తుందికాని ప్రయోజనము అందుబాటులో లేకుండావుంది. నాగార్జునసాగర్ ప్రాజక్టుపైన రాష్ట్రముతాలూకు హెచ్చుఆదాయాన్ని వినియోగము చేయడము జరుగుతున్నది. కేంద్రము ఈ ప్రాజక్టును తీసుకొంటే బాగుంటుందని పదేపదే కోరుతున్నాము. ఈ మధ్య పత్రికలలో పడ్డ వార్తఒకటి వుంది. ఆహార ఉత్పత్తి ఎక్కువగా సాధించవలసిన అవసరము వుందికాబట్టి తొందరగా పూర్తిచేయగలిగిన ఇర్రిగేషన్ ప్రాజక్టులు ఏమైనా వున్నట్లయితే కేంద్రప్రభుత్వము నూటికి 50వంతులు ఖర్చు భరిస్తుందని పత్రికలలో వార్త వచ్చింది. దీనినిగురించి ఏమైనా ప్రయత్నము చేయబడినదని అనుకొంటున్నాము. ఈ విధముగా జరిగితే సుమారు 5 కోట్లు మిగిలేదానికి అవకాశమువుంది. శ్రీశైలంప్రాజెక్టు గురించికూడ ఈమధ్య పత్రిక లలో వచ్చింది. అంతర్జాతీయ సంస్థను మొత్తముఖర్చు అంతా భరించవలసినదిగా కోరినట్లు అక్కడనుంచి ముగ్గురు ఇంజనీర్లు వచ్చి పరిశీలనచేసినట్లు, ఖర్చు అంతా

వారేభరిస్తూ ఈ ప్రాజక్టు నిర్మాణము జరిగే సావకాశమువున్నట్లు పత్రికలలో వచ్చింది. నాగార్జునసాగర్ గురించి, శ్రీశైలం ప్రాజక్టు విషయములో ఆర్థిక సహాయమునుగురించి సమాలోచనలు జరుగుతున్నపుడు వాటినిగురించి విచారి-ంచ్చు కుతూహలముగావుంది. ఏమైనప్పటికి ఇటువంటి ఇరిగేషన్ ప్రాజక్టులకు హెచ్చుమొత్తాలను సంపాదించి పూర్తిచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాము.

Food production గురించి అనేకమంది చెప్పారు. హెచ్చుగా చెప్పవలసిన అవసరములేదు. కాని ఒకమాట చెప్పకతప్పదు. రాష్ట్రప్రభుత్వము ఒక ప్రత్యేక పథకాన్ని ఏర్పాటుచేసినట్లు ఈ మధ్య పత్రికలలో చూశాము. 5 వేల జనాభాదాటిన ప్రతిగ్రామములోను ఆహారదినుసులు సప్లయిచేయడానికి ప్రత్యేక పథకమును వేయడం జరిగినదని పత్రికలలో వచ్చినది. దీనికి కావలసిన సహాయము కేంద్రము చేయాలని కోరటం, దానికి ఎదురుచూస్తున్నట్లు పత్రికలలో వుంది. కాని గవర్నరుగారి ప్రసంగములో అది పేర్కొనివుండలేదు. ఈ పథకముయొక్క రూపము ఏమి, కేంద్రము ఏమిసహాయము చేస్తుంది. అది అమలుజరుగుతుందా అనే వివరము మాకు తెలియజేస్తే ఎంతైన బాగుంటుంది. ఎందుకంటే ఏప్రిల్ మాసములో సదరన్ స్టేటు ఆఫిషియల్స్ సమావేశము జరిగినపుడు కేంద్రంనుంచివచ్చిన food secretary ప్రత్యేకమైనపథకము వేసుకోమని చెప్పారు. సగముఖర్చు వారు భరిస్తామని చెప్పినట్లుకూడ తెలుస్తున్నది. ఈ విధముగా వున్నపుడు ఆహారసమస్య విశ్వరూపము హెచ్చుగా చెప్పవలసిన పనిలేదు. ఎప్పుడో సంవత్సరాంతానవున్న ఇబ్బందిమాత్రమే కాదు Harvest season నుంచి ధరలుపెరుగుతున్న దుస్థితి అందరు చూస్తున్నదే. గమనిస్తున్నదే. ఎక్కడో లోటుప్రాంతాలలో ధరలు పెరగడముకాదు. ఎక్కువగా పంటపండిన ప్రాంతాలలోకూడ ధరలుపెరిగినస్థితి అందరికితెలిసినదే. Fair Price Shopsను పెంచాలని కోరుతూవుండగా వున్న fair price shops off t ke తక్కువగా వుందని అగ్రికల్చర్ మినిష్టరుగారు ప్రకటించడము జరిగింది. ఇది విచిత్రమైన పరిస్థితి. Consumers' stores పెట్టినట్లయితే ధరలను అదుపులోపెట్టడానికి సాధ్యమవుతుందని అన్నారు. కాని వాటికి సరియైన, సరసమైన ధరలకు సరుకు దొరకని కారణముగా అధరలే Consumers' storesని అదుపులో పెడుతున్నది. అధికముగా పంట పండినప్పటికి మార్కెటులోకి వచ్చిన దిగుమతి తగ్గుతోంది. ఇది ఒక విచిత్రమైన పరిస్థితి. అలాంటి పరిస్థితులున్నపుడు, National policy evolve అవుతున్నపుడు కొన్ని ముఖ్యవిషయాలపై ప్రకటనచేయవలసిన అవసరం

వుంది. స్టేటు ట్రేడింగుమీద ప్రభుత్వముతాలూకు నిర్ణయము ఏమిటి; ఎప్పుడు అమలుజరుగుతుంది అనేది మనవిచేయాలి. గరిష్ట ధరలను నిర్ణయించినప్పటికి అవి అమలుజరగడములేదు. ఆ ధరలకు మార్కెటులో సరుకు దొరకడంలేదు. దొరికేదానికి ప్రభుత్వము ప్రత్యేకచర్యలు తీసుకోవాలి ఇది ఇలావుండగా దీర్ఘకాల ప్రణాళికలను వేసుకోవాలి పంట పెంచాలి ఆంధ్రరాష్ట్రము ప్రత్యేకించి వ్యవసాయరాష్ట్రముగా తీసుకొంటున్నప్పుడు గత 10 సంవత్సరాల లోను నూటికి 29.02 వంతుల పంట పెరిగినమాట నిజమే. కాని Per acre production చూచినట్లయితే చాల తక్కువగా వుందని తేలుతోంది. ఇదివరకు పెరిగినమాట నిజము కావచ్చుకాని తక్కినరాష్ట్రాలతో పోల్చిచూచినపుడు తక్కువగా వుంటుంది. మనరాష్ట్రములో ఎకరానికి 1185 పౌన్లు పండినట్లయితే కేరళలో 1207 పౌన్లు. మద్రాసులో 1351 పౌన్లు. రాజస్థాన్‌లో 1212 పౌన్లు పండిస్తున్నట్లు అంచనా. Value of output per acre చూసుకొన్నట్లయితే అదికూడ మనరాష్ట్రములో తక్కువగావున్నట్లు తేలుతోంది.

ఆంధ్రరాష్ట్రములో 1960—61లో 156.65 అంచనావుంటే, కేరళలో 445 వుంది, అస్సామ్‌లో 347 వుంది, వెస్టుబెంగాలులో 313 వుంది. ఈ రకముగా తక్కినప్రాంతాలలో value of output చాల హెచ్చుగావున్నపుడు మనకు తక్కువగావున్న స్థితివుంది, అందుచేత వ్యవసాయరంగములో మనము సాధించవలసిన ఫలితాలు ఏరూపములోవుండాలి, ఏ స్థాయిలో వుండాలనే దాన్ని గురించి మనవిచేశాను ప్రణాళికకు సంబంధించిన మేరకు ప్రతిసంవత్సరము మనముచేస్తున్న ఖర్చుగురించి చెప్పడంజరుగుతోంది. Evaluation Committee గురించి చెప్పడం జరుగుతోంది, ఇంతటితో సరిపోదు. ఇంతకన్న ముఖ్యవిషయాలను దృష్టిలోపెట్టుకోవాలని, ఒకమాటమాత్రము దీనిలో మనవిచేయక తప్పదు.

ప్రతిసంవత్సరము national income పెరిగినమాట నిజమేకావచ్చు. National income నూటికి 40 వంతులు పెరిగేటట్లయితే జాతి మొత్తముమీద State income మాత్రం 38 శాతము పెరిగింది, ఎంత వెనుకపడివున్నామో తెలుస్తున్నది. All India average per capita income చూసుకొన్నపుడు 1950—51 లో మనము all India average కన్న రు. 28/- లు తక్కువగా వున్నట్లయితే 1960—61 లో 24 రూ॥లకు తక్కువగాఉంది. 1965—66 లో 40 రూపాయల వరకు తక్కువ వుండవచ్చునని తేలుతోంది. ఇది చాల తీవ్ర

మైన పరిస్థితిఅని మనవిచేస్తున్నాను. Per capita income. ఇది ఒక పరిశ్రమకి సూత్రముకాదు. దీనితోపాటు ప్రజాళిక ధనం ఖర్చుపెట్టడంవల్ల వచ్చేఫలితము ప్రతిఒక్కరికీ అందుబాటులో వుండేటట్లు చూచుకోవలసిన అవసరమువుంది.

మహలానోబిస్ కమిటీ రిపోర్టు అంశాలను అన్ని పేర్కొనడము కాదుకాని మనరాష్ట్రములో Bureau of Statistics and Economics వారు Conduct చేసిన survey వల్ల తెలినవిషయము ఏమంటే నూటికి 47 వంతులమంది ఖర్చు రోజుకి అర్ధరూపాయకన్న తక్కువ అని పేర్కొన్నారు. అర్ధరూపాయకన్న తక్కువఖర్చువున్న పరిస్థితులలో ప్రజాళికల ప్రయోజనం ప్రతిఒక్కరికి అందుబాటులో లేదని తెలుస్తున్నపుడు దానినిగురించి తీవ్రమైన చర్యలు తీసుకోవలసిన అవసరంవుందని చెబుతూ శలవుతీసుకొంటున్నాను.

శ్రీ వై. పెద్దయ్య (దేవరకొండ): అధ్యక్షా, గవర్నరుగారు దేశంలో వున్న అనేక సమస్యలను మనముందు చెప్పారు. జవహర్‌లాల్ నెహ్రూగారి గురించి మొట్టమొదట చెప్పారు. పంచాయితీ ఎన్నికలు వారంరోజులున్నాయనగా నెహ్రూగారు మరణించారు. నెహ్రూగారు మరణించినందువల్ల పంచాయితీ ఎన్నికలు వాయిదాపడతాయని దేశంలో అంతా అనుకొన్నారు. అయినా పంచాయితీ ఎన్నికలు జరగటం, ఎన్నికల సమయంలో ఘోరమైన అరాచకచేష్టలు జరగటం, గవర్నమెంటుపై అనేక విమర్శలు రావటం జరిగింది. ఎన్నికలలో జరిగిన అన్యాయం చెప్పాలంటే చాలావున్నాయి. దేవరకొండలో పంచాయితీ ఎన్నికలలో జరిగినవిషయము మనవిచేస్తాను. నర్కిపెల్లి అనేగ్రామంలో వెంకట స్వామి అనే ఎన్నికలఅధికారివున్నాడు. ఆయన నామినేషన్స్ వేసేసమయంలో కొన్నిటిని రద్దుచేశారు. 4 గంటలలోపల నామినేషన్స్ తీసుకొంటామని చెప్పి 4-10 ని. వస్తే త్రోసివేశాడు. మేము డిప్యూటీసాబ్ దగ్గరకువెళ్ళి మంజూరు చేయించుకోవటంజరిగింది. అట్లా జరిగినప్పటికి ఎన్నికలఆఫీసరు యింకా చాలా అన్యాయాలు చేశాడు. టాస్‌వేయటంలో ప్రతిపక్షాలకు అన్యాయంచేశాడు. బోవనపల్లి అనే గ్రామంలో హరిజనుడు సర్‌పంచ్ అయ్యే అవకాశంవుంది. అక్కడ 5 మంది హరిజనమెంబర్స్ వున్నారు. అయినా భూస్వాములకు, వతందార్లకు అవకాశం కల్పించబడింది. ఆ గ్రామంలో పోలీస్‌పటేల్ అయినే, మాలీపటేల్ అయినే, పోస్ట్‌మాన్ అయినే, అక్కడ హరిజనుడు సర్‌పంచ్ కావటానికి అవకాశంఉంటే అతన్ని ఇంట్లోపెట్టి, తాళంవేసి దెబ్బలుకొట్టి, బూతులుతిట్టి,

ఆ భూస్వామి సర్పంచ్ కావటం జరిగింది. ఇటువంటి అన్యాయాలుజరుగుతుంటే ఇది డెమోక్రెసియా, హరిజనుల ఉద్ధరణ జరిగేదేనా అని అడుగుతున్నాను. సర్పంచ్ ఎన్నిక direct పద్ధతిలో జరగాలని మనవిచేస్తున్నాను.

ఇక, చిన్న నీటివసరులకు కొన్నికోట్లు కేటాయించినా పనులుజరగటంలేదు మా గ్రామంలో మేడలమ్మ చెఱువువుంది. అది గండిపడింది. ప్రతిసంవత్సరం ఎస్టిమేషన్స్ అయ్యాయని చెబుతారు కాని పనిమాత్రం చేయరు. ఆ గండిపూడిస్తే కొన్ని వేలఎకరాలు సాగులోనికివస్తాయి. అక్కడే బావనపల్లి అనే ఆనకట్ట వుంది. గతసంవత్సరం డెప్యూటీ-కలెక్టర్ వచ్చి చూశాడు. ఎస్టిమేషన్ అయి మంజూరు అయినది. ఆ ఆనకట్ట కడితే 2 వేల ఎకరాలు సాగులోనికి వస్తాయి. అది వెంటనే చేయించాలని కోరుతున్నాను. దేశంలో ఈమధ్య అదనపుశిస్తుగురించి బంజరుభూములగురించి పెద్దఎత్తున సత్యాగ్రహం జరిగింది ఆ సందర్భంలో అనేకమందిని అరెస్టుచేయటం జరిగింది. గవర్నమెంటు ఏవో కొన్ని కన్సెషన్స్ ఇస్తామనిచెప్పి సత్యాగ్రహం ఆపించింది కాని ఇంతవరకు ఏమీ చేయలేదు.

ఇక, గ్రామోద్యోగుల విషయం - ముఖ్యంగా తెలంగాణాలోనివారివిషయం చూస్తే వారికి ఎలాంటిసదుపాయాలు కల్గించలేదు. వారు అంతా యూనియన్గా ఏర్పడి వస్త్రాలు దఖలుచేసినప్పుడు బి. శ్రీరామమూర్తిగారి నాయకత్వంక్రింద రెవెన్యూమినిష్టరుగారిని కలిస్తే వారు ఇప్పుడు దేశంలో సత్యాగ్రహం నడుస్తున్నది. మీరు వారిని రెచ్చగొడతారా అని ఏవో చెప్పి తాత్కాలికంగా వాళ్ళ నోరుమూయించారు. వారికి పని ఎక్కువయింది, తిరుగుడు ఎక్కువఅయింది. వారిని సుఖంగా బ్రతికేటట్లు చేయాలని కోరతున్నాను. హరిజన వెల్ఫేర్కు నూతనంగా మంత్రి ఏర్పడినట్లుగా ఒక్కఅధికారినే ఆ శాఖకు ఏర్పాటుచేయాలి. తహసిల్దారుదగ్గరకు, డెప్యూటీకలెక్టర్వద్దకు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వద్దకు, జిల్లాకలెక్టర్ వద్దకు పోవాలంటే పైరవి చేసుకోలేక బాధపడుతున్నారు. కనుక వీరివిషయాలు చూడటానికి ప్రత్యేకంగా ఒక ఆఫీసరునువేసి వారి ఇండ్ల స్థలాల సమస్యను, ఇతరసమస్యలను పరిష్కరింపచేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

Sri R. Dasaratharama Reddy (Kovur): Mr. Speaker, Sir, I support the Motion of Thanks to the Governor

which is under discussion. I also take this opportunity to say a few words about our beloved Prime Minister. The passing away of our Prime Minister is a national calamity by virtue of the enormous sacrifices he has made in the cause of freedom of this country. Soon after independence, he became the Prime Minister in his own right Not only was that election uncontested but also unquestioned. He strove hard to raise the prestige of our country amongst the world nations and a little advancement made in the several spheres of agriculture or industry were all due to his foresight and his perseverance and the attempts he made to achieve these things It can also be said that in the annals of this country it is unknown that many kings, Prime Ministers and several high personages of several countries from all parts of the world rushed to Delhi soon after his death and paid homage to him and participated in the cremation. Such a great soul we have lost. I pay my homage to him.

Next I wish to speak a few things about the panchayat elections. In regard to these elections, immediately the election programme has been announced, in several villages where there have been contests, the leaders of several factions have tried to enrol a number of voters. The voters' lists of these panchyats are to be copied from the lists that are to be prepared for the State Assemblies. Large number of enrolments have been made. Although there is a duty cast upon the officers to make due enquiries and to dispose them of in a quasi-judicial manner, the officers who have been entrusted with this duty were not able to cope up with the large applications that have been received by them. Visits to the villages though provided have not been real and in many cases these applications have been disposed of on the last day without

providing opportunity for presons to have their names included after rectifying the mistakes that have been committed. The disposal has not in many cases been just; sometimes it has been arbitrary and in many cases biassed and I would suggest that such abuses should not be repeated on the eve of the elections to the municipalities. The municipal elections are likely to come off in another six months and I am sure that prospective contesting candidates would try to improve the electoral rolls of their constituencies and large number of persons who are not actually residents of the places would find a place in the electoral rolls to the detriment of many others. This is a great abuse that is going on for some time and I suggest that the Government should take corrective steps to see that it is completely arrested.

With regard to the panchayats, the Act provides that the existing members shall continue in office till 1-7-1964 and it is further clearly provided that such of those persons who are in office would not be competent to contest for elections for the coming term before that date. That is clearly provided in Section 19. Section 19(g) sets out the disqulaification thus: if on the date he files a nomination he is continuing in office, he is disqualified from being a candidate. But this salutory provision has been ignored by the executive by fixing the dates for the election of the panchayats much in advance.

Mr. Deputy Speaker in chair:

The entire scheme of the Act is that these elections should take place only ofter 1-7-1964 but the Executive has been anxious to conduct all these elections and to see that these members also elect their Presidents and these people come into office on 1-7-1964. No such provision has been made in the Act,

but in violation of the provisions of the Act and ignoring those provisions, the Executive has so arranged the programme that if it is really to be understood strictly according to law, my submission is several of those members who have been functioning as members of the panchayats till 1-7-1964 would get disqualified from even being candidates for election for the new term. But of course it has not been anywhere enforced. Whatever that be, these things have been set right by the Ordinance and also by the Act that is now introduced in this H use.

As far as corrupt practices are concerned, mention has been made by several members that money and drink played a free part in most of these elections and therefore it has to be seen that these abuses - corrupt practices - are put an end to at a very early date.

It is now stated in the Governor's Address that the Bureau of Economics has been entrusted with the evaluation of the plan schemes and study of the development that has been made during the past few years. It is necessary that this department should be sufficiently strengthened so that the statistics may be made available at an early date As far as the statistics made available by the departments are concerned, they are not correct as has been stated on a number of occasions in this House. Therefore, a correct evaluation can be got only if the matter is entrusted to an impersonal body like the Bureau of Economics & Statistics which is not directly connected with any department of the Government. I, therefore, suggest that these reports should be made available at an early date and if necessary the department should be strengthened sufficiently and the reports also should be made uptodate from time to time.

Recently, the Andhra Pradesh Government have prescribed an integrated syllabus for text-books for classes 3, and 5, but I learn reliably that so far the text-books have not been selected and the text-books that have been submitted for scrutiny have not been accepted with the result that the students are not yet provided with text-books. Therefore, it is necessry that the Government should take early steps to see that the selection is properly made and the books are provided to the students at a very early date.

With regard to the prices, I would submit that the Central Government is trying to take steps to see that the prices go down, at any rate, they don't shoot up higher but before that is done it is also necessary that some attention is paid to the State Government Servants who are being put to great difficulty on account of the dearness allowance that is being paid to them being very meagre as compared to the allowances that are being paid to the Government servants in Central Service It is absolutely necessary that the gap in the allowance should be reduced considerably so that these people may not suffer in future.

In regard to the panchayats, it has been noted with gratification that there has been uncontested elections in about 40% of the panchayats No doubt, it is an important feature, but at the same time, I wish to bring to the notice of the Government that in several of these places where there are no contests, there is a likelihood of gross abuse of power and misappropriation of funds. There are several cases where large funds have been misappropriated and in certain cases where the accounts have been freezed but at the same time no adequate follow-up action has been taken with the result that even those persons who have been responsible for misappropriation have taken part again in the fresh elections and even re-elected.

With these few words, I thank you, sir for having given me this opportunity and resume my seat.

శ్రీ ఎమ్. పిచ్చయ్య: అధ్యక్ష మహాశయా, మనకు పంచాయతీ ఎన్నికలు జరిగిపోయాయి. ఈ పంచాయతీ ఎన్నికలలో అవలంబించినటువంటి పద్ధతులను గవర్నరుగారియొక్క ప్రసంగంలో పేర్కొనకపోవడం చాలా విచారకరమైనటువంటి విషయం. ముఖ్యంగా పంచాయతీ ఎన్నికలలోను, సమితి ఎన్నికలలోను వేలు లక్షలకొలది డబ్బు ఓటర్లను కొనడానికి వినియోగించడం జరిగింది. అలాగే సమితి ఎన్నికల సందర్భంలో పంచాయతీబోర్డు అధ్యక్షులను కూడ వేకు వేల రూపాయలు పెట్టికొని వాళ్ళందరిని కాంపులో పెట్టేసి ఆ ఎన్నిక రోజున మాత్రమే తీసుకొచ్చి ఓటు చేయించుకోవడం జరిగింది. మరి ఇలాంటి పరిస్థితులు దేశంలో కనబడినట్లయితే ఈ నాడు మనం ఏ ప్రజాస్వామికాన్ని గురించి లేకపోతే ఏ శ్రేయోరాజ్యాన్ని గురించి కలలు కంటున్నామో అటువంటి పరిస్థితులను దేశంలో మనం నిలబెట్టడానికి ఈ డబ్బు, సారా, అలాగే పెర్స్యూసింగ్ మెథడ్స్ అన్నీకూడ ఓటర్సుమీద ప్రయోగించేసి, అలాంటి ప్రాక్టీస్ ముఖ్యంగా వీటన్నిటిని రూలింగ్ పార్టీగా ఉన్నటువంటి కాంగ్రెస్ ఈ పాపంలో ఎక్కువ భాగానికి కారకులుగా ఉండి మరి పదవులలో ఉన్నటువంటివారు ఈ ప్రాక్టీసెస్‌ను కనుక కొనసాగించినట్లయితే భవిష్యత్తులో మనయొక్క ప్రజాస్వామికం చాల ప్రమాదభరితమైన పరిస్థితులలో పడటానికి వీలున్నది. ఈ విషయాన్ని గురించి కూడ వివరంగా ఆలోచించడానికి అవసరం ఉన్నది. ఇప్పుడు ఎక్కడైతే కోర్టులకు వెళ్ళి స్టే తెచ్చారో పంచాయతీ ఎన్నికలు ఆగిపోయాయో అక్కడ ఈ సమితి ఎన్నికల సందర్భంలో ఆ గ్రామాలకు సంబంధించినటువంటి ప్రతినిధులను నిర్ణయించే హక్కు కలెక్టరుగారికి ఇవ్వడం జరిగింది. మరికొన్ని జిల్లాలలో పాత మాజీ పంచాయతీ అధ్యక్షులనే నామినేట్ చేయటం జరిగింది. మరికొన్ని సందర్భాలలో ప్రత్యేకంగా ఒక గ్రూపును ఒక ముఠాను అధికారంలోకి తీసుకొని రావడానికి పూనుకొని నామినేట్ చేయడం జరిగింది. తమకు ఒక ఉదాహరణ చెబుతాను. విశాఖపట్నం జిల్లాలో పరిసీపట్నం అనే ఒక మేజరు పంచాయతీ ఉన్నది. ఆ పంచాయతీలో అక్కడ ప్రెసిడెంట్ ఎమ్.ఎల్.గా ఉన్నారు. వారే వారితోబాటు వ్యాయామంగా ఒక 10, 12 సంవత్సరాలుగా అన్‌కంటెస్టెడ్‌గా వస్తున్నటువంటి ఉపాధ్యక్షులున్నారు. వారిని కూడ ఇగ్నోర్ చేసి అక్కడ జిల్లాపరిషత్తులో కలెక్టరుగారికి ఇంటరెస్టు ఉన్నటువంటి మనిషిని. అపోజి

షన్‌లో ఉన్నటువంటి ఒకే ఒక్క మనిషిని జిల్లా పరిషత్తుకు ఓటింగ్ చేయడానికి కావలసినటువంటి హక్కును ఇస్తూ నామినేట్ చేయడం జరిగింది. ఇంకా అనేక ఉదాహరణలు ఈ సందర్భంలో పేర్కొనవచ్చు.

నా నియోజక వర్గంలో చిన్నదొబ్బగల్ అనే గ్రామం ఉన్నది. అక్కడ శ్రీకాకుళం జిల్లాలో judge పని చేస్తున్నటువంటి ఒక అనామి సెలవులు గడప డానికి ఆ గ్రామానికి వచ్చి అక్కడ పంచాయతీ ఎన్నికలలో ప్రత్యక్షంగా జోక్యము చేసుకున్నారు. వారి ఇంటిలోనే వోటర్లకు డబ్బు పంచిపెట్టడం, కమ్యూనిస్టులు గెలిచినప్పటికీ కూడా ఆ పంచాయతీలను రద్దు చేస్తామని వారు ప్రచారం చేయడం, 1, 2 కూలీలు చేయడానికి కూడా order ఉన్నది, మీరు పొరపాటున ఎవరైనా సరే నామాట ఖాతరు చేయకపోతే, నా అధికారాన్ని కూడా వినియోగించవలసి వస్తుందని, ఆ వోటర్లను బెదరించేటటువంటి నీచమైనటువంటి స్థితికి దిగజారిపోవడం, ఉన్నత పదవులలో, న్యాయాన్ని రక్షించడానికి ఉద్దేశింపబడినటువంటి వ్యక్తులే ఇంత lowest పరిస్థితికి దిగజారిపోవడం చాలా విచారకరం. అలాగే, అధ్యక్ష మహాశయా, ఇప్పుడు ఈ సమితులలో, పంచాయతీ లలో కూడా మనము ఒకటి పరిశీలించాలి. మన దాస్ కమిషన్ కెయిరాన్ ముఠా పంజాబులో ధనార్జనకు ఏ రకంగా పూనుకొన్నదో, అలాగే జిల్లా పరిషత్తులలో సమితులలో కూడా, ఆ అధికారములలో ఉన్నటువంటివారి బంధువులు, చుట్టాలు వాళ్ళంతా contracts ద్వారా ఈ Co-operative Societies లో వచ్చినటు వంటి ఎరువులు అన్నీ కూడా blackmarket లో అమ్ముకొని ధనార్జనకు పూను కున్నారు ఇటువంటి Semi-Kairan ముఠాలు ఈ జిల్లా సమితులలో ఉన్నాయి. వాటినికూడా check చేయడానికి పూనుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది అని ఈ సందర్భంలో చెప్పదలచుకొన్నాను. రెండవది గ్రామీణ ప్రాంతా లలో 40 percent, 50 percent గా ఉన్నటువంటి వ్యవసాయ కూలీలకు వాళ్ళందరికి సెంటు, కుంటా లేనటువంటివారికి బస్తా 30, 35 రూపాయలు ధాన్యం అమ్ముతున్నటువంటి ఈ రోజులలో సంవత్సరానికి 3, 4 నెలలకు మించి పని ఉండదు. మిగతా 7, 8 మాసాలు మిగతా చోట్లకు వలస వెళ్ళి జీవనము చేయవలసి వస్తుంది. లేక అర్ధ ఆకలితోనో వస్తులతోనో ఉండవలసి వస్తుంది. నూటికి 40, 50 మందిగా ఉన్నటువంటి వ్యవసాయ కూలీలకు పని దినాలు ఈ రకంగా ఉంటే, మరి విపరీతంగా ధరలు పెరిగిపోయి, జీవితావసర వస్తువుల ధరలన్నీ చుక్కలంటుకున్నటువంటి పరిస్థితులలో జీవిస్తున్నారు. ఎంత దుర్భరమైన

జీవితాన్ని గడుపుతున్నారో తమరు ఆలోచించాలని కోరుతున్నాను. మరి వీరియొక్క జీవన దుస్థితిని మెరుగుపరచడానికి కనీసం తిండిగింజలైనా చౌక డిపోల ద్వారా supply చేయడానికి ఏ రకమైన ప్రయత్నము ఈ రోజువరకు కూడా లేదు. అనేక మంది వ్యవసాయ కార్మికులు సంవత్సరంలో అనేక రోజులు, అనేకపూటలు తిండిలేక కాలం గడుపుతున్నటువంటి దుస్థితికూడా ఉన్నది. మరి ఈ దైన్య పరిస్థితిని మెరుగుపరచడానికి మేము ప్రతిపక్షం తరఫున అనేక సూచనలు చేస్తున్నాము. దేశంలో సారవంతమైన బంజరు భూములన్నీ కూడా కుటుంబానికి 1, 2 ఎకరాలు పంచి పెట్టినట్లయితే, సంవత్సరంలో 6, 7 నెలలు కూలి దొరకనటువంటి వ్యవసాయ కార్మికులకు, 1, 2 ఎకరాలలో ఒక పది బస్తాలు పండితే కొన్ని నెలలు అదనంగా ఆహారధాన్యాలు సమకూర్చుకోడానికి అవకాశం ఉన్నది. కనుక బంజర్లు పంచాలని మేము అడుగుతూ ఉంటే, గవర్నరుగారి ప్రసంగంలో దాన్ని ఏ రకంగాను పేర్కొనడం జరగలేదు. అంతేకాదు, వ్యవసాయ కార్మికుల అధీనంలో 30, 40 సంవత్సరములుగా ఉన్నటువంటి ఈ డొంక వాగు, రోడ్డు, పొరంబోకులు ఉన్నాయి. వాటిమీద 20 రెట్లు, 30 రెట్లు penalties లేక, అవి చెల్లిస్తారా లేకపోతే భూములనుంచి వెళ్ళగొడతాము అని అంటే ఆ 250, 300 రూపాయలు చెల్లించుకోలేక భూములను ఖాళీ చేస్తున్నారు. ఇంతకంటె దారుణమైన పరిస్థితి మరొకటి ఉన్నదా అని అడుగుతున్నాను. ఒకవైపున వ్యవసాయ కార్మికులతో పని చేయించడం చేత కావడం లేదు. వారికి చౌకడిపోలద్వారా ఆహారధాన్యాలు అందించడం చేత కావడం లేదు. పైగా వారు 20, 30 సంవత్సరాలనుంచి సాగులోకి తెచ్చుకొన్నటువంటి సారవంతమైన భూములనుంచి వారిని వెళ్ళగొట్టడం ఏమి న్యాయమని నేను అడుగుతున్నాను. అంతేకాదు, బంజర్ల పంపకం కోసం, ఆంధ్రరాష్ట్రంలో ఎన్ని వేల వందల సంఖ్యలో వ్యవసాయ సత్యాగ్రహ పోరాటాలలో పాల్గొని, జైళ్ళకు వెళ్ళడం ద్వారా తమయొక్క నిరసనను తెలియజేసిన విషయం మనందరికి తెలిసినదే. కాని ఈ ఉద్యమంలో వ్యవసాయ కూలీలు, కార్మికులు ప్రదర్శించినటువంటి పట్టుదలనుగాని త్యాగాన్నిగాని, వారియొక్క దీక్షనుగాని ప్రభుత్వం చాలా అలక్ష్యం చేస్తున్నది. వారియొక్క సమస్యను తీర్చడానికి బంజరు భూములను పంచడానికి నిరాకరిస్తున్నది. ఈ రకంగా కొన్నాళ్ళు ప్రభుత్వము ఉపేక్షించినట్లయితే మరల వ్యవసాయ కార్మికులనుంచి ఈ బంజరుభూముల పంపకం గురించి తిరిగి అటువంటి ఒక తీవ్రమైన గట్టి ఉద్యమాన్ని మరల మీరు face చేయవలసి

నటువంటి అవసరం ఉన్నది. అటువంటి అవకాశాన్ని వ్యవసాయ కార్మికులకు ఇవ్వకుండానే వారికి బంజరుభూములు పంపకానికి ప్రభుత్వము పూనుకొంటుందని నేను ఆశిస్తున్నాను అలాగే విశాఖ జిల్లాలలో, minor irrigrtion వసర్లు కల్పించాలని, medium projects కు ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలని పదే పదే అన్ని parties కు సంబంధించిన శాసన సభ్యులు ఇక్కడ కోరడం జరుగుతున్నది. కాని ఆ విషయం ప్రభుత్వము పట్టించుకొనడము లేదు. మరి medium size projects, వరహా నదికిగాని, తాండవా నదికిగాని వీటి విషయంలో ప్రభుత్వము శ్రద్ధ తీసుకొనడం లేదు ఈ రకంగా కొనసాగేటట్లయితే గత 5, 6 సంవత్సరాలుగా క్షామానికి గురి అవుతున్న ఈ విశాఖ జిల్లాలో క్షామ పరిస్థితులు ఎప్పటికి తప్పవు. మరల ఈ సంవత్సరం తీవ్రమైనటువంటి క్షామ పరిస్థితులు ఇప్పటికే కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితులను పరిచేయవలెనంటే, ఒకే ఒక మార్గం ఉన్నది. అక్కడ చెరువులు మరమ్మతు చేయడం, minor irrigration sources అన్నింటిని ఉపయోగించుకొని అధికోత్పత్తికి సహాయ పడడము ఒకటేనని మనవిచేస్తూ తమరు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ ఎ. దశావతారం (బొడ్డామ్)ః అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని support చేస్తూ ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఆ సందర్భంలో కొన్ని సూచనలు చేద్దామని నేను అనుకొంటున్నాను. ఇక్కడ గవర్నర్లు అందరు ఇచ్చినటువంటి addresses కంటె దీంట్లో విద్యకు అధికమైన ప్రాముఖ్యత ఇవ్వబడింది. మన రాష్ట్రంలో Middle schools ను ఎన్నో High schools క్రింద మార్చడానికి ప్రభుత్వము ఉద్దేశించింది. చాలా సంతోషమైనటువంటిది. అంతేగాక, secondary విద్యా విధానంలో చాలా మార్పులు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలియపరచినందుకు చాలా సంతోషిస్తున్నాను దానితో 10 వేలు scholorships secondary విద్యా విధానంలో students కు ఇవ్వడానికి ప్రభుత్వము నిశ్చయించినందుకు నా సంతోషాన్ని తెలియజేస్తున్నాను. అంతేగాక, విద్యావిధానములో ప్రధానమైనటువంటి మార్పు వస్తేగాని భారతదేశానికి ముక్తి లేదు. భారతదేశంలో ప్రతి secondary school ఒక Multipurpose School క్రింద మారేవరకు కూడా మనము నిద్ర పోకూడదు అనేటటువంటి విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒక వైపున డాక్టరు, ఇంజనీర్లు

technicians కావాలని అంటున్నారు. విద్యావిధానంలో ఏ మార్పులు లేక పోవడంచేత, చదువుకోందామనే ఉత్సాహం ఉన్నటువంటి విద్యార్థులకు Medical Collegesలో seats లేవు. Engineering Collegesలో seats లేవు. ఇతర Technical Collegesలో seats లేవు అవడం. ఇది చాలా సిగ్గుచేటు అయినటువంటి విషయము. ప్రభుత్వము అహర్నిశలు కృషిచేసి ఈ విధంగా technical people ను భారతదేశంలో produce చేస్తేనేగాని, ఉపతల వ్యవసాయ రంగములో ఏ విధమైన పరిణామాలు కూడా తీసుకురావడానికి అవకాశం ఉండదు అని నేను మనవిచేస్తున్నాను. అందుచేత గవర్నమెంటు ఏదో ఒక విధముగా విద్యావిధానంలో చాలా మార్పులు తీసుకువచ్చి, collegesలో అయితే నేమి, university classesలో అయితేనేమి, through revolutionary మార్పు తీసుకు రావాలనేటటువంటి ఒక పెద్ద సమస్య కింద మారింది. ఈ సమస్య professors తోను, lecturers తోను ఒక seminar conduct చేసి విశ్వ విద్యాలయాలలో ఏదో ఒకవిధమైనటువంటి పరిణామం తీసుకువస్తేగాని విద్యా విధానంలో మార్పు రాదు. విద్యావిధానంలో మార్పు రానంతకాలము భారత దేశంలో విజ్ఞాననేత్రం వికసించదు. అది లేనంతకాలం రైతాంగంలో ఒక విధ మైన సంచలనం కలుగుతుంది. మనం సాధించుకొన్న స్వాతంత్ర్యం మనం కాపాడుకొనవలసిన బాధ్యత ఉన్నది. అంతర్జాతీయ వ్యవస్థలో నవీన భౌతిక శాస్త్రాల అభివృద్ధి జరుగుతోంది. దానినమనుసరించి భారతదేశంకూడ ముందుకు వెళ్ళాలని, మనం సాధించిన స్వాతంత్ర్యం కాపాడుకోవాలనే బాధ్యత గురించి విద్యావిధానంలోకూడ మార్పు తీసుకు రావాలని ఆశిస్తున్నాను

విశాఖపట్టణం జిల్లా ప్రజలకు అక్కడ స్టీల్ ఫ్యాక్టరీ ఒకటి వస్తుందనే ఆశ అందరికీ ఉన్నది. ఫర్టిలైజర్స్ ప్లాంట్ కూడ నిర్మాణం చేయబడుతుందనే ఆశ మాకు ఏనాడో జనించింది. అది పూలు పూసి, కాయలుకాసి, పళ్లక్రింద తయారయేట్లు చేసే బాధ్యత నాయకులు సంజీవరెడ్డిగారు సెంట్రల్ గవర్నమెంటులో ఉన్నారు కాబట్టి, work out చేస్తారని బ్రహ్మానందరెడ్డిగారు కూడ అన్నివిధాల సహాకరించి కృషిచేస్తారని ఆశిస్తూ నాకు ఇచ్చిన ఈ అవకాశానికి అధ్యక్షులకు అభినందనలు అర్పిస్తున్నాను.

శ్రీ యం. వీరరాఘవరావు : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపై నేను కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. రాష్ట్రం మొత్తంమీద లోటు డిపోలు

850 స్థాపించామని. ఆహార ధాన్యాలు చౌకగా సప్లయి చేస్తామని సెలవిచ్చారు. ఈ చౌక డిపోలను జిల్లా హెడ్ క్వార్టర్సులోను, తాలుకా హెడ్ క్వార్టర్సులోను మాత్రమే స్థాపించారుగాని, గ్రామాలలో ఎక్కడ స్థాపించినట్లు వినలేదు. నాజిల్లాలో ఎక్కడ చూడలేదు. నవంబరు నెలలో ఆహారశాఖా మంత్రిగారికి ఒక మెమోరాండమును దాఖలు చేసియున్నాము. జిల్లా కలెక్టరును రిపోర్టు పంపమనండి. ఎన్ని డిపోలు కావాలంటే అన్ని తెరుస్తామని వారు చెప్పారు. నేను వెళ్ళి మా జిల్లా కలెక్టరుగారికి ఈ విషయము చెప్పగా వారు చెప్పారు— ఈ చౌక డిపోలు కేవలము ఇండస్ట్రియల్ లేబరు ఎక్కడ ఉంటే అక్కడ పెట్టాలని రూల్సు ఉన్నవి గాని, ప్రతి పల్లెటూరులో పెట్టే అవకాశము లేదన్నారు అయినప్పటికి, ఒక రిపోర్టు పంపిస్తానని చెప్పారు. కేవలము ఫ్యాక్టరీలలో పనిచేసే లేబరుకి ఆహార ధాన్యాలు చౌకగా సప్లయి చేయాలన్న రూల్సుతప్ప, ఆహారోత్పత్తికి దోహదం చేసే వ్యవసాయ కూలీలు జీవించే గ్రామాలలో చౌక డిపోలు పెట్టాలనే బాధ్యత ప్రభుత్వానికి లేకపోవడము చాలా విచారించదగిన విషయము వ్యవసాయ కూలీలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోకుండా చాలా నిర్లక్ష్యంగా చూస్తున్నారనే విషయము యథార్థం 1960 సంవత్సరములో సంజీవయ్యగారి ప్రభుత్వంలో వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టం ప్యాసు చేశారు. ఆ చట్టాన్ని ఈ తేదీ వరకు అమలు జరిపి ఉండలేదు. ఇదే విషయములో శాసన సభలో ఒక ప్రశ్న అడిగినప్పుడు కార్మికశాఖా మంత్రిగారు చెప్పారు— ఈ వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టం అమలు జరపాలంటే 12 లక్షలు ఖర్చు అవుతుంది కాబట్టి ఈ ఎమర్జెన్సీ పీరియడ్‌లో ఖర్చు పెట్టలేమని చెప్పారు. కాని, కోట్లకొలది రూపాయలు అనేక రూపాలలో ఖర్చుపెట్టుతూ, ఆహారోత్పత్తికి దోహదము చేస్తున్న వ్యవసాయ కూలీల సమస్యకు 12 లక్షల రూపాయలు ఖర్చు పెట్టుటకు ప్రభుత్వానికి చేతులు రాలేదంటే, వారంటే ప్రభుత్వము ఎంత అభిమానముతో ఉన్నదో ఊహించవలసి ఉన్నది. వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టం అమలు జరుపడము నిర్లక్ష్యం చేసినప్పుడు నిత్యం కావలసిన బియ్యానైనా సప్లయి చేయకపోతే ఇది ప్రజా ప్రభుత్వం అనే నమ్మకము వారికి ఉండదు. రాష్ట్రంలో 15223 పంచాయితీలు ఉన్నవి కనుక పంచాయితీకి ఒక డిపోనైన ఏర్పాటుచేసి, పేదప్రజానీకానికి బియ్యం సప్లయి చేయడానికి పూనుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాము.

పంచాయితీ ఎన్నికలు చాలా సక్రమంగా జరిగినట్లు గవర్నరుగారు సెలవిచ్చారు. పంచాయితీ ఎన్నికలు ఏ విధంగా జరిగాయో ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి రిపోర్టులు వస్తున్నాయి. ఓటర్సు జాబితాల్లో ఏప్రిల్ 24వ తేదీలోగా కొత్త ఓటర్సుగా చేరేవారు చేరవచ్చునని, ఆ తర్వాత చేర్చుకొనుటకు వీలులేదని ఆర్డర్సు ప్యాసుచేసి జిల్లా కలెక్టరులకు పంపారు. గ్రామాలలో ఓటరుగా చేరటానికి అర్థరూపాయి పెట్టి కోర్టుఫీజు స్టాంపు కొనుక్కోవాలంటే స్టాంపు దొరకక రూపాయి, రూపాయిన్నర, రెండురూపాయిలుకూడ పెట్టి కొనుక్కొని దరఖాస్తు చేసుకుంటే జిల్లా కలెక్టర్సుకు గవర్నమెంటువారు ఆదేశాలు ఇచ్చారు— ఓటర్సు జాబితాల్లో చేరాలని దరఖాస్తు పెట్టినవారంతా పంచాయితీ ఎన్నికల ఓటర్సు జాబితాల్లో చేరాలనేకాదు, అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ల జాబితాల్లో ఎప్పటికప్పుడు చేరవచ్చును. అర్జెంటు లేదు అని ఆదేశించారు. ఈ వంక పెట్టుకొని ఆఫీసర్సును ఏమీచేయలేని పరిస్థితిలో పెట్టి, ప్రజలు ఎన్నో కష్టాలనుపడి, ఎంతో ఖర్చుచేసి స్టాంప్సు దొరకకపోయినా, ప్రయత్నంచేసి తెస్తే ఓటర్సు లిస్టులో చేరడమనేది విఫలమైనది. ఎలక్షన్సులో పోలీసు బందోబస్తు గురించి పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. గ్రామానికి ఇద్దరు కానిస్టేబుల్సు చొప్పున ఎలెక్షన్సు టైములో వేశారు. ఇద్దరు ఎలా కంట్రోలు చేయగలరు? ఇదంతా చూస్తుంటే కేవలము అధికార పక్షానికి అండగాఉన్న గ్రామాలలోని పెద్దలు ఎన్నికలలో నిరాటంకముగా ఎన్నుకోబడాలనే ఉద్దేశ్యముతో కుట్ర చేసినట్లు ప్రజలంతా ఎన్నోరకాలుగా ప్రభుత్వాన్ని నిందించారు. చాలామంది గౌరవ సభ్యులు ఈ ఎన్నికలలో జరిగిన యదార్థ విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ఈ పంచాయితీ సమితి ఎన్నికలలో వేలకువేలు ఖర్చుపెట్టి, రకరకాల దౌర్జన్యాలుచేసి విజయము సాధించారు. ఇన్నివేలు ఖర్చుపెట్టి పంచాయితీ సమితి అధ్యక్షులుగా వచ్చిన మనిషి ఏ ఉద్దేశ్యముతో ఇంతడబ్బు ఖర్చుపెట్టాడో ప్రభుత్వం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలోఉన్న 400 పంచాయితీ సమితులలో కొన్ని తగ్గించాలని, దానికి హైపవరు కమిటీని ఒకటిని నిర్మించి, వారు ఇచ్చిన రిపోర్టునుబట్టి సమితులను తగ్గిస్తామని డా॥ చెన్నారెడ్డిగారు ప్రకటించారు. ఆ హైపవరు కమిటీ 298 సమితులు ఏర్పాటు చేయాలని మొట్టమొదట సూచించింది. అవి మళ్లీ మార్చి, ప్రభుత్వం వారి ఇష్టానుసారము మార్పులు చేశారు. తాలూకా హెడ్ క్వార్టర్సులో కమిటీ హెడ్ క్వార్టర్సు ఉండాలని డా॥ చెన్నారెడ్డిగారు అనేకసార్లు ప్రకటనలు చేశారు. శాసన సభలోకూడ ప్రకటించారు. కాని తూర్పుగోదావరి జిల్లాలో

పత్తిపాడు తాలు కాలో శంఖవరం అనే గ్రామం ఉన్నది అక్కడ సమితి ఉండేది. పత్తిపాడుకు వేరే ఇంకొక సమితి ఉండేది ఇప్పుడు ఈ రెంటిని కలిపి శంఖవరం గ్రామములో పంచాయితీ సమితిని నిర్ణయించామని ఆర్డర్సు పంపారు శంఖవరం, పత్తిపాడు తాలూకాకు ఒక మూలఉన్న గ్రామము. తాలూకా హెడ్ క్వార్టర్సు పత్తిపాడు. మొత్తం 58 గ్రామాలకు సెంటరులో ఉన్న పత్తిపాడును వదిలి శంఖవరంలో సమితి హెడ్ క్వార్టర్సును నిర్ణయించడము. ప్రభుత్వం అన్యాయం చేసినట్లు ప్రజలు బాధపడుతున్నారు. శంఖవరములో భోజన హోటల్సు లేవు, బస్సురూట్సు లేవు. ఏ సౌకర్యాలులేని ఒకమూల ఉన్న గ్రామములో, ఒక వర్గాన్ని ప్రోత్సహించాలనే సంకల్పముతో సమితి హెడ్ క్వార్టర్సు పెట్టి ప్రజానీకాన్ని బాధపెట్టడము అన్యాయమని చెబుతున్నాను.

తూర్పు గోదావరిజిల్లాలో బెల్లంపర్మిట్స్ చాలా తక్కువగా ఇచ్చి ఆజిల్లాను వారి బెల్లం ఎగుమతికాకుండా ప్రభుత్వం చేసింది. అక్కడ బెల్లం పంట ఎక్కువ ఎగుమతి చేయడం తక్కువైనప్పటికీకూడ దిమ్మలుపోసి అచ్చుల రూపములో ఎక్కువ బెల్లం తయారుచేసింది.

ఇప్పుడు తూర్పుగోదావరి జిల్లాలోఉన్న బెల్లం నిలవలు విడుదలకాకుండా తక్కువ పర్మిట్స్ ఇచ్చి, తూర్పుగోదావరిజిల్లా ప్రజలను విపరీతనష్టానికి గురి చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకొని తూర్పుగోదావరిజిల్లాలో ఉన్న బెల్లం నిలవ వెంటనే విడుదలకావటానికి ఎక్కువ పర్మిట్స్ ఇప్పించాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ పి. శేషావతారం : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు ఇచ్చినటువంటి ప్రసంగమునకు తేబడిన అభినందన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. మన ప్రియతమనాయకుడైన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు మనలను వీడిపోయినందుకు మన గాఢసంతాపాన్ని తెలియపరచుకొంటూ, మన శాసనసభ సమావేశము ప్రారంభం కావటం, గవర్నర్‌గారి ప్రసంగముకూడా దానితోనే ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భములో నెహ్రూజీ కనిన కలలను, ఆశించిన ఆశయాలను సక్రమంగా నెరవేర్చగలమని ప్రతిజ్ఞ తీసుకోవటంతప్ప మనకు మార్గము మరొకటి లేదని గవర్నర్‌గారుకూడ తమ ప్రసంగంలో చెప్పారు. ఆ దృష్టితో యావత్ ప్రపంచముము మనప్రభుత్వం యొక్క కార్య-

కలాపాలను మనం ఆత్మవిమర్శన చేసుకోవలసిన అవసరం ఉంది. జనుపాడలో జరిగినవి గృహదహనాలు అంటారో, అగ్నిప్రమాదాలు అంటారో, దానిని ఏమనాలో తెలియని పరిస్థితి ఏర్పడింది — "గృహదహనాలు" అంటే అవి ఎవరు తగలబెట్టారో తేల్చాలి. "అగ్నిప్రమాదాలు" అంటే — ముందుగానే సీ పేట ఫలానా టైములో కాల్చితీరతామని బోర్డుకట్టి తెలియపర్చి తగులపెట్టిన సంఘటనలు గుర్తించుకోవాలి. దానిని ఏ విధంగా అనాలో నిర్ణయించలేని దుస్థితిలో మన ఆంధ్రప్రభుత్వము ఉన్నదా? అని అనుకోవటానికి విచారంగా ఉంది. దానిని ఏవిధంగా అనాలో తక్షణమే తేల్చి దానికి తగినచర్యలు తీసుకోవలసిన అవసరము ఉన్నది. ఏమి అనలేని పరిస్థితిలో మనం ఉంటే, అది చాలా శోచనీయమైన పరిస్థితి ఆంధ్రదేశానికి ఉంది అని అనిపిస్తుంది దీనికి రాజకీయ కారణాలు ఉన్నవో; లేక అంతఃకలహాలయొక్క కారణమో, లేక ఉన్మాదమో నిర్ణయించవలసి ఉన్నది. ఏమైనా సత్వరమే నిర్ణయము చేయవలసిన అవసరం ఉన్నది. దానిపై తీవ్రమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను.

మనం పంచాయితీ రాజ్యం ఏర్పాటుచేయడంలో చక్కటి చట్టం తెచ్చుకొన్నాము అందులో అక్కడక్కడ కొన్ని మనకు దోవలో తగిలేటటువంటి పొరపాట్లు, గ్రహపాట్లు ఉంటే ఉండవచ్చునుగాక. కాని మన ఆంధ్రదేశంలో పంచాయితీ రాజ్యానికి ఏర్పాటు చేసుకొన్నటువంటి ఎన్నికలయొక్క స్వరూప స్వభావాలను చూచినట్లయితే, ఇవి పండిట్ జవహరులాల్ నెహ్రూ కవిన కలలకు సరైన నిదర్శనమని మనం ధైర్యంగా చెప్పలేకపోతున్నాము. గ్రామప్రజలు తమ కాళ్ళమీద తాము నిలబడటానికి, తమ చొరవతో తమ స్వంతనాయకత్వాన్ని ఏర్పాటు చేసుకోటానికి ఉద్దేశించినటువంటి యీ చట్టం, దానిక్రింద జరిగినటువంటి ఎన్నికలు—ఇది కులప్రభావాలకు, ధనప్రభావాలకు, లేదా ఇతర అవినీతికరమైన పనులకు జూదంక్రింద తయారై ఆ జూదంలో సన్మార్గులైనవారు, ఉత్తమ శీలం కలవారు, లేదా పంచాయితీ రాజ్యవ్యవస్థను సరిగా అర్థంచేసుకోగలిగినవారు చొరుచుకొని ముందుకు రావటానికి అవకాశం లేక వారు మిగిలిపోయే పరిస్థితులు ఇందులో ఏర్పడినవి. ఇది చట్టంయొక్క దోషంఅని నేను అనను. ఇది ఒక పార్టీ అని కాకుండా ప్రజాజీవితం ఉద్ధరించబడాలని కోరుకొనేవారందరూ, అన్నిపార్టీల వారు చాలా తీవ్రంగా ఆలోచించవలసిన విషయము. ఇది పోషణకాలకి మార్గం ఏర్పాటు చేయుటంలేదు; స్థానిక నాయకత్వాన్ని పెంపొందింప చేయటంలేదు. గ్రామాలలో పాతపడిపోయి, మూలపడిఉన్న పెత్తందారీవర్గం యీనాడు, తమకు

ఉన్నసాధనాలలో, ధనసహాయముతో, కులసహాయముతో, సాంఘిక వ్యతిరేకశక్తుల సహాయం వినియోగించుకొని, సోషలిజంమీద, సోషలిస్టు పద్ధతులమీద యీ ఎలక్షన్స్‌లో దాడిచేశాయని స్పష్టంగా తెలుస్తున్నది. సోషలిజమ్ పునాదులకు, గ్రామపంచాయితీ పునాదులకు యీరకమైన ప్రమాదము జరుగుతున్నప్పుడు - నేషనల్ ఇంటిగ్రేషన్ విషయంలో అన్నిపార్టీలు కలిసి ఏవిధంగాఅయితే ఒక ఒప్పందాన్ని చేసుకొన్నవో, అదేవిధంగా యీ పంచాయితీ వ్యవహారాలలో, పరిషత్ వ్యవహారాలలో కుల ప్రాతిపదికను, ధనప్రాతిపదికను వదలుకొని, అవి లేకుండా మనం సంఘాన్ని పునరుద్ధరించటంకోసం ప్రయత్నంచేస్తామని ప్రమాణం చేస్తే తప్ప, అందుకోసం అందరం కలిసి త్రికరణశుద్ధిగా పనిచేస్తేతప్ప మన పంచాయితీరాజ్య వ్యవస్థకు సరైనపునాదులు నిర్మించలేమోనని మనవిచేస్తున్నాను. మనం యీ విషయంలో అలక్ష్యం చేసినట్లయితే భవిష్యత్తులో యీ పంచాయితీ రాజ్య వ్యవస్థలో రాజకీయ అభిప్రాయాలుకలిగినవారు, సోషలిస్టుఅభిప్రాయాలు కలిగినవారు; పండిట్జీ కలలుగన్న రాజ్యాన్ని ఊహించుకొన్నవారు ఎవరూ మిగలరని యీ సభవారికి; అన్ని రాజకీయపక్షాలకు హెచ్చరికచేస్తున్నాను. ఇది అందరూ గుర్తించాలని ప్రార్థిస్తున్నాను. ఆర్థికంగా వెనుకబడినవారికి స్కాలర్ షిప్స్ ఇవ్వటంగురించి గవర్నర్‌గారు ప్రసంగంలో తెలియజేశారు. చాలా సంతోషము. సాంఘికంగా వెనకబడినతనము, ఆర్థికంగా వెనకబడినతనము— ఈ రెండింటిని ఒకదానికొకటి పోటీపెట్టటం న్యాయంకాదని మనవిచేయక తప్పదు. వెనకబడినతనం ఆర్థికంగానే కాకుండా సాంఘికంగాకూడా వెనకబడిన తనం ఉన్నదికనుక, దానికి ప్రత్యేకమైన సదుపాయాలు చేయటం అవసరమనేది అందరూ గుర్తించిన విషయమే. కాని ఆర్థికంగా వెనుకబడినవారియొక్క లిస్టులో వీరుకూడ వస్తారు అనేది దృష్టిలో తీసుకొంటే—మొత్తం అందరితో యీ మజ్జిగ పల్చబడిపోతుంది. అందరిలో వీరికి సర్దుబాటుచేయాలంటే వారి యొక్క ప్రత్యేకమైన—సాంఘికంగా వెనకబడినతనాన్ని మనం గుర్తించిన వారము అవము అని మనవిచేస్తున్నాము దీనిని ప్రత్యేకంగా ఆలోచించవలసిన అవసరము ఉన్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ కొకాని వెంకటరత్నం (పుయ్యూరు): అధ్యక్షమహాశయా, గవర్నర్ గారిని అభినందించే తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగములో — ఎడ్యుకేషన్‌కు సంబంధించి, ప్రాథమిక మాధ్యమిక అనే యీ ఎడ్యుకేషన్‌ను సమన్వయం చేయటంతో—గ్రామాలలో చాలా ఉపయోగం ఉన్న

ఏని చెబుతున్నాను. సామాన్యంగా గ్రామాలలో అన్నిచోట్ల సెకండరీ ఎడ్యుకేషన్‌కు అవకాశం లేనటువంటి పరిస్థితులు ఉన్నవి. కాబట్టి ప్రాథమిక, మాధ్యమిక అనే యీ వ్యత్యాసాన్ని తొలగించి, 6వ తరగతి, 7వ తరగతి ఇస్తున్నారంటే— దానివల్ల సామాన్యంగా అందరికీ సెకండరీఎడ్యుకేషన్ అందుబాటులో ఉండటానికి అవకాశం కలిగింది. ఇందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అలాగే 6వ, 7వ తరగతులకు యీసంవత్సరం 1500 ఎంకు సెక్షన్స్ పెంచారు. కాని ఆంధ్ర దేశం మొత్తంమీద—20 జిల్లాలమీద—1500 సెక్షన్స్ పెంచితే చాలదనిమాత్రం మనవిచేస్తున్నాను.

ప్రతిచోట మార్పుచేసినప్రకారం Secondary education అందరికీ అందుబాటులో ఉండాలంటే యింకా హెచ్చుగా పెంచాల్సివస్తుంది. ఆ విధంగా చేసినప్పుడు ఖర్చులేకుండా గ్రామంలో ప్రతివారు తన యింటిదగ్గర తనపిల్లవాడిని చదివించుకోడానికి చక్కని అవకాశం కలుగుతుందని అందుచేత యింకాహెచ్చుగా పెంచవలసిందని మనవిచేస్తున్నాను. అట్లాగే మాధ్యమికపాఠశాలలు ఈసంవత్సరం 150 schools మాత్రమే అదనగా పెడతాము అంటున్నారు. 150 schools చాలవు. గత రెండుసంవత్సరములనుంచి secondary education హెచ్చుగా యివ్వలేదు. ఈ సంవత్సరం యిచ్చినది యింకా అదనంగా యిస్తే ఎక్కువ ఉపయోగం ఉంటుంది. అందరికీకూడ secondary education అందుబాటులో ఉంటుందని మనవి చేస్తున్నాను. పరిపాలన సంస్కరణ గురించి గవర్నరుగారి అడ్రస్‌లో ఉన్నది. ఈనాడు ఉన్నటువంటి పరిపాలనలో redtapism అనండి మరొకటి అనండి విపరీతంగా పెరిగిపోతున్నది. దీనిని మార్పుచేసి ప్రజలు ఏ petition పెట్టుకున్నా, లేక గ్రామాలలోగాని మరొకచోటగాని ప్రజలు ఎవరు కోరినప్పటికీ, దానికి ఒకరూపం కలిగేటట్లుగా చేయవలసిన అవసరం ఉన్నది. అందుకొరకు ఈనాడు రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన క్రింద వేసిన పరిపాలన సంస్కరణ కమిటీలో redtapism ను ఏవిధంగానైనా పారద్రోలి నూతన మార్గం తొక్కాలి. ఒక కాగితం పెడితే క్రిందనుంచి పైదాకా వెంటనే దాని తిరగడం తోనే సరిపోతుంది. పని జరగకపోయినా, అవునో కాదో వెంటనే చెప్పటానికి తగినమార్గం—ఈ redtapismను తొలగించి మన ఆంధ్రప్రదేశ్‌లో అయినా నూతనమార్గం త్రొక్కి దీనిని ఒకదారికి తీసుకురావాలని మనవిచేస్తున్నాను. అట్లాగే అవినీతిని గురించి ఒకకమిటీ వేశారన్నారు. ఇది వెంటనే కార్యరూపం దాల్చే విధానం మాత్రం చేయాలని మనవిచేస్తున్నాను.

కృష్ణాజిల్లాలో విజయవాడలో జరిగిన అగ్నిప్రమాదాల గురించిన వ్యవహారం కోర్టులో ఉన్నదికనుక వివరంగా చెప్పడానికివీలులేదు. టూకీగా రెండువిషయాలు మాత్రం మనవిచేస్తాను. ఈ అగ్నిప్రమాదం విపరీతమైన గాడ్పులువేసినందువల్ల వచ్చినదని నిన్నటిరోజున శాసనసభ్యులు గౌరవనీయులైన లక్ష్మణస్వామిగారు చెప్పారు. నిజంగా యివి గాడ్పులవల్ల జరిగినవి కాదు అంటున్నాను. ప్రతి సంవత్సరం గాడ్పులవల్ల జరిగేవి జరుగుతూనే ఉంటాయి. కాని యివిమాత్రం గాడ్పులవల్ల జరిగినటువంటివికావు. విజయవాడలో జరిగినటువంటి వ్యవహారంలో మితవాదులు అతివాదులు అనేవారు 9వ తేదీన ఘర్షణపడడం 10వ తేదీన కృష్ణలంక దహనం జరిగింది. అంతటితో ఆగలేదు. కృష్ణలంక దహనం అయిన నాడు వెంటనే కరపత్రాలు వేసుకోవలసిన అవసరం ఏమివచ్చింది అంటున్నాను. ఒకరిమీద ఒకరు అతివాదులు మితవాదులు అనుకొని కరపత్రాలు వేసుకోవలసిన అవసరం ఎందుకు కలిగింది అని నేను అడుగుతున్నాను. ఆ పైన అంతటితో ఆగకుండా మరునాడు ప్రద్యోన్‌పేట అవతల ఉన్నటువంటి రెండు పేటలు ఆనాడే తగలబడడం జరిగింది. 10వ తేదీన కృష్ణలంక అయింది, 12వ తేదీన బాప్టిస్టుపాలెం. ప్రద్యోన్ పేట, సాయంత్రం సీతన్నపేట వరసపెట్టి అన్నీ తగలబడి పోయినవి. ఏమిటి ఈ కరపత్రాలలో ఉండే ఆంతర్యం? ఎందుకు వేసుకోవాలి. ఎందుకు వీరికి భయంకలిగింది. ఎవరిమీద ఏమి వచ్చినది. ఒకరిమీద ఒకరు ఎందుకు వేసుకోవలసి వచ్చింది. ఆ విషయం మాత్రం కోర్టులో ఉన్నది. అందుచేత ఎక్కువగా ముచ్చటించ దలచుకోలేదు. ఇది గ్రామాలకు కూడ వెళ్ళింది. బెజవాడలో రోజువిడిచి రోజు జరుగుతున్నది. గ్రామాలలో వరసపెట్టి ఒక plan ప్రకారంగా వెళ్ళింది. ఇది గాడ్పులవల్ల జరిగిందికాదు. 13వ తేదీ ఉదయం చిన్న వామి పడమర ప్రక్కన పెట్టారు. దానికి నిప్పుపెట్టారు. వెంటనేచూసి అందరు కలసి ఆర్పేశారు. అది అయిన 1 1/2 గంటలోపలనే కంకిపాడు గ్రామంలో ప్రొద్దుటూరు గ్రామంలో మళ్ళీ తగలబడింది. 14వ తారీకున విజయవాడలో యించిపేటవగైరాలు దహనం అవుతున్నాయి. బెజవాడకు 15 మైళ్ళ దూరంలో దావులూరు గ్రామంలో చివరి భాగంలో కొన్నియిళ్ళకు నిప్పుపెట్టారు. 13 తారీకు మధ్యాహ్నం 11 గంటల లోపలయిది జరిగితే 18 తారీకునే అకునూరు అనే గ్రామంలో 64 యిళ్లు తగులబడ్డాయి. చివరిభాగంలో పెట్టారు. చిన ఓగిరాల గ్రామంలో పెట్టారు. ఆ గ్రామంలో రెండు యిండ్లు తాళంవేసి ఉన్నవి. పుయ్యూరుశివారు ఆనందపురం అనే గ్రామానికి రెండు యిళ్ళవాళ్లు తాళాలు వేసుకొని బ్రతకడానికి ఎక్కడికో వెళ్ళినప్పుడు నిప్పుపెట్టారు. ఈ విధంగా ఒక

organized గా చేశారు, అని నేను అనుకుంటున్నాను. మైలవరం, గుడివాడ, పోరంకి, ఈదుపుగల్లు మొదలైన గ్రామాలలో ఈ విధంగా జరుగుతూ ఉంటే ఎవరో దుండగులు పెట్టారు అంటున్నారు దుండగులు చేసేది గ్రామాలలో ఎప్పుడైనా కొన్ని చోట్ల ఉండవచ్చు. అది జరిగేటటువంటి విధానం వేరు. ఇది organized గా జరిగింది అంటున్నాను, శాస్వరమో ఏదో వేసిపోతె వెళ్ళేతరువాత తగులబడుతుంది. Organised గా చేయకపోయినట్లయితే అన్ని గ్రామాలలో యిట్లా జరగవు. ప్రతి సంవత్సరము గాప్పుడప్పుడు అనేక అగ్ని ప్రమాదాలు జరిగేవి. ఇది అగ్ని ప్రమాదం కాదు. గృహ దహనాలు ఎందుకుచేశారు ఎలాచేశారు అనే దానిలో నేను ఏమీ చెప్పదలచుకోలేదు. మొత్తంమీద అందరు యిది organised గా జరిగింది అంటున్నారు. బెజవాడలో చెప్పడానికి వీలు లేనటువంటి ఘోరకృత్యాలు జరిగినాయి. కృష్ణా జిల్లాకు సంబంధించినంతవరకు మైలవరం జరిగింది. పాముర్రు, కోరంకి, ఈదుగువల్లి కంకిపాడు, ప్రొద్దుటూరు, దావులూరు ఆకునూరు గ్రామాలలో వరుసగాపెట్టి ఈ విధంగా జరిగింది. అదృష్టవశాత్తు 14వ తారీకు వర్షంవచ్చింది. కనుక అప్పటినుంచి కొంత ఆగింది ఏమైనప్పటికి organised గా జరగకపోతే వాటంతట అవి జరిగినవి కాదు. 12 గంటలవేళ దాకలి వాళ్ళు బట్టలు ఉతుక్కోడానికి వెళ్ళారు ఇంట్లో లేరు. అలావెళ్లినచోట జరిగింది. అదేవిధంగా దావులూరులో వాళ్ళు దరు పొలంకు వెళ్లినప్పుడు జరిగింది. అదేవిధంగా అనందపురంలో జరిగింది Judicial enquiry వేయండి. కమ్యూనిస్టు పార్టీమీద వేశారనే నింద చాలాపొరపాటు అని అంటున్నాను. ఎందుకొరకు కమ్యూనిస్టులు రెండుపార్టీలు కరపత్రాలు వేసుకున్నాయి. కారణం ఏమి? ఒకరిమీద ఒకరు ఎందుకు వేసుకోవాలి. దేశంలో అనేకం జరుగుతూ ఉంటే ప్రతి సంవత్సరం వేశారా! ఈ సంవత్సరమే వేసుకున్నారా? ఎందుకు వేసుకున్నారో అది వారికే తెలియాలి. ఇదికోర్టువారియెదుట ఉన్నది. కనుక కోర్టువారే ఆ విషయమంతా తెలుపుతారని చెప్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. లక్ష్మణస్వామి (కంకిపాడు): on a point of order, Sir, శ్రీ వెంకటరత్నంగారు మాట్లాడుతూ నేను ఏదో గాడుప్పవల్లే అగ్నిపరిమాణాలు అన్నీ జరిగినాయని చెప్పానని అన్నారు. గాడ్పుం రోజులు కూడా కావడంవల్ల దానికి దోహదం యిచ్చినదని నేను చెప్పాను. అయితే యితర గ్రామాలు ఏమిటి అనేది ప్రభుత్వం పరిశీలనలో ఆ విషయంలో fail అయిందని చెప్పినాను. అందువల్ల దానిని misunderstand చేసుకోవద్దు అని కోరుతున్నాను.

శ్రీ ఎస్. ప్రసాదరావు: అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసాన్ని ప్రభుత్వం తయారు చేసేటప్పుడు నేడు మన రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను చాల వాటిని పేర్కొనకపోవడము ఒకవేళ అందులో ఏదైనా వ్రాసినప్పటికి ఉన్న పరిస్థితులను ప్రతిబింబించక పోవడము జరిగింది. నేడు మనం చాలా చిక్కులలో ఉన్నాము అనేది వాస్తవం. ఇవ్వాళ అన్నిటికంటె ముఖ్యమైన సమస్య, మన శాసన సభలో అందరు చెప్పినటువంటి సమస్య - ధరల సమస్య.

ఈ ధరల సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నట్లు 2-3 ఉత్తరువులు 63-64 సంవత్సరంలో జారీచేసినట్లుగా చెప్పారు. ఈ చర్యలన్నీ తీసుకున్న తరువాత జరిగేదేమిటో మనకు తెలుసు. ఆ ఉత్తరువుల పర్యవసానం ధరలను తగ్గించడమా పెంచడమా అనేది ఆలోచించవలసిన సమస్య. ఈ సంవత్సరం మార్చినుంచి జూన్ నెలకు ధరల సూచిక దాదాపు పది పాయింట్స్ పెరిగింది. ప్రభుత్వం ఉత్తరువు లిచ్చిందంటే ధరలను తగ్గించడానికే యిస్తుందనుకుంటాము. కాని దురదృష్టంకొద్దీ ప్రజలందరూ ఆహార ధాన్యాలు దొరకక, దొరికినప్పటికీకూడ విపరీతమైన ధరలుపెట్టికొనవలసిన పరిస్థితితో బాధలు పడుతుంటే ప్రభుత్వం చూస్తూకూడా, గతములో ఉత్తరువులిచ్చాము. వాటివల్ల యీ సమస్య పరిష్కారం అయిపోయింది అన్నట్లే ఆలోచిస్తున్నది. లేకపోతే, ఇది అఖిలభారత సమస్య. మన రాష్ట్రంలో ఏమీ చేయలేమనే నిరాశా పరిస్థితులు కూడ కల్పిస్తున్నది. దేశమంతా ముఖ్యమంత్రుల సమావేశానికి ఎదురుచూసింది తీరా చూస్తే ముఖ్యమంత్రులు అక్కడనుంచి వట్టిచేతులతో తిరిగి వచ్చారు. మన ముఖ్యమంత్రి కూడ వట్టిచేతులతోనే తిరిగి వచ్చారని మనవిచేస్తున్నాను. ఈ సమస్యకు వారు చూపించిన పరిష్కారం ఏమీ లేదని మనందరికీ తెలుసు. దొంగ వ్యాపారాన్ని నిల్వలను అరికట్టకపోవడంవల్ల యీ సమస్య పరిష్కారం కాదు, ప్రభుత్వమే రంగంలోకి దిగి, ఆహారధాన్యాలు కొని, ప్రజలకు సప్లయిచేసే బాధ్యత వహించాలి. ప్రయివేటు వ్యాపారస్థులు విపరీతంగా నిలవలు పెట్టుకొని ప్రజలను కరువుకాటకాలకు గురిచేయడానికి అవకాశం యివ్వకూడదు అని అనేక సంవత్సరాలనుంచి ఆందోళన జరుగుతూ వుంటే ఆ ఆందోళనను మాయమాటలతో ప్రక్కకు పెట్టాలని ప్రయత్నం చేస్తూ వచ్చారు అటువంటి ఉత్తరువులిచ్చారు తప్ప వాస్తవ సమస్యా పరిష్కారానికి ఏమీ చూపించలేదు. ప్రభుత్వం రంగంలోకి యీ సంవత్సరం దిగలేదని స్పష్టంగా తేలిపోయింది. ముందువాటికి దిగే విషయం కూడ నిర్ధారణ కాలేదు. దిగినప్పటికీ యిది పరిష్కారం అవుతుందో లేదో కూడ తెలి-

యము. ప్రభుత్వానికి ఇందులో ఒక విధానం లేదని తేలిపోయింది. ప్రణాళి వేసుకున్నప్పటినుంచీ ధరలు పెరుగుతూనే వున్నాయి. దాదాపు 83 పాయింట్లు వుండే సూచిక 38 పాయింట్స్ వరకు అంటే 50 పాయింట్స్ పెరిగితే ప్రభుత్వం అరికట్టుతున్నామనే పేరుతో చేసినది పెంచడమే. ప్రభుత్వం ఈ పాలసీని లోతుగా చూచి, పునర్విమర్శ చేసుకొని ఆహార సమస్య పరిష్కారం చేయకపోతే మనదేశం, ప్రభుత్వం చిక్కులలో పడతాయిని నేను హెచ్చరిక చేయదలచు కున్నాను ఆహారోత్పత్తికూడ దీనికి సంబంధించిన సమస్య. ఆహారోత్పత్తి మన రాష్ట్రంలో 62 సంవత్సరంలోకంటే 63వ సంవత్సరంలో తగ్గిపోయింది అందరికీ తెలుసు. వ్యవసాయం మీదనే కేంద్రీకరిస్తున్నామని, చిన్న నీటిపారుదల సౌకర్యా లకు క్రిందటి సంవత్సరం 7 కోట్ల రూపాయల అదనపు గ్రాంటు మంజూరు చేశా మని అనేకరకాల కార్యక్రమాలు చెబుతున్నారు. పాకేజి పథకాలుకూడ వేశా మని చెబుతున్నారు రైతాంగానికి అనేక విధాలుగా సహాయం చేసి, రుణ సౌక ర్యాలు కలిగించామంటున్నారు. వీటన్నిటి పర్యవసాన మేమంటే - క్రిందటి సంవ త్సరం మన రాష్ట్రంలో ఆహార పంటలు పడిపోయాయి; ప్రభుత్వం ఏ విధానా న్నుంచి ఏ విధానానికి ప్రయాణం చేస్తున్నా ఒక విఫలత తరువాత మరొక విఫ లతతప్ప జయప్రదం అయిన ఉదాహరణలేదు. ధరల పెరుగుదలకు ఆహారోత్పత్తికి ప్రధానమైన సంబంధం వుంది. ఆహారోత్పత్తిలో కూడ విఫలత చెందడంవల్ల యీ పర్యవసానం జరిగిందని మనవి చేస్తున్నాను ఇదొక్క సమస్యే కాదు. నిరుద్యోగం కూడ మన రాష్ట్రంలో పెరుగుతూనే వుంది నేను లెక్కలు చెప్పవలసిన అవసరం లేదు. ప్రభుత్వంవారు యీ మధ్య యిచ్చిన కరపత్రం చూస్తే మనందరకూ తెలు స్తుంది. 62వ సంవత్సరంలో 2,01500 అప్లికేషన్సు యిస్తే ప్రభుత్వం, రైయిల్వేలు, మ్యునిసిపాలిటీలు అన్నీ కలిపి 26,079 మందికి ఉద్యోగాలు కల్పించారు. 63లో మెరుగ్గా వుందా అంటే లేదు. 2,24 339 అప్లికేషన్సు యిస్తే 28,533 మందికి ఉద్యోగాలిచ్చారు. ఇప్పటికి పదవవంతు మందికి కూడ ఉద్యోగాలు కల్పించలేని పరిస్థితిలో, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో రిజిష్టరైనవారికి కూడ చూపించలేని పరిస్థితిలో ప్రభుత్వం వుందంటే—రిజిష్టరైనవారు ఆ రిజిష్టరులో పేరు అవసరం లేదని ఉపసంహరించుకుంటున్నారు. ఒకటిన్నర లక్షమంది ఉపసంహరించుకోవడం జరిగినప్పటికీ యింకా ఒకటిన్నర లక్షలమంది లైవ్ రిజిష్టరులో వున్నారు. ఇదే కాదు. ప్రభుత్వం అత్యవసర పరిస్థితి ప్రకటించిన తరువాత అనేక రూపాలలో ప్రజలకు వాగ్దానాలు చేశారు. పేద ప్రజలకు బంజరు భూములను పంచే కార్య

క్రమం ఆపుచేసినా సాగుకు లాయకీ అయినవాటిని, ప్రభుత్వం నిషేధపు జాబితాలో వ్రాయనివాటిని, పట్టాలకు యివ్వకపోయినా సాగుదలను మాత్రం నిరోధించమని అసెంబ్లీ వేదికపైన రెవిన్యూ మంత్రిగారు ప్రకటన చేశారు. కాని తీరా చూస్తే బేదఖళ్ళమాట యిప్పుడే చెప్పలేను గాని—ఖమ్మం, వరంగల్ తెలంగాణాలోని అన్నిజిల్లాలలో కూడ యీ సంవత్సరం పెనాల్టీలు వేశారు. ప్రభుత్వం సాగుదలను అరికట్టము, అదనపు సాగును అనుమతించము కాని పాత సాగును నిరోధించము అని 62-63 లో అసెంబ్లీలో వేదికమీద వాగ్దానాలు చేసిన తరువాత పెనాల్టీలు విపరీతంగా విధించారు. ఈ మధ్య మేము రెవిన్యూ మంత్రి గారిని అడిగినా స్పష్టమైన సమాధానం చెప్పలేదు అసలే శిస్తులు ఎక్కువగా వున్న పరిస్థితులలో రెండు నుంచి 4 రెట్లవరకు పెనాల్టీలు వేయకం—పెద్దెత్తున వ్యవసాయ కార్మికులంతా ఆందోళన, సత్యాగ్రహములు చేసిన తరువాత అటు వంటి విధానం అనుసరించడం అన్యాయమని మనవి చేస్తున్నాను. ఈ పెనాల్టీలు వెంటనే ఉపసంహరించాలని ఉత్తరువు లివ్వకపోతే అన్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇది కనీసం గవర్నరుగారి ప్రసంగంలో గూడ చెప్పలేదు. మా జిల్లాలోని నా నియోజక వర్గానికి సంబంధించి ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరించినదని రెండు ఉదాహరణలు చెప్పక తప్పదు. మా సమితిని పునర్విభజించారు, ఖమ్మం తాలూకాలో మూడింటిని రెండు సమితులుగా చేయాలనుకున్నారు. నేను క్రిందటిసారి శాసనసభలో కూడ చెప్పాను. కమ్యూనిస్టుపార్టీకి ఒక సమితికూడ రాకుండా చేయడానికి కుతంత్రం జరుగుతోందని నేను హెచ్చరించాను. కాని, అప్పుడు ఆ విధంగా చేసే ఉద్దేశం లేదన్నారు. కాని వాస్తవంగా నేను చెప్పినదే అక్షరాలా అయింది, మూడింటిలో ఒక సమితిని రద్దుచేసినప్పుడు అటు కొన్ని గ్రామాలు ఇటు కొన్ని గ్రామాలు కలపడం న్యాయం కాని కమ్యూనిస్టు ప్రతిపక్షాలకు ఒక్క సమితికూడ రాకుండా చేయడానికి కుతంత్రం పన్ని ఖమ్మం సమితిలో వున్న 6 గ్రామాలను మరో సమితికి వేయడం, మరో సమితిలో వున్న గ్రామాలను యీ సమితికి వేయడం జరిగింది. ఇందులో ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరించిందని, అక్కడి కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహంతోనే యిట్లా చేసినదని స్పష్టమైన ఆరోపణ యీ సభ వారి ఎదుట చేస్తున్నాము. కూనవరం సమితిలో 4 పంచాయతీ బోర్డులు హైకోర్టులో స్టే పొందాయి. స్టే పొందినచోట్ల గతములోవున్న ప్రెసిడెంట్లను నామినేట్ చేయడం ఒక కన్వెన్షన్ అని-మొన్నటి చర్చలలో ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకుని చెప్పారు. కాని, వాస్తవంలో ఆ

4 పంచాయతీబోర్డులలోకూడ తమ పార్టీకి ఓటుచేసే వారినే నామినేట్ చేసిన ఫలితంగానే కూనవరం సమితిలో మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి లాభమైన దైతేనే లేకపోతే ప్రజాస్వామ్యం లేదు అనే పరిస్థితులు కల్పించారు. అమ్మం సమితిలో రెండు సంవత్సరాలనాడు హెల్తు సెంటరు కావాలని గంలావా గ్రామంలో పెట్టమని ఇక్కడకు రిపోర్టు పంపించారు. మూడు వంతుల మెజారిటీతో పంపించారు. తనికెళ్ళ గ్రామంలో హెల్తు సెంటరు పెట్టారు. కాంగ్రెస్ నాయకుల సలహా పాటించి ఆ ఫైలును దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు తొక్కిపెట్టారు. నేను, నాగిరెడ్డిగారు అందరూ వెళ్ళి మంత్రిగారికి వివరించినప్పటికీ వారు మేము చెప్పేది కాదనే వాదన మాదగ్గర చేయలేదుకాని ఆచరణలో మాతో సంప్రదించకుండానే. కనీసం తెలుపకుండానే అక్కడవున్న హెల్తు సెంటరును సమితి అభిప్రాయాలకు విరుద్ధంగా, ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా తమకు అనుకూలంగా వున్న, సమితిలో మాయిను్యాలవున్న గ్రామానికి. ఇదివరకే వైద్య సౌకర్యాలున్న గ్రామానికి మార్చడం జరిగింది. ఇటువంటివి ఎందుకు జరుగుతున్నాయి ? ప్రభుత్వం స్థానికంగా వున్న నాయకులకోసం, వారు చెప్పే విజ్ఞాపనలు ఆలోచించి, ప్రతిపక్షంవారు చెప్పే ఆలోచనక్కరలేదు అనే పక్షపాతవైఖరి అవలంబించడంవల్ల వచ్చే సమస్య యిది. రోజువారీ పరిపాలనలోగూడ ఇటువంటి అన్యాయాలు జరుగుతుంటే ప్రభుత్వం ఏవిధంగా సమర్థించుకుంటుందో అర్థం చేసుకోలేక పోతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలర్పిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట) : అధ్యక్షా. గవర్నరుగారి ప్రసంగమును నేను హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. ఈ మధ్య విజయవాడలో జరిగిన అగ్నిప్రమాదాలవల్ల 500 యిళ్లు దగ్ధమైనాయి. ఇది ఘోర సంఘటన. వేలాది ప్రజలకు జరిగిన యిబ్బంది అక్రమం, అన్యాయం. చెప్పరాని కలవికాని విషయం. మన ముఖ్యమంత్రిగారు వెంటనే వెళ్ళి ఆ సంఘటన పరిశీలించి పోలీసు వారికి సక్రమమైన ఆదేశాలిచ్చి, రక్షణ ఏర్పాటుచేసి ఒక్కొక్క గృహానికి 50 రు.ల యివ్వడం గూడ జరిగింది. ఇంతవరకు ఆ ఇళ్ళుకాలిన ప్రదేశాలలో మళ్ళీ యిళ్ళుకట్టడం జరగలేదు. ఇంకొకచోట ఇళ్ళ స్థలంగూడ చూపించలేదు. వారు పిల్లాజెల్లలతో నానా యిబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం సేవ ప్రజావికాసానికి ఎక్కువ డబ్బు కేటాయించి, ఇళ్లు వెంటనే కట్టించే ఏర్పాటు చేయని పక్షంలో వారు యిబ్బంది పడుతున్నారు. వర్షాకాలంకూడ వచ్చింది. ప్రభుత్వం వెంటనే

తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను ఆంధ్రప్రదేశ్‌లో ఎం.బి.బి.ఎస్., కోర్సుకు దాదాపు 550 సీట్లు వున్నాయి. వీటిలో షెడ్యూల్డు ట్రైబ్స్‌కు పదిహేడు సీట్లు అందుబాటులో వున్నాయి. మొదటి పరీక్షలో నెగ్గిన వారికే ఆ పదిహేడు సీట్లకు అవకాశం ఉన్నది. షెడ్యూల్డు ట్రయిబ్స్‌వారు మొదటి పరీక్షలో నెగ్గాలంటే అనేక సాధక బాధకాలు, యిబ్బందులు వున్నాయి. రెండవ పరీక్షకు గూడ అవకాశం యిచ్చేవిధంగా రూల్సు మార్చి చేయకపోతే షెడ్యూల్డు ట్రియిబ్స్‌వారికి ఆ సీట్సు అందవు. మొదటి పరీక్షలో ఒకరిద్దరు పరీక్ష కావచ్చు. వారికి సక్రమమైన తిండి, ఆరోగ్యం, పుస్తకాలు లేక యిబ్బంది పడు తున్న షెడ్యూల్డు ట్రియిబ్స్‌వారికి రెండవ అవకాశం కల్పించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. మదరాసు రాష్ట్రంలో మొదటిసారి, రెండవసారి అనేది లేదు. అన్ని జాతులవారికీ రెండుమూడుసార్లు తప్పినా ఎం.బి.,బి.ఎస్. కు అవ కాశం వున్నది. పంచాయతీ ఎన్నికలలో—ప్రతి గ్రామానికి 50 మంది జనాభా వున్నచోట షెడ్యూల్డు ట్రయిబ్స్‌వారికి రిజర్వేషను వుంచవలసిందిగా కోరాను. షెడ్యూల్డు కాస్టు వారికి మాకు పోటీ పెట్టడంవల్ల, ఏ గ్రామంలో అయినా షెడ్యూల్డుకాస్టువారు ఎక్కువగా వుంటారు కాబట్టి ఆ విధానం మాకు వర్తించకుండా చేయాలని కోరాను. కాని తరుణం తప్పిపోయింది. ఇకమీదనైనా షెడ్యూల్డుకాస్టువారికి మాకు పోటీ పెట్టకుండా 50 మంది జనాభా వున్నచోట రిజర్వేషను యివ్వవలసిందిగా కోరుతున్నాను. మూడు, ఐదు ఎకరాలు వున్నవారికి రెండువేల రూపాయల లోను యివ్వడం, సబ్సిడీక్రింద 750 రు. లు మినహాయించడం, బావుల తవ్వకానికి యీ ఏర్పాటు జరుగుతోంది. రైతులకు 5, పది ఎకరాలు వుండ వచ్చు కాని హరిజనులకు, షెడ్యూల్డు ట్రయిబ్సువారికి వుండవు. అందువల్ల ఒకటిన్నర ఎకరాలున్న వారికి కూడ యీలోను యిచ్చే పద్ధతి వర్తింపజేయాలని కోరుతున్నాను. జగ్గయ్యపేట, నందిగామ తాలూకాలు మెట్టప్రాంతం. పేద ప్రజానీకం ఎక్కువ ధరలతో బియ్యం కొనుక్కోలేక యిబ్బందులు పడుతున్నారు. పల్లెప్రాంతాలలో కూడ చౌక డిపోలు పెట్టించి, పేద ప్రజానీకానికి సౌకర్యం కలిగించాలని కోరుతూ, యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి నమస్కారములు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె రాజమల్లు (చిన్నూరు) : అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాస ములో ఎడ్యుకేషను మీద 8 వ పేజీలో "Hon'ble Members are aware

that my Government have already announced the policy of providing free education to all girls studying in Government or Aided institutions ." అని వుంది. హైదరాబాదు, సికింద్రాబాదు సిటీలలో ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్స్ గవర్నమెంటు స్కూల్సు కంటే ఎక్కువే వున్నాయి 30-40 వున్నాయి. కాని, పొరపాటో ప్రమోగాని ఇందులో యిట్లా చెప్పడం సరైనది కాదు ప్రభుత్వం ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు యిదివరకు యిచ్చే ఎయిడ్ విత్‌డ్రా చేసుకున్నది. అసలు వారే, మీ ఎయిడ్ మాకు అక్కరలేదు అన్నారు. పిల్లల తలిదండ్రులకు మేము ఫీజు అధికం చేస్తున్నాము. ఆ ఫీజు యిచ్చేటట్లయితే మీ పిల్లలను వుంచవచ్చు, లేకపోతే మానిపించవచ్చు అని ఆ స్కూల్ నోటీసులివ్వడం జరిగింది. మరి గవర్నరుగారి ఉపన్యాసములో యిది ఎట్లా వచ్చింది ? మంత్రిగారికి తెలియదా ? లేక ఆఫీసరుకు తెలియదా ? ఇట్లా ఎందుకు జరిగిందో చెప్పాలి. ప్రయివేటు ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్సులో పిల్లలు ఎక్కువగా చదువుతున్నారు కాబట్టి, యిది గవర్నరుగారి ఉపన్యాసంలో పేర్కొన్న దానిని తు చ. తప్పకుండా అమలుచేయడానికి ప్రయత్నం చేయాలి. లేకపోతే గవర్నరుగారి ఉపన్యాసంనుంచి సరిచేయడానికి ఏర్పాట్లు జరగాలి ఇది పెద్ద పొరపాటు. ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు, ప్రభుత్వానికి జరిగిన కరస్పాండెన్సు చూడకుండా ఇట్లా వ్రాయడం పొరపాటైన విషయం. దీనిని గురించి మంత్రిగారు తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మార్చి, ఏప్రిలు నెలల్లో, పంచాయితీ ఎలక్షన్సు సందర్భములో—ప్రతిగ్రామంలో చిన్న. పెద్ద మర్చెంట్సు ధాన్యం హోర్డింగు చేసుకోవడంవల్ల లూటీలు జరిగే వాతావరణం ఏర్పడింది చిన్నరైతులు పెద్ద రైతులకు ధాన్యం అమ్మడం పెద్ద రైతులకు ప్రైస్ కాన్‌షస్‌నెస్ వచ్చి, ఎక్కువ ధరలు వచ్చినప్పుడు అమ్మాలనే ఉద్దేశంతోవున్నారు.

దానిని గురించి ప్రజలు ఎంత బాధపడ్డారో, ఎంత ఇబ్బంది పడ్డారో మేము చూచినాము, కాని ఆ సమయానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటో తెలియదు. సమయానికి సహాయం అయ్యేటటువంటి చర్యలు ఏవీ తీసుకోనందుకు విచారిస్తున్నాను. మనదేశంలో పంటపండలేదా ? ఆంధ్ర ప్రదేశ్‌లో 1962—63 లో కంటె 1963—64 లో 0.8 మిలియన్ టన్నులు పంట అధికంగా పండినట్లు లెక్క చూపిస్తున్నాము కాని మార్కెటులోనికి రావలసిన ధాన్యం రాలేదు. పోయిన సంవత్సరం మార్కెటులోనికి వచ్చిన ధాన్యం కంటె ఈ సంవత్సరం 27% తక్కువ వచ్చింది. ఎందువల్ల ? పెద్ద రైతులు. గ్రామాలలో వేల ఎకరాలు wet lands ఉన్నవారు ధాన్యం ప్రోగుచేసుకున్నారు. చిన్నరైతులవద్ద వుండింది కూడా వారే కొనుక్కొని ప్రోగుచేసుకున్నారు. ఇటువంటి కరువు పరిస్థితుల ఏర్పడినపుడు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సరియైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పంచాయితీ కమిటీ ఎన్నికలు గురించి చాలా మంది మాట్లాడారు. పంచాయితీ రాజ్యం కావాలని ఏమంచి

ఉద్దేశంతో, ఆశయంతో ఎన్నికలు జరుపుతున్నామో అదేమీ నెరవేరలేదు. మొన్న ఎన్నికలలో డబ్బు ముఖ్యమైపోయి మానవత్వం లేని ఒకవిధమైన డెమాక్రసీలో ఏ నియమం లేకుండా ప్రవర్తించడం జరిగింది. ఈ పరిస్థితులు ఇదే మాదిరిగా జరుగుతూంటే ఇటువంటి డెమాక్రసీ అక్కరలేదని ప్రజలు చెప్పవచ్చును. మనం ప్రజలకు ఇచ్చిన వోటును పూర్తిగా స్వతంత్రంగా ఉపయోగించుకోడానికి అవకాశం ఇచ్చామా అంటే ఈ వోటు మనం మనుష్యులకు ఇచ్చామా. లేక గొర్రెలకు ఇచ్చామా అనిపిస్తుంది. సాము రాని వాని చేతికి కత్తి ఇచ్చినట్లు మనం వారికి వోటు ఇచ్చాము. ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారనేది చూస్తే చాలా దుఃఖకరంగా ఉంది. ఏకొద్ది మందైనా నిజాయితీపరులంటే వారు చాలా అసహ్యించు కొంటున్నారు. గ్రామాల అభివృద్ధికై పంచాయితీరాజ్ కావాలని అనుకొన్నాము. కాని కేవలం power సంపాదించుకోడానికి power pockets create చేసుకోడానికి ఈ పంచాయితీ కమిటీలు ఏర్పడ్డాయి. లేనిపోని కులతత్వాల, ద్వేషాలు పెరిగిపోయి humanity లేకుండా savages కాలంలో మాదిరిగా జబర్దస్తీగా camps లో పెట్టి 15, 20 రోజులు తరువాత తీసుకురావడం ఎక్కడికు దారి తీస్తుందో మనం ఆలోచించాలి. ఇది అందరికి సంబంధించినది డెమాక్రసీలో విశ్వాసం ఉన్న వారందరికి సంబంధించినది. ఎవరికి వ్యతిరేకంగా స్వతంత్ర పోరాటం జరపామోవారే democratic institutions ఆక్రమించుకోవడం జరుగుతోంది. పేదవారు ఏమిచేస్తారు ? వారిని జబర్దస్తీ లాక్కొనిపోయి దొడ్లోపెట్టి 15, 16 రోజులు భార్యా పిల్లలనుండి వేరుచేసి వోటింగునాడు అయిదు నిముషాలు ముందుగా వోట్లు వేయడానికి పంపడం జరుగుతోంది. ఇది చాలా పొరపాటైన విషయం. కరప్షన్ గురించి అనేకం చెప్పారు, అందరూ చెబుతున్నారు. ఎన్నో కమిటీలున్నాయి, Anti Corruption Bureau వంటివి ఉన్నాయి, కరప్షన్ 50% అయినా తగ్గించడానికి revolutionery methods కొన్ని ఉన్నాయి, అవి అమలు చేయకుండా ఉండడంవల్ల కరప్షన్ ప్రతిచోట ఉంటున్నది, ఒక అప్లికేషన్ ఇచ్చారంటే శాసన సభ్యుడైనా ఎవరైనాసరే అది ఎన్ని stages దాటుతుందో అన్ని stages లోను పైరవీ చేసుకోవలసిందే. హైదరాబాదు కార్పొరేషన్‌లో ఒక పద్ధతి పెట్టారు, ఇల్లు కట్టుకునేందుకు పర్మిషన్ కావాలంటే రెండు మూడు సంవత్సరాలు అట్లాగే పడిఉండేది. డబ్బు ఇవ్వలేదని అట్టేపెట్టేసేవారు. 15 రోజులలో దానిపై పర్మిషన్ ఇవ్వాలని కమీషనర్ పెట్టడంతో కరప్షన్ చాలా తగ్గిపోయింది. అట్లాగే ప్రతి ఆఫీసులో 15 రోజులో నెలరోజులో time పెట్టి అప్లికేషన్ ఏమైనది చెప్పాలంటే పైరవీచేసుకోవడం తగ్గుతుంది. కరప్షన్ తగ్గుతుంది. అంతేకాని 100 కమిటీలు పెడితే ఏమిలాభం ? ఎక్కడకట్టవేయాలో అక్కడవేస్తే నీళ్లు ఆగుతాయి. ఆ విధంగా కరప్షన్ లేని administration ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

Motion of Thanks on the Address by the Governor

شری سلطان صلاح الدین اویسی ـــــــ مسٹر اسپیکر سر ـــــ آج گورنر صاحب کے خطبہ پر بحث جو ہو رہی ہے اوس کے متعلق میں یہ عرض کروں گا کہ انھوں نے اپنے خطبہ میں یقیناً ان عوامی مسائل کی طرف اشارہ کیا ہے جن سے آج عوام دوچار ہیں۔ اور جن کے حل کے لیے وہ بےچین ہیں۔ لیکن حقیقت یہ ہے کہ اس خطبہ میں اون مسائل کا کوئی حل نہیں بتایا گیا کہ حکومت نے ان مسائل کے حل کے لئے کیا اقدامات کئے۔ مثلاً آج ہم دیکھتے ہیں کہ اناج کی قیمتوں میں اضافہ ہو رہا ہے۔ بیروزگاری میں اضافہ ہو رہا ہے۔ ان مسائل کا حل کیا ہے نہیں بتایا گیا۔ بلکہ صرف یہ کہا گیا کہ ایک پبلک کمیشن قائم کیا جا رہا ہے اوس میں سب چیزیں آجائیں گی۔ رشوت خوری کم کی جائے گی وغیرہ۔ سوال یہ ہے کہ سردارکیروں سے متعلق و اس کمیشن کی رپورٹ کے بعد آخر آپ کس طرح اڈمنسٹریشن سدھاریں گے۔ ایک سیاسی جماعت کا آدمی کسی پولیس انسپکٹر سے یا کسی اور سے کوئی سفارش کرتا ہے جب وہ عہدہ دار سفارش قبول نہیں کرتا ہے تو اوس کا تبادلہ کر دیا جاتا ہے۔ ایسی حالت میں یہ شخص یہ سوچتا ہے کہ میرے تحفظات کیسے ہوں گے۔ میں خواہ کتنا ہی اچھا کام کروں اور رشوت نہ بھی لوں تو بھی میرا انجام کیا ہونے والا ہے معلوم نہیں۔ وہ یہ سمجھتا ہے کہ جب سیاسی قوت اور طاقت کے ذریعہ کام لیا جا سکتا ہے تو پھر میں کیوں رشوت حاصل نہ کروں۔ یہی وجہ ہے آج رشوت خوری میں اضافہ ہو رہا ہے۔ آپ غور فرمائیے کہ حیدرآباد میں اناج کی قیمتوں میں زیادہ سے زیادہ اضافہ ہو گیا ہے۔ سستے اناج کی دوکانات قائم کی گئیں لیکن وہ برابر نہیں چل رہی ہیں۔ آج یہ الزام لگایا جاتا ہے کہ ہم فرقہ پرست ہیں۔ میں اس مسئلہ کو چھیڑنا نہیں چاہتا تھا لیکن کل کی چیف منسٹر صاحب کی تقریر کے بعد مجھے بھی اس طرف آنا پڑا۔ انھوں نے کہا کہ مجلس اتحاد المسلمین کو ایک چھوٹی جماعت کہئے یا ایک بدنام جماعت کہئے۔ ہر شخص کو اختیار ہے کہ وہ جو چاہے کہے لیکن آپ جو کچھ بھی کہیں دلائل کے ساتھ کہیں۔ جو کچھ آپ کہیں حقائق کی روشنی میں کہیں جیسا کہ

Motion of Thanks on The Address by The Governor

میں کہتا ہوں کہ کانگریس ایک بدنام جماعت ہے۔ اُوس کا ثبوت میں آپ کے سامنے پیش کرتا ہوں۔ حلقہ جام باغ کے سابق کانگریسی رکن بلدیہ شری بدھ رام گپتا اور دوسرے کانگریسی میونسپل کونسلروں نے رشوت کھانے کے لئے کیا سنڈیکیٹ نہیں بنایا تھا۔ کیا اون کے کھاتوں میں رشوت کی رقم نہیں تھی۔ کیا اون کے ہی کھاتوں میں گستہ داروں کی دی ہوئی رشوت کی رقم نہیں تھی۔ اس کے باوجود بھی آپ کہتے ہیں کہ مجلس اتحاد المسلمین کو ایک بدنام جماعت کہئیے یا مشہور جماعت کہئیے۔ کیا کانگریس نے اون کو ٹکٹ نہیں دیا۔ جنھوں نے ایک لڑکی کا اغوا کیا تھا اور دو سال جیل بھگتی۔ مجلس نے ایسے لوگوں کو ٹکٹ نہیں دیا۔ وہ شخص جس نے گرمبہ بیچا تھا اور جس کا کیس ابھی عدالت میں چل رہا ہے اوس کو کانگریس نے ٹکٹ دیا۔ کیا مجلس نے کسی ایسے آدمی کو ٹکٹ دیا۔ کیا کانگریس نے ایسے شخص کو ٹکٹ نہیں دیا جس کا فوٹو سنا کوں پر ہے اور جس نے سیکلیں چرائی ہیں۔ پھر بھی ہم پر یہ الزام لگایا جاتا ہے کہ یہ ایک بدنام جماعت ہے یا مشہور جماعت ہے۔ آپ حقائق کی روشنی میں چلیے۔ دلائل کے ساتھ آئے تو میں اوس کو قبول کرنے کے لئے تیار ہوں۔ لیکن اگر شان چیف منسٹری میں کچھ کہنا چاہتے ہیں تو میں کہوں گا کہ ہمارے منہ میں بھی زبان ہے۔ ہم بھی بہت کہہ سکتے ہیں۔ گورنر صاحب نے اپنے خطبہ میں اس بات کی طرف اشارہ کیا ہے کہ ہم نے پاکستان سے آئے ہوئے لوگوں کو بسایا اور اون کی امداد کی۔ واقعی یہ ایک بڑی اچھی چیز تھی کہ آپ نے مظلومین کی امداد کی۔ اس امداد پہ سارا ہندوستان مشکور رہے۔ میں بھی مشکور ہوں لیکن اس میں دوسرا سوال یہ پیدا ہوتا ہے کہ جب رورکیلا جمشید پور اور بنگال میں فسادات ہوئے تو آندھرا پردیش کی حکومت نے کیوں اُن کی کوئی مدد نہیں کی۔ جس وقت آپ کے سامنے جنرل الکشن تھا تو اوس وقت آپ

Motion of Thanks on the Address
by the Governor

نے جبل پور کے لئے (۵۰) ہزار روپیہ دیئے محض اس لئے دیئے کہ مسلم ووٹس حاصل کئے جائیں۔ لیکن اس وقت کوئی الیکشن سامنے نہیں تھا اس لئے اون لوگوں کی مدد نہیں کی گئی۔ حالانکہ وہ بھی ہندوستان کے باشندے ہیں وہ بھی ہندوستان کو ٹیکس ادا کرتے ہیں۔ میں پوچھنا چاہتا ہوں کہ ان لوگوں کے لیے آندھرا پردیش کی حکومت نے کیا کیا۔ اس کے برخلاف مہاراشٹر کی حکومت نے بلانکٹوں اور دوسری چیزوں سے اون کی امداد کی۔ لیکن حکومت آندھرا پردیش نے کچھ نہیں کیا۔ آپ اعداد و شمار کی روشنی میں بتائیے کہ فرقہ پرست کون ہے اور قوم پرست کون ہے۔ آپ ایک کمیشن بٹھائیے۔ ایک کمیٹی بٹھائیے اور تحقیقات کیجئے۔ کیا وجہ ہے کہ ایک حلقہ میں ایک کانگریسی ممبر (۱۷) سال سے ممبر منتخب ہوتا آرہا ہے جہاں پر مسلم آبادی ہے۔ جو مسلم محلے ہیں وہاں تو سمنٹ روڈ نہیں بنائی جاتی۔ جہاں پر چھ فیٹ چوڑی سڑک ہے وہاں تو سمنٹ روڈ بنائی جاتی ہے لیکن جہاں ۶۰ فیٹ چوڑی سڑک ہے لیکن وہ سڑک مسلم محلہ میں ہے تو اوس کو سمنٹ روڈ نہیں بنایا جاتا۔ (۵۰) ہزار روپیہ خرچ کر کے سلطان بازار میں ٹھنڈے پانی کا پیاو گھر بنایا جاتا ہے لیکن مسلم محلوں میں ٹھنڈے پانی کا انتظام نہیں کیا اون لوگوں کو ٹھنڈا پانی پینے کا حق نہیں ہے۔ کیا وہ لوگ آپ کے ٹیکس دہندہ نہیں ہیں۔ آپ اعداد و شمار کی روشنی میں بتائیے کہ کانگریسی اراکین جو منتخب ہوئے ہیں انھوں نے مسلم محلوں میں کیا کیا کام کیا۔ کہا جاتا ہے کہ یہ سیکولر اسٹیٹ ہے۔ لیکن سوال یہ پیدا ہوتا ہے کہ سیکولر اسٹیٹ ہونے کی گواہی کون دے۔ جب تک چھ کروڑ مسلمان یہ نہیں کہتے ....

Motion of Thanks on the Address
By the Governor

مسٹر ڈپٹی اسپیکر۔ کارپوریشن کی منظوری سے یہ کام کئے جاتے ہیں۔

شری سلطان صلاح الدین اویسی۔ کارپوریشن کی منظوری سے ہی کئے جاتے ہیں؛ میں بھی کارپوریشن کا ممبر ہوں۔ کارپوریشن کا ایک ممبر ایک ریزولیشن پیش کرتا ہے اور کہتا ہے کہ میں ان جگہوں پر یہ کام کرنا چاہتا ہوں لیکن اوس کو موقع نہیں دیا جاتا۔ لیکن جب ایک کانگریسی ممبر یہ کہتا ہے کہ یہاں سمنٹ روڈ ہونا چاہیے تو اوس کو موقع مل جاتا ہے۔ اس لئے میں کہوں گا کہ آپ ایک کمیٹی بٹھایئے۔ اور تحقیقات کیجئے کہ کیوں مسلم محلوں میں سمنٹ روڈ نہیں بنائی جاتی۔ کیوں وہاں ڈرینج نہیں لایا جاتا۔ کیوں وہاں ٹھنڈے پانی کے گھر نہیں بنائے جاتے۔ سکندرآباد کے کٹے کو خوبصورت بنانے کے لیے آپ (۳۵) لاکھ روپیہ خرچ کرتے ہیں اور پھر سوشلزم کا نعرہ لگاتے ہیں۔ لیکن پرانے شہر کی حالت آپ جاکر دیکھئے۔ مسٹر اسپیکر سر مجھے دو تین منٹ کا موقع اور دیا جائے یہ مسلم مسائل ہیں جن کو میں پیش کرنا چاہتا ہوں۔ یہ کہا جاتا ہے کہ ہندوستان ایک سیکولر اسٹیٹ ہے لیکن میں کہوں گا کہ جب تک ہندوستان کے چھ کروڑ مسلمان اس بات کی گواہی نہیں دیں گے دنیا اس کو تسلیم نہیں کرسکتی کہ ہندوستان سیکولر اسٹیٹ ہے۔ آپ غور فرمائیے کہ ایک وزیر صاحب کس طرح اپنی وزارت کا فائدہ اٹھاتے ہیں۔ پولیس ایکشن میں جاکر نواب میر احمد علی خان صاحب وورکس کو روک دیتے ہیں۔ ایک کانگریسی رکن بلدیہ خود اپنے ہاتھ سے ٹنڈر لکھتا ہے اور اوس کے پاس چھ سو ووٹ آجاتے ہیں۔ آپ بتائیے کہ پھر وہاں دوسرا امیدوار کیوں ناکام نہ ہو۔ آپ نے بیلٹ پیپر کے ذریعہ نہیں

Motion of Thanks on the Address by the Governor

بلکہ بلٹ کے ذریعہ ووٹ حاصل کیا۔ آج حکومت بلٹ کے ذریعہ اور اپنے اقتدار کے ذریعہ الکشن لڑ رہی ہے۔ بیلٹ پیپر پر آپ مہر نہیں لگاتے ہیں اور جب ووٹرس ووٹ دینے جاتے ہیں تو یہ کہہ کر کہ ان پر مہر نہیں ہے ان کو ان ویالڈ کر دیا جاتا ہے۔ اگر طاقت مجھے بھی دی جائے اور اقتدار مجھے بھی دیا جائے تو میں دعوی کے ساتھ کہہ سکتا ہوں کہ ایک کانگریسی بھی رکن بلدیہ منتخب نہیں ہو سکتا۔ سکھوں کے گردواروں کی آج کیا حالت ہے وہاں جا کر دیکھئے۔ میں نے خود جا کر دیکھا ہے کہ اون کی کیا حالت ہے۔ لیکن اوس کی طرف آپ کی توجہ نہیں ہوتی۔ آج تک بھی تارن کی مسجد کا چالان پیش نہیں کیا گیا۔ اوس مسجد کو شہید ہو کر کافی عرصہ ہو گیا لیکن آج تک چالان پیش نہیں کیا گیا۔ الکشن کے سلسلہ میں منسٹر صاحب سرکاری موٹر میں آتے ہیں۔ کیا یہ چیز جائز ہے۔ وہ چاہتے تو پرائیوٹ موٹر میں آ سکتے تھے۔ آپ نے اتنے سال کے عرصہ میں کیا کام انجام دیا ہے میں پوچھنا چاہتا ہوں۔ اس کے باوجود کہا جاتا ہے کہ بڑے بڑے کام کئے گئے۔ آپ کہتے ہیں کہ آپ قوم پرست ہیں۔ آپ نے کیا قوم پرستی کی۔ بتائیے کہ سنہ ۱۹۴۷ء کے بعد سے آپ نے آج تک کتنے لوگوں کو ملازمتیں دی ہیں۔ آپ اعداد و شمار کے ساتھ بتلائیے۔ میں نے اس تعلق سے اسمبلی میں سوال کیا تھا لیکن بعض وجوہات کے تحت وہ نہیں آسکا میری تقریر کا جواب دینے کے لیے جن صاحب کو بھی تیار کیا گیا ہے میں اون سے کہوں گا کہ وہ اعداد و شمار کی روشنی میں بتلائیں کہ اپنی کانسٹی ٹیونسی میں اور خصوصاً مسلم محلوں میں کونسے کام انجام دیئے گئے۔ ایک کمیٹی

Motion of Thanks on the Address by the Governor

بٹھا کر اس کی تحقیقات کیجئے اور بتلائیے۔ کہا جاتا ہے کہ یہاں فرقہ واریت ابھر رہی ہے۔
پھر جمشید پور اور رور کیلا میں کیوں فسادات ہوئے۔ وہاں تو مجلس اتحاد المسلمین نہیں تھی۔
وہاں کے لوگوں نے تو کانگریس کو ٹکٹ دیا تھا۔ آج ہندوستان میں تالاب اور دریاؤں
کے پانی کی قیمت ہے لیکن مسلم خون کی قیمت نہیں ہے۔ میں اپنی تقریر ختم کرنے سے پہلے یہ
کہوں گا کہ آپ جو کچھ بھی کہیں اعداد و شمار کی روشنی میں کہیں ——

P.T.O

శ్రీ ఎ. పి. వజ్రవేలుసెట్టి : అధ్యక్షా. గవర్నరుగారు తన ప్రసంగంలో అనేక విషయాలను గురించి చెప్పారు. అన్నిటిని గూర్చి దాదాపు సంతృప్తి పడ్డారు. పంచాయతీరాజ్ గురించి వివరించి దానిని గురించికూడా ఆయన సంతృప్తిపడ్డారు. ఎందుకంటే అది ఒక పెద్ద ఎత్తుగా జరిగిందనీ ఏకువేల పంచాయతీలలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారనీ అందుచేత భవిష్యత్తు ఆశాజనకంగా ఉందనీ ఆయన చెప్పారు. కాని నిజంగా కొంత లోతుగాపోయి ఆలోచన చేసినప్పుడు ఈ సంతృప్తికి ఏ మాత్రం కారణంలేదు. పంచాయతీరాజ్ గురించి గాంధీగారు రామరాజ్యము బదులు పంచాయతీ రాజ్యంగా రూపొందిస్తున్నామన్నారు. ఆ విధముగా అంతా ఆశించాము. కాని నిజంగా జరిగింది ఏమిటి? పంచాయత్ రాజ్‌లో పంచభూతాలులేచి నటరాజ తాండవం ఆడుతున్నట్లు కనిపించింది. సభ్యులు అనేకమంది చెప్పారు. ఎంత అనైక్యత వచ్చిందో, ఎంత స్వార్థం పెరిగిందో, ఎంత అధికార వాంఛ హెచ్చయిందో, మధువు ఎంత విచ్చలవిడిగా ప్రవహించిందో చాలామంది చెప్పారు. మనం చాలా విచారించవలసిన పరిస్థితిగా ఉంది. గాంధీజీగారు ప్రజలు, ప్రభుత్వం, అన్ని పార్టీలవారు గ్రామాలలో సౌభాగ్యం పెంపొందుతుందని ఆశించగా ఆచరణలో ఫలితం దక్కలేదు. దానికి కారణం కనిపెట్టి విరుగుడుకూడా చూడవలసి ఉంది. నాకు తవబడ్డది ఏమిటంటే దానిలో రాజకీయాల ప్రవేశపెట్టకూడదని ఎంత ప్రయత్నం చేసినప్పటికి చట్టంలో ఉన్న కొన్ని షరతులనుబట్టి వద్దన్నకూడా రాజకీయాలు గ్రామాలవరకు ప్రాకుతున్నాయి. ఒక లింకు చట్టంలో ఉంది. పంచాయతీ సభ్యులలో ఒకడు పంచాయతీ అధ్యక్షుడు అవుతాడు, పంచాయతీ అధ్యక్షుడు సమితిలో సభ్యుడుగావస్తాడు. తరువాత అధ్యక్షుడుగా రావడానికి వీలవుతుంది. జిల్లా పరిషత్తుకి వచ్చినప్పుడు ఈ సమితి అధ్యక్షులే సభ్యులుగా ఉంటారు. వారివోటుతోనే జిల్లాపరిషత్తు అధ్యక్షుడుగా ఎన్నిక కావలసివస్తుంది.

(Mr. Speaker in the chair)

అంతే పంచాయతీ సభ్యుని దగ్గరనుంచి జిల్లా పరిషత్తు అధ్యక్షుని వరకు లింకు ఏర్పడినదానివల్ల మనకు ఏదో గ్రామాలలో తగాదాలు రాకుండా చేయవచ్చు రాజకీయాలు రాకుండా చేయవచ్చు జిల్లాపరిషత్తు స్థాయిలో మాత్రం రాజకీయాలను దూరంగా ఉంచలేము. జిల్లాపరిషత్తు అధ్యక్షులుగా రావాలని కోరిక పెట్టుకున్నవారు, ఆశించే పార్టీలు వారిచేతిలో ఏ సభ్యులు అనుకూలంగా ఉంటా

రని ఆలోచనచేస్తూ సమితులలో ప్రవేశిస్తున్నారు. సమితి అధ్యక్షులను తమకు అనుకూలంగా ఉన్నవారిని ఎన్నుకునేవారు. సభ్యులుగా రావాలని పంచాయతులలో ప్రవేశిస్తున్నారు ఆ విధముగా లింకు పర్పడిన దానివల్ల మనం రాజకీయాలు వద్దన్నా గ్రామాలవరకు ప్రవేశించాయి. లింకులు తెగగొడితే తప్ప అవాంఛనీయ పరిస్థితులు చక్కబెట్ట వీలుకాదని గట్టిగా అభిప్రాయపడుతన్నాను. పొరుగు రాష్ట్రమయిన మదరాసులోకూడా కొంత అనుభవం పొందిన తరువాత చట్టంలో ఉన్న లింకును పోగొట్టేశారు. అన్నిటికి డైరెక్టు ఎలక్షను పెట్టారు. పంచాయతి అధ్యక్షునికి డైరెక్టు ఎలక్షను సమితి అధ్యక్షునికి డైరెక్టు ఎలక్షను ఎట్లా జరుగుతుందంటే వోటరుకు మూడు వోట్ల కాగితాలు యిస్తారు. ఒక వోటుతో పంచాయతిలో వార్డు సభ్యుని ఎన్నుకొనడానికి ఉపయోగిస్తారు, రెండవ దానిని పంచాయతి అధ్యక్షుని ఎన్నుకోవడానికి ఉపయోగిస్తారు. మూడవ దానితో సమితి అధ్యక్షుని ఎన్నుకోడానికి ఉపయోగిస్తారు. డైరెక్టుగా ప్రజలలోనుంచి పెట్టినదానివల్ల జిల్లా, సమితి, పంచాయతి గ్రామానికి లింకులు తెగగొట్టినదానివల్ల ఇంత అధ్వానంగా కాలేదు. అందువల్ల మనంకూడా చట్టాన్ని సవరించుకుంటే బాగా ఉంటుంది లేకపోతే పంచాయత్ రాజ్యం ప్రజలను నాశనంచేసి అనైక్యత వ్యాపింపచేసి మొత్తం అంతా నాశనం అవుతుందని భయపడుతున్నాను

47% పంచాయతీలు ఏకగ్రీవముగా ఎన్నకోబడినవి అని వారు చెప్పారు. అది ప్రత్యేకముగా చూసినపుడు సంతృప్తిగా ఉంటుంది కాని 1959లో జరిగిన ఎన్నికలలో 90,95% వరకు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినవి ఈ నాడు 47% వచ్చింది అంత ఆ ఐక్యత చాలావరకు తగ్గిపోయింది అని చూపేదానికి బదులు 47% వచ్చినదని తృప్తి పొందడము వాస్తవాన్ని చూపే పరిస్థితికాదు. ఈ విధముగా తృప్తి పడటము సరికాదని అనుకొంటాను. పంచాయతీ రాజ్యము నడిచే విధానము సంతృప్తికరముగాలేదు. పంచాయతీలను reorganise చేయాలని proposals వచ్చినవి దానిని గురించి ఆలోచన చేశాము, ఇప్పుడున్న పంచాయతీలు చిన్నవిగా వున్నాయి. కాబట్టి పెద్దవి చేయాలని మొదట చెప్పారు దానికి రూల్సును frame చేశారు. D. P. O. లకు ఉత్తర్వులు జారీచేశారు. వారు గ్రామ గ్రామాలకు వెళ్ళి 2,3 పంచాయతీలను ఒక పెద్ద పంచాయతీగా చేసే దానికి 3, 4 నెలలు పనిచేశారు మరల అది సరికాదని అప్పుడల చేయాలని ఉత్తర్వు వచ్చింది. ఉన్న పంచాయతీలను పెద్దవిగా చేయడములేదు. చిన్నవిగా చేయాలని ఉత్తర్వులను issue చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారము 2, 3 నెలలు మరల

చిన్నవిగా చేయడానికి ప్రయత్నము చేసారు. ఇవన్నీ కాగితాలపైన వున్నాయి. కాని, కలహండి, విడతీయండి, అంటే గ్రామాలలో ఎంత గందరగోళము జరుగుతుందో, ఆలోచించాలని కోరుతున్నాను ఇలా వుంటే తుగ్లక్ రాజ్యముగా వుంటుంది. అందువల్ల నిర్దుష్టమైన ఒక పాలసీ గవర్నమెంటుకు వున్నదా అనేది ఆలోచించాలి. మొత్తము 440 సమితులున్నవి. పెద్ద సంఖ్యలో వున్నవని, దాని వల్ల నష్టముగా వుందని, పెద్దవిగా చేస్తే 2 కోట్ల రూపాయలు పొదుపుచేయ వచ్చును అనుకొన్నాము. దానికి High Power Committee ని వేశారు వారు ఒక రిపోర్టును ఇచ్చారు. సూత్రీకరణలు చేశారు. 290 బ్లాక్సుకి తగ్గిస్తే సరిపోతుందని అన్నారు. High power Committee వారు చేసిన తీర్మానాలను కాబినెట్ లో discuss చేశారు, ఎందుకో కాని ఇంకొక 15 Blocksని పెంచారు. ఏ basis పైన పెంచారో తెలియదు వారికి కావలసినవారికి ఒకరికో, ఇద్దరికో, స్థానాలు లేకుండా వున్నట్టయితే వారికి కావలసిన విధముగా దానిని సరిదిద్దారు. దానితో సరిపుచ్చుకొన్నారా అంటే లేదు. కేంద్రమంత్రి S. K. Dey వచ్చి ఏమి సలహా ఇచ్చారోకాని ఇంకొక 15 పెంచి మొత్తము 321 blocks అంటున్నారు. High Power Committee తీర్మానాలను అమలులో పెట్టకుండా స్వంత లాభాల కోసము పార్టీ లాభాముకోసము చేసినందువల్ల అనేక writ petitions వచ్చి, గందరగోళము జరుగుతోంది.

ఇక ఆర్డినెన్సు విషయము ఆర్డినెన్సును issue చేసే అధికారము అసెంబ్లీ సెషన్‌లో లేనపుడు గవర్నరుకువుంది. లేదనిచెప్పను. ఈ ఆర్డినెన్సును చట్టముగా చేయువలసినవారు అసెంబ్లీ సభ్యులు. ఈ ఆర్డినెన్సు వివరాలు కాని, దాని నకలు గాని అసెంబ్లీ సభ్యులకు పంపలేదు. ప్రభుత్వమువారు చెప్పవచ్చు, గెజట్ లో వేస్తాము తీసుకోండి అని. కాని గెజట్ ఎప్పుడు వస్తుంది. అది 3 వారాలకో 4 వారాలకో వస్తుంది. May మధ్యలో ఆర్డినెన్సును issue చేశారు. మా పరి పత్తులో nominations వేసే రోజుకుకూడా ఆ ఆర్డినెన్సు నకలు రాలేదు, 16వ తారీకు గెజట్ చూస్తే దానిలోవుంది. మాదోటివాళ్ళము చూసుకొంటాము. nominations వేసే రోజునుంచి ఓటింగు జరిగే రోజుకు 15 రోజుల time వుండాలని వుండి అనేది చట్టములో వుంది. కాని సవరించారు. ప్రత్యేక పరిస్థితులలో 5 రోజులు చేసుకొవచ్చు అంతకంటే తక్కువ చేసుకోవచ్చు అక్కడ ఎవ్వరికి ఈ విషయాలు తెలియవు. శాసన సభ్యులము కాబట్టి చట్టము చేసే బాధ్యత కల్గిన వారము కాబట్టి B. D O. వద్దకు వెళ్లి కాయుకొని

వుండి "ఏదో అవసర చట్టము వచ్చిందట మీకు తెలుసునా, కాపీలు ఉన్నవా" అని అడగవలసిన దుర్గతి పట్టినది. అందువల్ల ఆ పరిస్థితులను చక్క పెట్టాలి ఆర్డినెన్సును issue చేసిన మరునాడే దాని కాపీలను అసెంబ్లీ సభ్యులకు పంపే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇక జిల్లాపరిషత్తులు పనికి రానివిగా తయారైనవి. అక్కడున్న ఎజండా చూస్తే చాల అవహేళనగా వుంటుంది. To approve, To ratify అని వుంటుంది. Standing Committees లో చేసిన వాటికి ముద్రవేసే రీతిగా వుంటుంది. దానివల్ల ప్రయోజనములేదు. ప్రజల డబ్బు దండుగ అయిపోతున్నది. అందువల్ల జిల్లా పరిషత్తులను రద్దుచేస్తే మేలేమో ఆలోచించాలని కోరుతున్నాను.

విద్యావిషయము చూస్తే సంతృప్తికరముగా లేదని చెప్పవలసి వుంటుంది. పరిస్థితులను అవగాహన చేసుకొన్నట్లుగా కన్పించదు. 2100 సెక్షన్సును కొత్తగా ఏర్పాటు చేస్తాము అని అన్నారు. దానికి కావలసిన buildings కాని, టీచర్సు కాని, text books గాని, laboratory equipment గాని సరఫరా చేయడానికి ఆలోచన వుందా అంటే దాన్ని గురించి ఒక్క మాటకూడ అందులోలేదు. Education గురించి చర్చించినపుడు డబ్బు చాలదు అని అనుకొంటున్నాము కాని కొత్తగా సెక్షన్సును పెడుతున్నాము కాని విద్యార్థులు కూర్చొనేదానికి గాని, టీచర్సును గాని వేయకుండా ఏదో ప్లానులో ఇన్ని సెక్షన్సును ఏర్పాటు చేశాము అని చెప్పి తృప్తి పడడానికి తప్ప నిజముగా విద్య అందరికీ అందుబాటులో వుండే విధముగా కాని, సరిగా లభ్యమయ్యే విధంగా గాని సూచనలు చేయలేదని మనవిచేస్తున్నాను. కాబట్టి విద్యకు కావలసిన డబ్బును కేటాయించాలని కోరుతున్నాను.

Old age pensions. మా జిల్లానుంచి అనేక అప్లికేషన్సు పెట్టడము జరిగింది. కలెక్టరు ఆలోచన చేసి ఉత్తర్వులు ఇచ్చేదానికి అధికారము వుంది అని అన్నారు. ఇదివరకు గవర్నమెంటుకు అధికారము వుండేది ఇప్పుడు కలెక్టరుకు దఖలు పరిచామని అన్నారు. మా జిల్లానుంచి 500 అప్లికేషన్సు పంపితే ఒక్కటీ sanction అయినట్లు కన్పించదు. సోషల్ వెల్ ఫేర్ స్టేటు అనుకొంటూ అటువంటి రూల్సు చేసుకొంటూ ఆచరణలో ఒక్కటి sanction కాలేదని అంటే ఎందుకు ఈ దండుగమారిపని అని అడగవలసి వస్తున్నది. Electricity workers గురించి ఒక మాట చెప్ప వలసివుంది. వారు strike చేసి withdraw చేశారు గవర్నమెంటు intervene అయి కొన్ని assurances ఇచ్చిన తరువాత withdraw చేశారు. ఒకనెల అయినది సహృదయముతో ఆలోచన చేస్తాము అని చెప్పారు కాని ఇంతవరకు చేయనట్లుగా కన్పిస్తున్నది. మరల workers strike చేస్తారనే భయమువుంది; ఏ పరిస్థితులను నివారించడానికి assurance ఇచ్చారో, దానిని నిలబెట్టుకోడానికి ప్రయత్నము చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

Motion of Thanks on the Adderss by the Governor

شری ایم۔ ہاشم ۔۔۔۔ مسٹر اسپیکر سر ۔۔۔ میں گورنر صاحب کے خطبہ پر بحث کرتے ہوئے عالی جناب کے سامنے اور ہاؤز کے سامنے چند چیزیں لانا چاہتا ہوں۔ اس میں شک نہیں ہے کہ تعلیم کی ترقی کے سلسلہ میں حکومت کی جانب سے بہت کچھ سہولتیں دی گئیں ہیں لیکن اس کے باوجود بھی آج ہمارے شہر میں تعلیم حاصل کرنے کے سلسلہ میں جو دقتیں ہیں وہ میں ہاؤز کے سامنے رکھنا چاہتا ہوں ۔ ایک تو اسکولوں کے لیے عمارتوں کا مسئلہ ہے۔ موجودہ عمارتیں نہ صرف بوسیدہ ہیں بلکہ ان ہائیجنک بھی ہیں۔ ایک طرف تو بوسیدہ ہونے کی وجہ سے بچوں کی جان کا خطرہ ہے اور دوسری طرف ان ہائیجنک ہونے کی وجہ سے ان کی صحت متاثر ہونے کا اندیشہ ہے۔ یہ چیز مسلسل ہم کئی دنوں سے دیکھتے آرہے ہیں۔ داخلہ کے سلسلہ میں بھی کافی دقتیں ہیں۔ اور اب تو یہ حال ہے کہ جس طرح سینما گھروں، مثلاً دوسرے مقامات پر کیو لگا رہتا ہے اسی طرح اسکولوں میں بھی کیو لگا رہتا ہے۔ اور بچوں کے ماں باپ دفاتر جاتے ہوئے اپنے کاروبار پر جاتے ہوئے (؟) بچوں کو لے کر آتے ہیں۔ ایک اور پرانا اور دیرینہ مسئلہ جو حل طلب ہے وہ ٹیچرس کی بیاری کا ہے۔ اس سے پہلے بھی ہمارے نیلم سنجیوا ریڈی صاحب نے اس ہاؤز میں اس کا ذکر کیا تھا۔ پرائیوٹ انسٹی ٹیوشنس میں جو تعلیم ہوتی ہے وہ سرکاری مدرسوں کی تعلیم سے زیادہ بہتر ہوتی ہے۔ اس کی صاف وجہ یہ ہے کہ پرائیوٹ انسٹی ٹیوشنس کے ٹیچرس کو زیادہ تنخواہیں دی جاتی ہیں۔ وہاں زیادہ سہولتیں دی جاتی ہیں۔ یہ سہولتیں سرکاری مدرسوں سے کئی گنا زیادہ بہتر ہوتی ہیں۔ اس لئے میں یہ کہوں گا کہ اس تعلق سے حکومت کو جلد از جلد کچھ نہ کچھ کرنا پڑے گا۔ تاکہ کم از کم وہاں جس ڈھنگ سے تعلیم ہوتی ہے سرکاری مدرسوں میں بھی ہوا کرے۔ یہی وجہ ہے کہ یہ بچے جب انٹرویو کے لئے جاتے ہیں تو یہ

Motion of Thanks on The Address by The Governor

نہیں بتا سکتے کہ تاج محل کیا ہے قطب مینار کیا ہے سیکولرزم کیا ہے ڈیموکریسی کیا ہے۔ جو بچے خاص اسکولوں میں تعلیم حاصل کئے ہوئے ہوتے ہیں وہ سیکولرزم کے بارے میں بات کر سکتے ہیں ڈیموکریسی کے بارے میں بات کر سکتے ہیں۔ کلکتہ میں اور رورکیلا میں اور جمشید پور میں کچھ واقعات ہوتے ہیں تو اوس کا آندھرا پردیش اسمبلی سے کیا تعلق ہے وہ بھی بتا سکتے ہیں۔ میں یہ بتلانا چاہتا ہوں کہ ہمارے اسکولوں میں تعلیم ٹھیک ڈھنگ سے نہیں ہوتی۔ لیکن پرائیویٹ مدرسوں میں وہاں کے ٹیچرس اچھے ڈھنگ سے پڑھاتے ہیں۔ لیکن سرکاری مدرسوں کے ٹیچرس کی سیالریز کم ہوتی ہیں۔ اس کے علاوہ وہ قرض میں مبتلا رہتے ہیں اون کی خود کی پریشانیاں رہتی ہیں اسلئے وہ برابر توجہ نہیں دے سکتے۔ ایسی صورت میں بچے کسی خاص کھیل میں لگ جاتا ہے اور وہ سمجھتا ہے کہ میں جس ڈھنگ سے جا رہا ہوں وہی ٹھیک ہے۔ اس لئے یہ نہیں بتا سکتا کہ سیکولرزم کیا ہے ڈیموکریسی کیا ہے۔ میں ان چیزوں کو ہاوز کے سامنے لانا نہیں چاہتا تھا اور ان باتوں پر بحث کرنا نہیں چاہتا تھا لیکن میرے سامنے ایک چیز آئی ہے۔

اولڈ ایج پنشن کے تعلق سے میں یہ کہوں گا کہ آج گورنمنٹ ہزاروں لاکھوں روپیہ ضعیفوں کو بیواؤں کو دے رہی ہے۔ لیکن ایسی حکومت کو کچھ لوگ کہتے ہیں سیکولر حکومت نہیں ہے بلکہ فرقہ پرست حکومت ہے۔ آج غریب بیواؤں کو معذوروں کو ہزاروں لاکھوں روپیہ دیا جا رہا ہے۔ سارے شہر میں ترقی کے کام ہو رہے ہیں جس کا پتہ اخبارات کے دیکھنے سے چل سکتا ہے۔ کچھ دن پہلے جس شہر نے (۲۵) فرقہ پرستوں کو بھیجا تھا آج بمشکل ۱ یا ۲ کو بھیجا ہے۔ پھر بھی یہ الزام لگایا جاتا ہے کہ یہ حکومت سیکولر حکومت نہیں ہے۔ میں مانتا ہوں کہ بعض مقامات پر کچھ چیزیں

Motion of Thanks on the Address
by Governor

ہوئی ہیں لیکن اوس کو دور کرنے کی کوشش کی جا رہی ہے۔ اور ہماری کانگریسی حکومت اُن کو نکالنے کی کوشش کر رہی ہے۔ کانگریس پر آج فرقہ پرستی کا الزام لگایا جاتا ہے اگر کانگریس فرقہ پرست ہوتی تو خود صاحب موصوف کا وجود اسمبلی میں کیسے رہتا۔ یہ سمجھ میں آنے والی بات نہیں ہے۔ آپ نے خود میری کانسٹی ٹیونسی اور میرے حلقہ انتخاب میں جا کر اسپیچ دی۔ آپ کی ساری تقریریں اسی قسم کی تھیں جیسی کہ آپ نے اسمبلی میں کی۔ لیکن اس کے باوجود میرے حلقے کے رہنے بسنے والے سارے ہندوؤں نے آپ کی تقریروں کو برداشت کیا۔ وہاں پر ایک بھی انسیڈنٹ نہیں ہوا۔ کیونکہ وہاں پر پولیس کا معقول انتظام تھا۔ قانون کو پوری طرح سے عمل میں لایا گیا تھا۔ راگھوریڈی صاحب دن رات وہاں رہتے تھے۔ وہاں پر دو دو پولیس کی ویانس رکھی گئی تھیں۔ ان ساری چیزوں کے باوجود یہ کہا جاتا ہے کہ ہماری حکومت فرقہ پرستی سے کام لے رہی ہے۔ یہ الگ بات ہے کہ جمشید پور میں کیا ہوا۔ کلکتہ میں کیا ہوا۔ سنٹرل گورنمنٹ نے اس کے لیے کروڑوں روپیہ کا فنڈ قائم کیا ہے ــــ

اب کئی کروڑ روپیہ کے فنڈ اس سنٹرل گورنمنٹ دی ہے۔ ہمارے ہمایوں کبیر صاحب کے بعد کئی ایسی چیزیں ہوئی ہیں۔ ہم کو ایک کروڑ کا الاٹمنٹ ہوا ہے۔ یہیں پانسو دو ہزار رفیوجیز دیئے ہیں کہ ان کے بارے میں دیکھو۔ اس طریقہ سے سنٹرل گورنمنٹ بوجھ ڈالتی ہے۔ وہ بوجھ نہ ڈالنے کے علاوہ جو کچھ بھیجا ہے بھیجا ہے۔ مگر یہ لنک کرنا کہ جنرل الکشن کے وقت پچاس ہزار روپیہ دیئے گئے تھے ــــ کیوں صاحب بلدیہ کے الکشن کے لئے بھی دے سکتے تھے ــــ لیکن اس طرح بلدیہ کے چناؤ میں تقریر کرنا اور چیز ہے اور جنرل الکشن میں تقریر کرنا اور چیز ہے۔ مگر ہاوز

Motion of Thanks on the Address
by the Governor

کے سامنے بھی آکر یہ چیزیں کہی جائیں تو ہاوز یہ غور کر سکتا ہے کہ آج جبکہ ہمارے ہر دلعزیز وزیر اعظم پنڈت جواہر لعل نہرو نے جس سدہانت کے پرچار (   ) کے لئے اپنی جان دی ہے اس کے بعد بھی ایسے ایوانوں میں ایسی تقاریر ہو سکتی ہیں تو آپ سوچ سکتے ہیں کہ جو لوگ گلی کوچوں میں رہتے ہیں جو ناواقف رہتے ہیں۔ جو ڈیموکریسی کیا ہے نہیں جانتے۔ جو سیکولرزم کیا ہے نہیں جانتے۔ ان کے سامنے یہ نقشے کھینچے ہیں اور یہ تقاریر کی جاتی ہیں تو وہ یہ سمجھتے ہیں کہ یہ سارے کے سارے خونخوار ہیں۔ ہم خون پینے والے ہیں۔ مگر کوئی یہ نہیں بتلاتا کہ اگر ہم خون پینے والے ہوتے تو یہ صاحب موصوف اس ہاوز میں کیسے بیٹھتے ان کا خون پہلے پی جاتے اگر یہ سیکولرزم نہ ہوتا یہ ڈیموکریسی نہ ہوتی ـــ ہم مانتے ہیں برائیاں ہیں۔ آپ اشیوز کے تعلق سے بات کیجئے۔ اشیوز پر ساتھ بیٹھ کر بات کیجئے ـــ (   )

اس ایوان میں پریولیج موشن آنے کے بعد اسپیکر صاحب نے یہ مشورہ دیا کہ دونوں مسلمانوں کی بہبودی کے لیے کام کریں۔ مسلمانوں کی بھلائی کے لیے کام کریں۔ مگر وہ چیز مجھے زیب نہیں دی اسلئے کہ میں سیکولر (   ) طریقہ سے کام کرتا ہوں۔ میرے سامنے ہندو۔ مسلمان کا سوال نہیں رہتا۔ فقط مسائل رہتے ہیں۔ پھر بھی چونکہ اسپیکر صاحب کہے تھے میں خاموش تھا۔ مگر پھر اس ہاوز میں تاڑبن کی مسجد کو نکالا گیا۔ تاڑبن کی مسجد واضح ہے کہ وقف کی گیارہ ایکڑ زمین ملا یا سلطان اپنے حصہ میں لے کر ڈا مجید دو کو مسجد نہ بتلاتے ہوئے بیچے ہیں۔ تحقیقات ہو رہا ہے۔ وہ ایک کامپلیکیٹیڈ کیس ہے۔ عدالتی کیس ہے۔ عدالت سے تاوقتیکہ اس کا تصفیہ نہ ہو جائے اس کے بارے میں کوئی کیا کر سکتا ہے۔ ہماری گورنمنٹ آرڈر دی ہے ـــ

Motion of Thanks on The Address by Governor

"ہماری گورنمنٹ" جس پر یہ الزام لگایا جاتا ہے کہ وہ فرقہ پرست حکومت ہے۔ وہ حکومت وقف بورڈ کو آرڈر دی ہے کہ فوراً مسجد تعمیر کی جائے۔ مگر کاپلیکیشنس رہنے کی وجہ سے۔ قانونی نکات کچھ ایسے رہنے کی وجہ سے وہ تکمیل نہیں پارہی ہے۔ آپ آسانی سے یہاں کہدیں گے۔ آپ کی بیرونی آواز جو اخباروں کے ذریعہ سے جاتی ہے اس کا اثر ہو جاتا ہے۔ چونکہ آج ۲۵ بیٹ کے بجائے ۸ بیٹ جیتے۔ عوام پر یہ ظاہر ہوتا کہ یہ ۸ بیٹ کیسے جیتے۔ لہذا آپ آکر بتلا دیتے کہ یہ ظلم ہوا ہے۔ یہ بلٹ (Bullet) کے زور پر ہوا ہے۔ بتائیے ایک واقعہ جہاں بلٹ کے زور پر ہوا ہے۔ اگر بلٹ کے زور پر ہوتا تو میرا الکشن ایجنٹ کوئی مرد پہلوان کوئی رستم پہلوان ہوتا جیسے کہ آپ کا کونٹنگ ایجنٹ ایک پہلوان تھا۔ ویسا میرا کوئی نہیں تھا۔ میرے پڑھے لکھے بچے تھے۔ آپ کے اطراف تمام شہر کے پہلوان تھے۔ سارے رپورٹس ہیں۔ پولیس کے مددگار صاحب نے آپ کو بلا کر کہا کہ سارے شہر کے پہلوانوں کو کیوں لائے ہیں۔ اگر بلٹ کے زور پر ہوتا تو آپ جیت بھی نہ سکتے تھے۔ خود آپ کی میونسپالٹی کی جیت اس بات کا ثبوت ہے کہ ایسی کوئی چیز نہیں ہوتی۔ اور یہی صاحب ساری باتیں جھوٹ بیان کرتے ہیں۔ بالکل باضابطہ قانون قاعدہ کو سامنے رکھتے ہوئے الکشنس عمل میں آئے۔ اگر آپ یہاں کہدیں اپنا شرم مٹانے کے لیے، چونکہ میں آٹھ سیٹ جیتا ہوں عوام کو کیا صورت بتاؤں، یہ ایسا ہوا ہے۔ ظلم و زیادتی ہوئی ہے بلٹ کے زور پر ہوا ہے۔ تو ٹھیک ہے۔ آپ کہہ سکتے ہیں۔ پبلک میٹنگ میں کہہ سکتے ہیں۔ مگر اس ہاؤز کے سامنے یہ ساری تقریر جو آپ یہاں بیان کرتے ہیں وہ

Motion of Thanks on the Address by Governor

ریپٹ ( ) کریں فقط یہ بتانے کے لئے کہ میں (خالی) صرف بلدیہ میں جمشید پور۔ کلکتہ اور جبل پور کا تذکرہ نہیں کرتا تو صاحب موصوف مجھے یہ کہنا پڑے گا کہ ہماری صوبہ کی کانگریس ہے۔ ایک محدود صوبہ کی ہے مگر آپ کی جماعت آل انڈیا اتحاد المسلمین ہے تو اس کے لحاظ سے آپ کا فرض تھا کہ آپ جمشید پور میں جاکر وہاں ہمدردی کرتے۔ ہم کو جو کچھ کرنا ہے کرتے ہیں۔ سنٹرل گورنمنٹ کو جو کچھ کرنا ہے کر رہی ہے۔ جو سوالات آپ ہم سے کر رہے ہیں وہ آپ خود اپنے سے کیوں نہیں کرتے کہ میں وہاں کیوں نہیں گیا۔ آج سارے شہر میں الکشن خود اس بات کا ثبوت ہے کہ مسلمان کو ورغلا کر۔ حکومت پر الزام لگا کر آپ لاکھ اس کو بھکائیں۔ فرقہ پرستی کا سبق دیں وہ اب اس میں نہیں آتا۔ وہ کام دیکھتا ہے اس نے کام دیکھا کہ اولڈ ایج پنشن کتنے اولڈ لیڈیز کو ہوا اس نے دیکھا کہ دس لاکھ روپیہ شہر میں تقسیم ہوئے۔ کتنے پروفیشنل لیڈیز کے لیے وہ سیونگ وغیرہ کا پروگرام تھا۔ وہ یہ ساری چیزیں دیکھا۔ اس نے یہ بھی دیکھا کہ یہ لوگ (اپوزیشن ممبر) آکر بڑی بڑی باتیں کرتے ہیں۔ دنیا بھر کے نعرے لگاتے ہیں اور کام کے وقت ذرا صبر کرو۔ صبر کرو بولتے ہیں۔ یہ غلط ہے۔ ہمارے نئے جو کام کرتے ہیں وہ صرف کانگریس) کرتی ہے۔ وہ برابر کانگریس کو ووٹ دیا۔ اس لئے کہ کانگریس وہاں کام کی تھی۔ اب آپ یہ کہتے ہیں کہ فرقہ پرستی اتنی ابھر گئی ہے۔ گلیوں میں کوچوں میں پانی کا اور سڑکوں کا اتنا کام وہاں ہوسکا ——— بلدیہ میں آپ کہاں بیٹھے ہوئے ہیں اسی طریقہ سے جیسے کہ دوسرے کونسلرس آواز اٹھاتے ہیں شور کرتے ہیں کہ ان کے حلقہ کا بجٹ منظور ہو آپ کیجئے۔ آپ اپنا ان الجنسی ا

Motion of Thanks on the Address
by the Governor

اپنی کمزوری دوسروں پر ڈال کر ان کو فرقہ پرست کیوں کہتے ہیں۔ میں واضح طور پر یہ بتلانا چاہتا ہوں سرکار کو اور اس ہاوز کو کہ معصوم مسلمان محتاج۔ بے کس اور لاچار ہے۔ اس کا ذہن صاف ہے۔ وہ حکومت کو کبھی فرقہ پرست نہیں سمجھتا۔ وہ دیکھ رہا ہے کہ اس کو سروسیس میں برابر حصہ مل رہا ہے۔ وہ یہ دیکھ رہا ہے کہ غریب۔ بے بس۔ لاچار اور مجبور لوگوں کے لیے گورنمنٹ پچیس پچیس روپیہ ماہانہ اولڈ ایج پنشن کا انتظام کی ہے۔ وہ یہ دیکھ رہا ہے کہ اس کے بچوں کیلئے فری شپ اور اسکالرشپ کا انتظام ہو رہا ہے وہ یہ دیکھ رہا ہے کہ سروسیس میں ساری چیزیں اس کو برابر حاصل ہو رہی ہیں۔ وہ یہ دیکھ رہا ہے کہ فرسٹ لانسرز میں یم۔یم۔ہاشم یم ایل اے (جو کانگریس کا ہے) جس کو کافر کہا جاتا ہے نعرہ تکبیر لگاتے ہوئے جاکر مسجد کی بنیاد رکھتا ہے۔ پھر اس کے بعد کہاں ہے فرقہ پرستی۔ ہماری اذان برابر ہو رہی ہے۔ ہمارے روزے برابر ہو رہے ہیں۔ ہماری بقرعید برابر ہو رہی ہے۔ ہم مسلمان کی حیثیت سے پورے طریقہ سے کام کر رہے ہیں۔ اگر کوئی ایسی چیز ہو تو میں بھی ویسا جذبہ رکھتا ہوں جیسا کہ آپ رکھتے ہیں۔ مگر آپ کا جذبہ تو مائکروفون پر آکر کہنے کا ہے۔ اخباروں میں (نام) آنے کا ہے۔ ووٹ حاصل کرنے کے لیے کہنا ہے۔ حقیقت کو سامنے رکھ کر اگر ہم دیکھیں تو یہ ساری چیزیں ہیں۔ ہماری کانگریس کا یہ شیوہ ہے کہ جہاں جہاں کمزوریاں ہیں۔ جہاں جہاں غلطیاں ہیں۔ جہاں جہاں فرقہ پرستی سے کام لیا جاتا ہے ہم اس کو وہاں وہاں سے اکھیڑ کر پھینکیں۔ ان خرابیوں کو دور کریں۔ ہماری نوٹس میں آئیں۔ آپ کیپو صاحب کا حوالہ دے رہے تھے۔ ہم خاموش نہیں بیٹھے۔ ان کو نکال دیا گیا۔ غرض جو برائیاں

Motion of Thanks on the Addres
by the Governor

ہیں جیسے ہی ہمارے سامنے آتی ہیں ہم ان کو درست کرتے ہیں۔ اور قاعدہ بھی ہے کہ جب غلطی پکڑی جاتی ہے تو اس کو درست کیا جاتا ہے۔ جب تک غلطی نہ ہو تو وہ درست کیسے ہو گی۔ یہ ساری چیزیں ہیں۔

میں پھر ایک بار واضح طور پر یہ بات سامنے لانا چاہتا ہوں کہ اویسی صاحب —— سلطان صلاح الدین صاحب اویسی ایوان میں جو تقاریر کرتے ہیں اس کے متعلق میں سارے آنریبل ممبروں سے۔ اسپیکر صاحب سے اور سارے منسٹروں سے یہ رکویسٹ کروں گا کہ ان کی تقاریر کو مسلمانوں کا دماغ نہ سمجھیں۔ مسلمانوں کی سوچ نہ سمجھیں۔ مسلمانوں کا خیال نہ سمجھیں۔ مسلمان اس ڈھنگ سے سوچنے کا عادی نہیں ہے۔ مسلمان یہ ثبوت دیا ہے کہ وہ فرقہ پرست نہیں ہے۔ (گھنٹی بجائی گئی) وہ اپنے دیش کے بھائیوں کے ساتھ مل جل کر سوشیلزم اور سیکولرزم کی منزل کی طرف برابر قدم بہ قدم لفٹ رائٹ بولتا ہوا آگے بڑھ رہا ہے۔ (cheers) وہ اس دیش کے جھنڈے کے لیے، اس دیش کے سمبل ( ) کے لیے۔ نیشنل انتھم ( ) کے لیے اس ماتر بھومی کے لیے اسی طرح جان دے گا جیسے کہ نانک، بھٹو راجندر۔ ٹی۔ انجیایا سیتا صاحب دیں گے۔ اسلئے آپ ترس کھائیے ان بےبس مسلمانوں پر۔ ان کے مسائل کو حل کرتے وقت اون کی (اویسی صاحب کی) تقریر کو سامنے نہ رکھیے۔ یہ فتنہ پروری پھیلاتے ہیں۔ اپنے مقاصد کے لیے اپنے ووٹوں کے لیے۔ اپنے چہرہ پر جو کالک لگ گئی ہے (سارے شہر میں) اس کو صاف کرنے کے لیے یہ چیز کر رہے ہیں۔ میں پھر ایک بار اسپیکر صاحب کا اور سارے ایوان کا شکریہ ادا کرتا ہوں جو مجھے موقع دیا گیا اور پھر ایک بار عرض کرونگا کہ مسلمان فرقہ پرست نہیں ہے ___ وہ ساتھ چل رہا ہے ——

Mr. Speaker : I request you (addressing Shri P. V. Narasimha Rao) to give a gist of the speech.

Shri Tenneti Viswanatham : I was just going to ask the same thing.

Mr. Speaker : For the benefit of all the Members and myself, you may give a gist of the speech. It looks as though he has made a very eloquent speech—both of them.

Shri P. V. Narasimha Rao : I do not think I can bring out the same force.

Mr. Speaker : It is enough if you give a liberal tralsation of what they spoke. You can just give a gist of what both the Members have spoken.

శ్రీ పి. వి. నరసింహారావు : అధ్యక్షా, మొట్ట మొదట సలావుద్దీన్ ఒవైసీగారు మాట్లాడిన ఉపన్యాసానికి సారాంశం నేను మనవి చేస్తాను. వారు చెప్పినది ఏమిటంటే విన్ననో మొన్ననో ముఖ్యమంత్రిగారు మజ్లిస్ ఇత్తెహాదుల ముసల్మీన్ గురించి విమర్శించినారు. అది సరైన విమర్శ కాదు. ఇత్తెహాదుల్ ముసల్మిన్ ఓడిపోయింది. ఇక్కడ వున్నటువంటి ఈ మత సంబంధమైనటువంటి ఉన్మాదానికి ఓటమి కలిగినదని వారు చెప్పినారు. ఇత్తెహాదుల్ ముసల్మీన్‌లో ఏ పొరపాటు లేదు. ఏదైనా ఒక డిస్‌క్రెడిట్ కాని ఉన్నట్టయితే, వారు జదవామ్, జమాయత్ అని మాట్లాడినారు, డిస్‌క్రెడిట్ కాని ఏదైనా ఉంటే అది కాంగ్రెసే. ఎందుకంటే ఇక్కడి ఎలక్షన్సులో కాంగ్రెసు వాళ్ళు చాలా irregularities చేస్తున్నారు, కాబట్టి వాళ్ళు ఏదో మేము గెలిచినామని చెప్పుకోడమే కాని ఆ గెలవడానికి అనేక కారణాలు ఉన్నాయి; ముఖ్యంగా ఒక ఉదాహరణ కూడా వారు యిచ్చినారు. మీర్ అహమ్మద్ అలీఖాన్, మన హోం మినిస్టరుగారు పోలీసు తైమ్సుకు పోయి వాళ్ళ ఓట్లు సంపాయించటానికి తాము తమ యొక్క పలుకుబడిని కూడా వినియోగించి అధికారాన్ని వినియోగించి అనేక రకాలుగా ఇటువంటి ఇర్రెగ్యులారిటీస్ చేయడం వల్లనే గెలిచినది కాని ఇత్తెహాదుల్ ముసల్మీన్స్ యొక్క బలం ఏమి తగ్గలేదు, లేక మేము ఏమి

discredited body కాదు, దానివల్ల ఓడిపోలేదు అని ఒకటి చెప్పారు. ఇంకోటి ఏమి చెప్పారంటే ఆంధ్రప్రదేశంలో ఇతర రాష్ట్రములలో జరిగినటువంటి మతకలహాలు జరగకపోవడం నిజమే కాని ఇతర రాష్ట్రాలలో జరిగినటువంటి మత కలహాలలో బాధపడినటువంటి వాళ్లు నష్టపడినటువంటి వాళ్ళు, కలకత్తాలో కాని జమ్‌షెడ్‌పూర్‌లో గాని, రూర్కెలాలో కాని అంత ఘోరమైనటువంటి బాధలు అక్కడ వాళ్ళు పడుతుంటే ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు నుండి మనము చేసినటువంటి సహాయం ఏమిటి ? అది ఏమీలేదు, మన దగ్గర జరగలేదని సంతోషిస్తే లాభంలేదు. అవతల వాళ్ళకు మనం ఏమికూడా సహాయం చేయలేదు. కాబట్టి దీనివల్ల మన మెంటాలిటి ఏమిటో స్పష్టంగా బోధపడుతోంది. భారత దేశం అంతటా కూడా వాళ్ళు అనేది ఏమిటంటే In India Muslim blood is cheaper then water అన్నాడని మహమ్మదీయుల యొక్క రక్తం ఇంత ప్రవాహం నడుస్తూవున్నది. మంచినీళ్ళ కన్నా కూడా అది చాలా చవక అయిపోయినది. అందుచేని సెక్యులరిజమ్ అనేటటువంటి ఏదైతే మనం claim చేసినామో అది hollow claim అందులో అర్థంలేదు, సత్యంలేదు అని వారు చెప్పినదాని సారాంశం.

తరువాత హాషీమ్‌గారు దానికి జవాబు చెప్పారు. ఏమిటంటే హైదరాబాదులో లక్షలు రూపాయిలు ఓక్లేజ్ పెన్షన్ ద్వారా యివ్వడం జరుగుతున్నది. హైదరాబాదులో ఇస్తున్నటువంటి ఓల్డేజ్ పెన్షన్స్ మహమ్మదీయులకు కూడా చెందుతూ వున్నది. తరువాత హైదరాబాదులో ఎలక్షన్సులో జరుగుతున్నటువంటిది చాలా స్పష్టముగా యీనాడు బుజువైనది. ఇదివరకు 20, 25 సీట్సు సంపాదించుకున్నటువంటి ఇతిహాదుల్ ముస్లిమీన్స్‌కి యీనాడు 6, 8 మాత్రమే దక్కినాయి. దానివల్ల యీనాడు ముస్లిం ప్రజానీకం పూర్తిగా సెక్యులరిజం అంటే ఏమిటో అర్థం చేసుకొని ఇతిహాదుల్ ముసిల్మీన్ వాళ్ళు యిచ్చేటటువంటి స్లోగన్స్‌ను కూడా అర్థం చేసుకొని వారు తమ కర్తవ్యాన్ని పూర్తిగా అర్థం చేసుకొని ఓటు ఇచ్చినారు. కాబట్టి ఇక్కడ ఈ మతసంబంధమైనటువంటి ఉద్యమానికి ఓటమి కల్గిందని చెప్పినారు మళ్లీ ఉద్ఘాటించారు. ఇంకో విషయం వారు చాల ఖచ్చితమైనది ఏమి చెప్పారంటే ఈనాడు ఒవైసీగారు చేసినటువంటి ఉపన్యాసాలు ఎక్కడో హైదరాబాదు కార్పొరేషన్ ప్లాట్‌ఫారం మీదో లేక బయట వేదికమీదో, బహిరంగా సభావేదికల మీదనో చేస్తే ఫరవాలేదు కాని, ఇక్కడ ఒక రెస్పాన్సిబుల్ మెంబరు యీ హవుస్ ముందు యీ విధముగా చాలా

sweeping criticism చేయడం ఏమంత బాగాలేదు, గాని నిమాత్రం ప్రభుత్వం వారు కాని, యీ సభవారుకాని మి. స్పీకర్‌గారు గాని అంత సీరియస్‌గా తీసుకోకూడదు; అన్నారు. ముస్లిమ్ ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించేటటువంటి పూర్తి మొనాపలీ ఒక్క ఒవైసీగారికే ఉన్నదని మాత్రం అనుకోకూడదు. వారు చేప్పేటటువంటిది సరైన పద్ధతికాదు. యీ నాడు ముస్లిం ప్రజానీకం వారి ఉపన్యాసంలో వారు చెప్పినట్లు ఫీల్ చేయడంలేదు. ఆ విధంగా react కావటంలేదు. యీనాడు పూర్తిగా సెక్యులరిజమ్ యొక్క ప్రిన్సిపల్సును వారు యింబైబ్ చేసి వున్నారనే విషయాన్ని అర్థంచేసుకోవాలి. ఏదో ఒక్కటైనా పొరపాటు జరిగినట్లయితే వాటిని సవరించుకోవచ్చు. అక్కడక్కడ ఈనాడు కూడా సెక్యులరిజమ్ పూర్తిగా అర్థంచేసుకోనటువంటి forces ఉండి ఉండవచ్చు. అటువంటి సంఘటనలు ఏవైనా జరుగుతే జరగవచ్చు, అంత మాత్రాన ఈ ప్రభుత్వాన్ని నాన్ సెక్యులర్ అని కాని లేక కమ్యూనల్ అని కాని ఈ విధంగా చార్జిచేయడం చాలపొరపాటు అవుతుంది కాబట్టి ఈనాడు ముస్లిం ప్రజానీకం ఎదుర్కొనేటటువంటి సమస్యలను పరిష్కరించడం అనేటటువంటి బాధ్యత ప్రభుత్వం తీసుకోవలసి ఉన్నది, కాని ఆ సమస్యలను పరిష్కరించేటప్పుడు ముస్లిం మెంటాలిటీ మాత్రం ఒవైసీగారు చెప్పినట్లు ఉన్నది అనేటటువంటి subconscious ideaతో మాత్రం ముందుకు వెళ్ళకూడదండి అని చెప్పి వారు చాలా ఖచ్చితంగా చెప్తున్నారు ముస్లిం ప్రజానీకం ఆ విధంగా ఆలోచించడం లేదు. ఆ విధంగా ఫీల్ చేయడంలేదు. ఆ విధంగా రియాక్టు చేయడం లేదు అని చెప్పి వారు చాలా స్పష్టముగా ఒవైసీగారు చెప్పినదానికి పాయింటు బై పాయింటు జవాబు యిచ్చారు.

శ్రీ ఎస్. జగన్నాథం : అధ్యక్షా, క్రిందటి నవంబరులో మన ఎసెంబ్లీకి గవర్నరుగారు ఎడ్రస్ ఇచ్చారు. తరువాత ఫిబ్రవరి, మార్చి నెలలో బడ్జెటు సమావేశం, తరువాత జూన్‌లో గవర్నరుగారు మళ్లీ అడ్రస్ ఇచ్చినారు. ఈ విధంగా మాటిమాటికి .

మిస్టర్ స్పీకర్ : ఆర్డినెన్సు 16, జూన్‌లో ఎప్పుడో పబ్లిష్ అయినవదన్నారు గెజెట్‌లో....

(Interruptions)

16 వ తారీకు జూన్‌లో పబ్లిష్ చేశారన్నారు

(Interruptions)

ఆర్డినెన్సు జూన్ 16 వ తారీకున గెజిట్‌లో పబ్లిష్ అయినది, అంతవరకు ఎవరికి ఇన్‌ఫర్మేషన్ లేదు అన్నారు.

Mr. Speaker : Is Mr. Vajravelu Chetty in the House. He was telling that the Ordinance was published in the newspapers on the 16th June. But it was published in the papers even on 31st May.

Sri T. Nagi Reday :— That may be true, Sir. But the point is that an official intimation should naturally reach every Member of the Assembly immediately an Ordinance is published from the Government itself.

Mr. Speaker :— But as far as the public were concerned, it appeared in the papers even on 31st May. It is a Government communique. The Ordinance was published even on 31st May.

Shri T. Nagi Reddy :— That may be true, Sir. But the point is this : Whenever an Ordinance is issued by the Central Government, they make it a point to send to every Member of Parliament official intimation. Here the Members of the Assembly will have to take information through Press and they are not officially intimated that the Ordinance has been issued.

Mr. Speaker :— You were saying that the Ordinance was published on the 15th and you received on 16th June. The Ordinance was published in all the papers on 31st May.

Sri Vajravelu Chetty :— No details are given.

Mr. Speaker :— All details are given in the Indian Express.

Sri Vajravelu Chetty :— In the Indian Express we get, it was not published with the details.

Mr. Speaker :— The whole thing was published in the Indian Express from the Vijayawada centre

Sri T. Nagi Reddy :— Indian Express has got 5 or 6 editions. None of them published Vijayawada edition published it.

Sri Vajravelu Chetty :—Chittoor edition has not published the details

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: Indin Express లో వేసినదికూడా ముత్తంగా వేయలేదు. తరువాత నాకు legal points అనుమానం వచ్చినప్పుడు అవి clarify కాలేదు. మేము Gazette కోసం చూసినాము we are getting the Gazette after one and half months.

Mr. Speaker : Even the Gezette !

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: Yes, Sri. అందువల్ల అటూలేదు. ఇటూలేదు పైగా Rules copy ఒకటికూడా దొరకలేదు. Elections అయిన తరువాత దొరికినాయి. Officers were not aware of it. ఇకా రాలేదండి అని చెప్పినారు. ఈ అయోమయస్థితిలో పెట్టడం పద్ధతి ఉన్నట్లయితే చాలా కష్టం అవుతుంది. దీనిని చాలా serious ఆలోచించవలసిందని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జగన్నాథం (నరసన్నపేట): అధ్యక్షా ఈ విధంగా 6 మాసాలలో Governor's address జరగడం ఇది ఎట్లా ఉన్నదంటే, అల్లుడు గొప్పవాడైతే, ప్రతి ఆరుమాసాలకు ఒక సారి తీసుకొనివచ్చి అత్తగారు ఏదో గౌరవిస్తే, గ్రామంలో అంతా ప్రజలు ఎన్నెన్నో రకములుగా చెప్పుకొనేటువంటి పద్ధతిలో ఈ నాడు ఈ గవర్నరుగారు address చేసిన తరువాత పత్రికలు ఈ విధముగా అనేక చర్చలు చేసుకొనడం జరుగుతున్నది. అసలు మన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ 18 సంవత్సరాల పరిపాలన వ్యవహారంగం-Too much politics in every aspect in the contry and too little a policy in the Government. ఈ విధంగా ఈ నాడు

నడుస్తూంది. ఈ ప్రభుత్వము యంత్రాంగం, ఇపుడు ఉన్నటువంటి పరిస్థితులు ఇది ఈ విధంగా నడిచినట్లయితే ఈ అభివృద్ధి పథకాలు ఫలితంగా ప్రజలకు అందు బాటులోనికి రాకుండా ఉండడమే కాకుండా ఈ ప్రణాళిక లక్ష్యాలు చాలావరకు దెబ్బతినడానికి కూడా అవకాశమున్నది. అందుచేత ఈ యంత్రాంగంలో ఉన్నటువంటి లోటుపాట్లు సవరిస్తేనే తప్ప ఈ అభివృద్ధి పథకాల యొక్క ఫలితాలు ప్రజలకు అందుబాటులో ఉండవు అనిచెబుతున్నాను. ఇప్పుడు ఈ ఉన్నతన్ కమిటీ release చేసినటువంటి report, లో పరిపాలనలో ఉన్నటు వంటి సామర్థ్యాన్ని పెంచడానికిన్ని వివిధ శాఖలమధ్య సంబంధాలు పెంచడానికి సిఫార్సు చేసింది. అయితే ఈ సిఫార్సులు ఎంతవరకు అమలులో పెడుతుంది ఈ ప్రభుత్వము, అమలు పరచిన తరువాత, ఈ పరిపాలనా సామర్థ్యం ఎంత వరకు పెరుగుకుందో చూడవలసిన పరిస్థితి ఉన్నది తరువాత గత 15 నెలలలో ప్రభుత్వం యంత్రాంగము కూడా బాగా పెరిగిపోయింది. శాఖోపశాఖలుగా సిబ్బంది పెరగడమేకాకుండా సిబ్బందిలో అలసత్వం, అసమర్థత చాలా ఎక్కువగా పెరిగి పోయిందని మాత్రం నేను మనవి చేస్తున్నాను. తరువాత పేరుకు మాత్రం ప్రజాప్రభుత్వముగాని, ఇంతవరకు, 16 సంవత్సరాల కాలములో కూడా redtapism తగ్గలేదని మనవి చేస్తూ ఉన్నాను దాదాపు మూడవ వంతు ఇప్పుడు ప్రభుత్వ రాబడిలో దాదాపు మూడవ వంతు ఈ సిబ్బందికి ఖర్చు అవుతున్నది. కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసిన తరువాత కూడా ఈ పరిపాలన సిబ్బంది ఈ విధంగా తయారు కావడం అంటే ఇది సహించలేనటువంటి విషయం అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వములో ఉండేటటువంటి ఉద్యోగులు ఈవిధంగా ఉన్నారంటే ఈవేళ పన్నులు వసూలు చేయటంలో గాని, శిస్తులు వసూలు చేయడంలో గాని, Defence Fund వసూలు చేయటంలో గాని చూపెట్టేటటు వంటి శ్రద్ధ ఆఫీసు పనులలో చూపించడం లేదని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఒక సామాన్య మైన మానవుడు ఒక ఆఫీసకు వెళ్లి ఒక కాగితము దాఖలు చేసుకుంటే, 1, 2 రోజులలో కాగితముకు నంబరు ఇచ్చి, దానిపై ఎటువంటి చర్య తీసుకొనేది లేనిది న్యాయంగా ఆసామికి జవాబు పంపించే పరిస్థితిలు ఆఫీసులో లేదు. ఆ petition ఏమైందో దాని అతీగతీ లేదు. ఏదైనా petition విషయములో officer చెయ్యి తడివితే గాని, petition బయటికి రానటువంటి పరిస్థితి ఈ నాడు ఉన్నది. దీనికి కారణము ఆ గుమాస్తాలా లేకపోతే పరిపాలకులా? ప్రభు త్వము అంది చూడవలసి యున్నదని మనవి చేస్తున్నాను. తరువాత ప్రజలు

ఈ ఆఫీసర్ల వద్దకు ఎందుకు వస్తున్నారంటే, ఏదో సర్దాకుగాదు, లేకపోతే పని లేకుండా రావడంలేదు. వారికి ఏదైనా ఇబ్బంది ఉంటే, ఆ ఇబ్బంది ఈ ఆఫీసర్లవద్దకు వస్తే తీరుతుందనే ఉద్దేశముతో వస్తారు మరి ఆ ఇబ్బంది తీర్చకుండా ఏదేదో వారిని త్రిప్పుతూ ఉంటే, అది ప్రజలలో అసంతృప్తికి దారితీస్తుందని మనవి చేస్తున్నాను. తరువాత సంతానం కమిటీ రిపోర్టు చాలామంది చదివేఉంటారు. దీనిలో ఉన్న సారాంశం నేను చెప్పనక్కరలేదు. **Private companies** లో చాలా త్వరగా పనులు జరుగుతాయి. ఏదైనా కాగితము వచ్చినట్లయితే, 2, 3, రోజులలో దానికిసంబంధించి చర్య తీసుకోవడం జరుగుతుంది కాని ప్రభుత్వ **offices** లో ఈ విధంగా ఎందుకు జరుగదు. తరువాత ప్రతివారు కూడా లంచాలు గురించి మాట్లాడుతున్నారు నందాగారి దగ్గర నుంచి. మంత్రులైతే నేమి, అనధికార శాసనసభ్యులైతే నేమి, అందరు కూడా లంచగొండితనం ఎక్కువగా పెరిగిపోతున్నదని మాట్లాడుతున్నారు. అయితే ఈ లంచగొండితనం ఎక్కువగా ఎక్కడఉన్నది? మంత్రులదగ్గర ఉన్నదా అనధికార సభ్యులదగ్గర ఉన్నదా లేకపోతే ఈ పరిపాలనలో పనిచేస్తున్నటువంటి సిబ్బందిలో ఉన్నదా అని అడుగుతున్నాను. ఒక **man eater** పులి అంటె, అది ప్రతి గ్రామానికి పోయి ఏదోవిధంగా ఒక మనిషిని తీసుకొని పోయి చంపుకు తింటూ, అదే **man eater** అడవులకు పోయి అక్కడి జంతువులన్నింటిని సమావేశపరచి గొర్రెలను, మేకలను, మీరు అంతా ఎక్కువగా చంపేస్తున్నారు అని అంటె ఎంత బాగుంటుందో ఈ వాడు ఈ మంత్రులు, ఈ శాసన సభ్యులు అనాధికార సభ్యులు ఎక్కువగా సిబ్బంది గుమాస్తాలు **offices** లో లంచాలు తీసుకొంటున్నారు అంటే దానికి ఏ విధంగా సమాధానం చెప్పాలో నాకు తెలియకుండా వున్నది. లక్షలు, కోట్లు సంపాదించింది ఎవరు ? మంత్రులు, శాసన సభ్యులు, అనధికార సభ్యులు కాదా అని నేను అడుగుతున్నాను. ఈనాడు ఇది నేను అంటున్నది కాదు, ఈనాడు **Central Cabinet** లో ఉన్నటువంటి సంజీవయ్య **All India Congress President** గా ఉన్నప్పుడు అన్నటువంటి మాట. **1947** కు ముందు కాఫీ తీసుకోకుండా తిండికికూడా లేనటువంటి పరిస్థితిలో ఉండినటువంటి వారు ఈనాడు శాసన సభ్యులు అయిన తరువాత మరి లక్షలు సంపాదిస్తున్నారు. సినిమా **theatres** కట్టుతున్నారు, **Rice Mills** సంపాదిస్తున్నారు ఒక్కొక్కరికి **fleet of buses** ఉంది. ఈ విధంగా వారు లక్షలు సంపాదిస్తూ ఉంటే, వారిని అడిగిన వారు లేరు. మరి వారిక్రింద కాలేదార్లుగా పనిచేసేటటువంటి సిబ్బందిలో

ఎక్కువగా లంచగొండితనం ప్రబలివున్నది అంటే, దానికి సమాధానం ఎవరు చెప్పాలో నాకు అర్థం కావడం లేదు. ఇది ఈనాటి పరిస్థితి, తరవాత లంచాలు తీసుకొంటున్నారు అంటే, దానిని ఎట్లా రుజువు పరచగలరు ? రుజువుపరిస్తే తప్ప సరియైనటువంటి చర్య తీసుకోలేమని అంటున్నారు ఎట్లా రుజువుపరచేది ? ఇచ్చినవాడు ఎప్పుడూ చెప్పుకోడు, చెప్పినట్లయితే అతనికే ముందుగా శిక్షించడానికి ప్రయత్నం చేస్తారు. కనుక లంచము ఇచ్చినా లేకపోయినా, కనీసం ఒక complaint వచ్చినతరువాత, ఆ పరిస్థితులను బట్టి నిజంగా అతను ఏమైన పొరబాట్లు చేసినాడా, లంచము తిన్నాడా లేక. ఇంకేదైనా చిన్న చిన్న పొరబాట్లు చేసినాడా అనేది పరిశీలించి ఆ పరిస్థితులను బట్టి అతనిని శిక్షించడానికి అవకాశం వుంటుంది. ఉదాహరణకు, ఒక hospital లో ఒక డాక్టరు ఉంటారు అనుకోండి hospital కు 10, 15 వేలు రూపాయలు మందులు వచ్చిఉంటాయి. ఆ మరునాడే ఆ డాక్టరు transfer అయిపోతాడు. అతను transfer అయిన 6 7 మాసాల వరకు అక్కడ డాక్టరు ఉండడు. తరువాత కొత్త డాక్టరు వస్తాడు. ఈ కొత్త డాక్టరు వచ్చిన తరువాత, ఆ పదివేల రూపాయల మందులు అక్కడ మాయమై పోయినాయంటే, అది transfer అయిపోయిన డాక్టరు తిన్నారనా లేక కొత్తగా వచ్చిన డాక్టరు తిన్నారనా అని అడుగుతున్నాను. అటువంటి complaints వచ్చినపుడు, ఎందుకు ప్రభుత్వము చర్య తీసుకోదు అని అడుగుతున్నాను. రుజువు పరచడం అంటే చాలా కష్టము. పరిస్థితులను బట్టి, ఆ complaint సరియైనదా కాదా అనే టటువంటి విచారణ చేసిన తరువాత, నిజంగా అటువంటి ప్రత్యేక పరిస్థితులలో వున్నపుడు, సరియైనటువంటి చర్య తీసుకోవలెనని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇట్లాపోతే, ఇప్పుడు వున్నటువంటి Government—"The present Government is a Government of statistics. It gives no value to the practical side of things" అని చెబుతున్నాను. ఎందుకంటే అధ్యక్షా ఇప్పుడు prohibition ఉన్నది. ఇది ఏవిధంగా అమలు జరుగుతున్న దంటే ఇంతకుముందు ఉన్నటువంటి మంత్రిగారు ఒకసారి చెప్పివున్నారు. ఏమని అంటే, ఎక్కువ కేసులు పట్టుతున్నారు కాబట్టి prohibition చక్కగా, జరుగుతున్నదని అన్నారు. దీనికి నిజంగా నవ్వాలో సంతోషించాలో తెలియకుండా ఉన్నది.

నరసన్నపేట తాలూకాలో ఉర్లాం ప్రొహిబిషన్ స్టేషన్ ఉన్నది. ఇంచు మించు 6 ఫర్లాంగ్స్ దూరంలో లుఖాం అనే గ్రామం ఉన్నది. అక్కడ 24 గంటలు బట్టీలు కాగుతూనే వుంటాయి. 6 ఫర్లాంగుల దూరంలో బట్టీలు వుంటే ఆ ప్రొహిబిషన్ ఇన్‌స్పెక్టర్లు ఏమిచేస్తున్నారు? కేసులు పెట్టినంత మాత్రాన ప్రొహిబిషన్ సక్రమంగా జరుగుతుందనా? కోర్టులో కేసులు ఏవిధంగా నడుస్తున్నాయో చూస్తే తెలుస్తుంది. శిక్షింపబడిన మనుషులే మళ్లీ శిక్షింపబడు తున్నారు. రెండు మూడు మాసాల జైలు శిక్ష అనుభవించివచ్చిన తరువాత ఒక నెల పోయిన తరువాత ఆ మనిషిమీదనే కేసు పెట్టుతున్నారు. Jail sentence has almost become a revolving door. ఈ పరిస్థితి వున్నప్పుడు ప్రొహిబిషన్ సక్రమంగా అమలు జరుగుతోంది అంటే అది హాస్యాస్పదంగా వుంటుంది.

పంచాయితీల ఎలెక్షన్లు, సమితి ఎలెక్షన్లు జరిగినవి. అవి ఏ విధంగా జరిగివున్నది చాల మంది గౌరవ సభ్యులు— ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసు సభ్యులు కూడ మాట్లాడినారు. పంచాయితీరాజ్ అనేకంటె డబ్బుగలవారి రాజ్యం, ధనవంతుల రాజ్యం అంటే సరిపోతుందని అనుకుంటాను. మా నరసన్నపేట తాలూకాలో చూస్తే పంచాయితీ అధ్యక్షుడు కావడానికి 8 వేలు ఖర్చుపెట్టడం హాస్యాస్పదం. సమితి అధ్యక్షుడు అగుటకు 25 వేలు, 50 వేలు ఖర్చుపెట్టి వచ్చినవాడు తిరిగి ఆ 25 వేలు, 30 వేలు రాబట్టుకొనుటకు ప్రయత్నం చేస్తాడా, లేక న్యాయమైన పరిపాలన చేయడానికి ప్రయత్నం చేస్తాడా? అదిగాక ఈ పంచాయితీల ఎలెక్షన్ల సందర్భంలో అమానుషమైన కృత్యాలుకూడ జరుగుతున్నవి. శ్రీకాకుళం జిల్లాలో గార పంచాయితీ సమితిలో నామినేషన్ వేసిన తరువాత స్క్రూటినీలో నామినేషన్ పోయింది. ఒక లేడీ మెంబరు పోటీ లేకుండా ఎన్నికయినది. ఆనాటి నుంచికూడ ఆమె కనబడకుండ, ఎన్నికలవారు కారులో ఆ లేడీ కో ఆప్టెడ్ మెంబరును మీటింగుకు తీసుకువచ్చారంటే ఇంత కంటె అమానుషమైన కృత్యం ఏదైనా ఉన్నదా అని అడుగుతున్నాను. ఆ ఎన్నిక అయినది Congress candidate సమితి ప్రెసిడెంటు అయినారు. ఇటువంటి అమానుష కృత్యాలు జరుగుతుంటే పంచాయితీ ఎలెక్షన్లు చాల శాంతిగా జరిగాయంటే నమ్మదగిన విషయంకాదు.

విద్యగురించి — అది విద్యా ? మిథ్యా ? తెలియకుండా వున్నది. గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు — గర్ల్సుకు free education ఇస్తామన్నారు. ఈనాడు పత్రికలలో వేసి వున్నారు. సికింద్రాబాదు స్కూల్సులో ట్యూషన్ ఫీజ్, ప్రైమరీ స్టేజిలో, మెడికల్ స్కూలు స్టేజిలో, సెకండరీ స్టేజిలో — రు. 8, 10, 12 వరకు పెంచారని పత్రికల్లో వార్తల్లో చూశాము. గవర్నమెంటు స్కూల్సులో free education ఇస్తామంటే, private schools లో ఈ విధంగా ట్యూషన్ ఫీజ్ పెంచుతుంటే ఈ ఉచిత విద్యా సౌకర్యం ప్రభుత్వం నడుపుతున్నటువంటి స్కూల్స్ కే అమలులో ఉంటుందా, ప్రైవేటు స్కూల్సుకు కూడా అమల్లులో ఉంటుందా, అని అడుగుతున్నాను. ఈనాడు విద్యా విధానం ఏ విధంగా ఉన్నది అంటే ఎక్కడ చూచినా ఇష్టానుసారం మెడికల్ స్కూల్సు, హైస్కూలు, తెరిచేస్తున్నారు. Quantitative గా చాల హెచ్చు expansion వున్నది గాని qualitative గా ఏమాత్రం improve కావడంలేదు. పూర్వ కాలంలో నాలుగు, అయిదు, క్లాసులు ప్యాసయిన విద్యార్థి బయటకు వస్తే రామాయణం, భారతం, ఝణ్ణంగా చదివే పరిస్థితి ఉండేది. కాని ఈ నాడు 5 వ క్లాసు ప్యాసయిన కుర్రవాడు మూడవ క్లాసు పుస్తకం ఇచ్చినా ఝణ్ణంగా చదవలేకుండ ఉన్నాడు. గుణింతం రాదు, ఎక్కాలు రావు, లెక్కలు చేయలేదు. దీనికి కారణం ఏమిటి ? టీచర్సును అడిగితే— కుర్రవానికి చదువు వచ్చినా రాకపోయినా తమకు సంబంధంలేదని, ప్రభుత్వ సిలబస్ 9 మాసాల కాలములో పూర్తిచేశామా, లేదా, చూసుకోవాలని సిలబస్ పూర్తి కాకపోతే తమను explanation అడుగుతున్నారు కాబట్టి, కుర్రవాళ్లకు చదువురావడం అనేది వారి సమస్య కాదని—సిలబస్ పూర్తిచేయడం ప్రధానమని అంటున్నారు. అది నిజమైతే ఆ విధానం change కావాలి. లేకపోతే ప్రైమరీ ఎడ్యుకేషన్లో improvement రాదు, అందువల్ల ఆ విధానంలో మార్పు రావాలని మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా Text books, nationalise చేశారు. అవి ఏ విధంగా ప్రింట్ అవుతున్నవో చూడాలి. పేపర్సులో చూశాను. 6 వ తరగతి తెలుగు సామాన్య పాఠకులలో జగదీశచంద్రబోస్ పాఠములో 4 పంక్తులు పూర్తిగా అచ్చుపడకుండ పోయినవి. అచ్చువడకపోతే టీచర్సు సర్దుకు పోతున్నారా అంటే వారికి తెలియకుండా ఉన్నది. అటువంటప్పుడు పాఠాలు ఏవిధంగా 7 వ తరగతి సామాన్య పాఠములో కచుని విద్యాభ్యాసం ద్వేవదలో

పంక్తులు నాలుగు వరుసగా లేకుండా పోయినవి. ఈ విధంగా ప్రింట్ చేస్తే ప్రకాశకులు, రచయితలు, ప్రభుత్వం శ్రద్ధ తీసుకొనటంలేదా ? ఈమధ్య పత్రికలలో ఒక వార్త పడింది. కామరాజ్ నాడార్‌గారు ఆల్ ఇండియా కాంగ్రెసు ప్రెసిడెంటు అయిన తరువాత బెజవాడలో వీరిచేత తమిళ పాఠశాలకు foundation వేయించారని విన్నాము. అక్కడ మద్రాసులో చూస్తే తెలుగు చదువు కొనుటకు వీలులేకుండ తెలుగు స్కూల్సు abolish చేస్తున్నప్పుడు కాంగ్రెసు ప్రెసిడెంటుగారిచేత బెజవాడలో తమిళ పాఠశాలకు foundation ఎందుకు వేయించారో తెలియకుండా వున్నది.

శ్రీకాకుళంలో గవర్నమెంటు గర్ల్సు స్కూలు వున్నది. 10 సంవత్సరాలయినా స్వంత బిల్డింగ్ లేకుండా ఉన్నది. డిస్ట్రిక్టు కలెక్టరు ఇన్‌స్పెక్ట్ చేస్తున్నారు. P. W. D. Executive Engineer ను inspection చేయుమన్న తరువాత స్వయంగా తనిఖీ చేశారు. ఆ స్కూలు బిల్డింగ్ అక్కడ నుంచి immediate గా shift చేస్తే తప్ప లేకపోతే అక్కడ ప్రమాదం వున్నదని రిపోర్టు ఇచ్చారు.

శ్రీ పి. కోటేశ్వరరావు : అధ్యక్షా, ఇది వరకు మనం పురాణ శ్రవణం వింటూవుండేవారం, ఇప్పుడు గవర్నరుగారి ప్రసంగం అంతా పురాణ శ్రవణంలావుంది. వారి ప్రసంగం చూస్తే కొన్ని వాగ్దానాల కేటలాగులు మరి కొన్ని కోర్కెల జాబితాలు, మరికొన్ని వుత్తరాలు విచేదికలు, ఇవన్నీ కలసివున్నాయి. గవర్నరుగారు ప్రసంగంలో ఇంకా ఏమైనా వున్నాయేమోనని లోతుగా పోయి పరిశీలిస్తే అంతాకుప్పక్రియలు శూన్యహస్తాలు తప్ప అందులో ఏమికనబడదు. పంచాయితీ ఎన్నికలలో చాలపెద్దఎత్తున ఓట్లు కొనటంజరిగిందని ఓటర్లను ఎత్తుకుపోవటం జరిగిందని మనం చెబుతున్నాం. అది యదార్థం. ఇవాళ పంచాయితి ఎన్నికలలో జరగటంఏమిటి? జనరల్ ఎన్నికలలో మనం చూడలేదా? జనరల్ ఎన్నికలలో ఒక్కొక్క నియోజక వర్గానికి 3 లక్షలు. 4 లక్షలు పెట్టి ఓటర్సుని కొని గెలిచిన పెద్దలు ఇక్కడలేరా? అది పత్రికలలో రాలేదా? దేశం అంతా ప్రచారంలోనికి రాలేదా? ఇవాళ పంచాయితీ ఎన్నికలలో ఓటర్సుని కొన్నారని ప్రచారం పెద్ద ఎత్తున సాగిస్తున్నారే ? దీని పూర్వమే దానిని అరికట్టి వున్నట్లయితే దానిని ఆ పగలనే వారం కదా! ఎందుకు ఇదికట్టేయలేకపోయాం? అంతేగాదు. నేను వర్గాల దగ్గరకు వెళ్ళి మీరు

ఓటర్లకు రూపాయలకు అమ్ముడుపోకూడదు. మీ ప్రజాస్వామ్య హక్కులు మార్కెటులో పెట్టేస్తున్నారు; కొనేస్తున్నారు అవిచెబితే వారు ఎగతాళిచేస్తూ ఏమి అన్నారంటే. "ఆహ్హా యీాయన పెద్ద ధర్మావతారుడు తయారయాడయ్యా. నిన్నకాక మొన్న ముఖ్యమంత్రిగారి కేసువిషయం చర్చకోసం వచ్చినప్పుడు, అదివిచారణలో పెడితే ఆ నియోజకవర్గంలో వున్న ప్రజలు తమకు ఆస్తులు ఇచ్చారని; ఇండ్లస్థలాలిచ్చారని; డబ్బులిచ్చారని సాక్ష్యాలిచ్చినవివరాలు పత్రికలలో పడ్డాయిగదా? అటువంటి ముఖ్యమంత్రిగారే, యీా నాడు పాలకస్థానంలో వుండగా మిగతా అనేకమంది మంత్రుల పెటీషన్సు కూడా ఆలోచించినపుడు వారు కూడా డబ్బులు యిచ్చికొన్నారనే విషయాలు పత్రికలలో పడుతూ వుండగా, తిండికి లేనటువంటివారు, గుడ్డకు లేనివారు, ఏపూటకాపూట అవస్థపడుతూ వుండేవారు, రూపాయకో 2 రూపాయలకో కేవలం ఖ్యాతి కోసం తమఓటు యిచ్చుకుంటే అదితప్పుగా అవినీతిగా చిత్రించటానికి వచ్చాడాయన" అన్నట్లుగా నవ్వి తేలికగా మాట్లాడిన ఘటనలు వున్నాయి. ప్రజల ముందు నేను యీా రకంగా అవినీతని చెప్పినవుడు "అవినీతి యిక్కడవున్నదని అంటావేమిటి, అవినీతి ఆ శిఖరంలో వుంది, అక్కడ ప్రారంభించుదూా అవినీతి నిరోధక కార్యక్రమమంతా." అని మొదలు పెట్టారు. ఈనాడు మిగతా అన్ని వస్తువులు లతో పాటు ఓటుకూడా సరుకు అయిపోయింది. మిగతా అన్నివస్తువులు ఏరకంగా మార్కెటులోకి వచ్చి ఒడుదుడుకులకు, హెచ్చుతగ్గులకు supply & demands ను బట్టి ధరలు హెచ్చుటా, తగ్గటం, యివాళ ఓటుకుకూడా ఎన్నికలలో నిలబడ్డవారిని బట్టి డబ్బు వున్నవారిని బట్టి, ఆయన ప్రభావానిబట్టి, ఆయనకు వెనకాలవున్న హంగునుబట్టి గిరాకి వస్తుంది. కొన్ని సందర్భాలలో గిరాకి రాదు ఇటువంటి హంగుదారులుగా వున్నటువంటివారు వున్నచోట, ఆ గిరాకి పెరిగింది. అసలు ఎన్నికలనే, మార్కెటుకు తీసుకువచ్చారు. ఎన్నికలను మార్కెటుకు తీసుకువచ్చినపుడే ప్రజలందరూ మార్కెటుకు వచ్చారు, ఓటర్సు మార్కెటుకు వచ్చారు. నిలబడే సభ్యులు కూడా మార్కెటుకు వచ్చి, మార్కెటులో voters ను కొనుక్కొనే పరిస్థితి ఏర్పడింది. ఎన్నికలు ఎప్పుడయితే మార్కెటులోకి వచ్చినవో, ఓట్లు ఒక సరకు క్రింద మారిందో, అప్పుడు ఓటర్లకు, కొనటమును అవినీతి అని పేరుచెప్పి దానిని నిరోధించగలమని చెప్పుకోవటం ఆత్మ పరిశీలన చేసుకోటానికి మార్గం కాదు. అలా చెప్పుకోవటం ఆత్మవంచన చేసుకోవటం అవుతుంది. మనం కేవలం వుపదేశాలు చేయటానికి తయారయాం

తప్ప వాస్తవ స్థితిని గమనించటంలేదు. ఈ అవినీతిని నిర్మూలించటానికి అనేక మంది అనేక వుపాయాలు చెబుతున్నారు. ఒక చెట్టును ఎండబెట్టాలంటే ఆకులన్నీ దూసి పారేసి చెట్టు మోడయి పోయిందని చెప్పినట్టు వుంది. ఆకులన్నీ దూసి పారేస్తే కొన్నాళ్ళయ్యేటప్పటికి మళ్ళీ ఆకులు, కొమ్మలు, రెమ్మలు వేసుకుని పూలు పూస్తుంది. చెట్టుని ఎండించాలంటే దాని మూలాన్ని సమూలంగా ఛేదించాలి. శిఖరాగ్రములో వున్న అవినీతిని, ఆ శిఖరాగ్రాన్నుండియే పరిచేయాలి. అన్నది మరిచిపోయి, ఎక్కడో క్రిందవున్న గ్రామజనులు చేస్తున్నారు, పంచాయితీ అధ్యక్షులు చేస్తున్నారు. సమితి అధ్యక్షులు చేస్తున్నారని చెప్పటం సరియైనది కాదు. పూర్వం "యథారాజా, తథా ప్రజా". భూస్వామికి యుగంలో వచ్చినటువంటి ఆ ఆర్యోక్తి యీనాడు చెల్లుతుందో లేదో కాని ఇపుడు "యథానాయకః తథా అనుచర" అని అనుకోవచ్చును. పైన వున్నటువంటి నాయకులు అవలంబిస్తున్న పద్ధతులు, క్రిందవున్న అనుచరులు అనుసరించక దానికి భిన్నమైన పద్ధతి ఎట్లా అనుసరిస్తారు ? అనుసరిస్తే అది న్యాయమార్గ మవుతుందా ? కాదుగదా ? దేశభక్తులు ప్రతిభావంతులు న్యాయమార్గ వాదులు నీతికోవిదులు, ఆదర్శమూర్తులు, మనకు నాయకులుగా వుంటారని, మన పాలక వర్గంలో వుంటారని మన ప్రజలందరికి బాధ్యత వహించి చేస్తారని, మనం కోరాం. ఆ విధంగా మనం అనుకుంటాం. కాని ఆచరణలో అనేక సందర్భాలలో తేలిందేమిటంటే అదంతా వట్టి శుష్కమైనవాదన, మిథ్యా తప్ప ఆలోచనకు ఆదర్శాలకు ఆచరణకు ఎక్కడా పోలిక లేని దనేది స్పష్టంగా కనబడుతోంది. పంచాయితీ President కు direct ఎన్నిక పెట్టిన, సమితి ప్రెసిడెంటుకు direct ఎన్నిక పెట్టినా, సమితి సభ్యుడికి direct ఎన్నిక పెట్టినా, ఓట్లను మార్కెటులో వరుకుగా చేసినంతకాలం ఈ విధానం మారిపోయేది ఏమీకాదు. కాబట్టి ప్రభుత్వం యీ విధానాన్ని మార్చటానికి తీవ్రంగా కృషిచేయాలి. దాంతోపాటు నైతిక పునరుజ్జీవనాన్ని సాధించటానికి తీవ్రమైన ప్రయత్నం పెద్దఎత్తున ప్రారంభిస్తేనే దాన్ని తొలగిస్తాము తప్ప మరొక మార్గంలేదు. అందువల్ల దానికోసం మనం ప్రత్యేకంగా పూనుకోవాల్సిన అవసరం వుందని నా వుద్దేశ్యం.

ఈనాడు ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. ఇతర దేశాలలో తమ శక్తియుక్తులన్నీ చూపించి, తమ శాస్త్రపరిజ్ఞానాన్ని చూపించి ఆకాశంలో స్పుత్నిక్‌లను ఎగరవేస్తున్నారు. మనం వారికంటే ఎక్కడా వెనుకబడలేదని రుజువుచేసుకోవటానికి ఆహారధాన్యాల ధరలను మాత్రం ఆకాశంలోకి

వూరికే ఎగురవేస్తున్నాం. ఈ మధ్య ఆహారధాన్యాల ధరలను అదుపులో పెట్టి ప్రజలకు అందుబాటులోకి తేవటానికి కేంద్రమంత్రుల దగ్గరనుంచి, అతిరధులు మహారధులు అందరూ కదలి ఒకచోట కూడారు. ఈ సమస్య పరిష్కారం చేస్తారని అనుకున్నాం. కేంద్ర మంత్రుల సమావేశం జరిగింది. ఆహార మంత్రుల సమావేశం జరిగింది. పదే పదే మిల్లు ఓనర్లందరికి హెచ్చరిక చేశారు. ఇక ధరలు పెంచితే మీ పనిపడతామన్నారు. మిల్లులు స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ అతిరధ మహారధులు ఆయుధాలు తీసికొని, విపరీతంగా పెరిగిన యీ ఆహార ధరల మహారాక్షసిని సంహారంచేసి ఆ చితాభస్మాన్ని తాగేసి యీ ప్రపంచంలో లేకుండా చేస్తారని మేము అనుకుంటే చివరకు అయిందియేమిటి ? ఈ ఆహార ధరలు పెరిగినటువంటి రాక్షసిని కని, పెంచినట్టి పెద్దలంతా బొర్రలు పెంచుకొన్నట్టి పెత్తందారులు అక్కడ కూర్చుని ఏమి గ్రుడ్లు ఉరిమిందో—ఏమి చేశారో, కాని కాళ్లు చెడుగుడు ఆడినాయో, ఒళ్లు చెమటపట్టిందో చివరకు ఎందుకూ గాకుండా అసలు వారెందుకు సమావేశం అయినారో అది వదలిపెట్టి మళ్ళీ మెదలకుండా తిరిగివచ్చారు, తినటానికి ఆహారం లేకుండా చేశారు. ఆంధ్ర దేశానికి ధాన్యాగార మనదగినవి కృష్ణా, గోదావరి జిల్లాలు. ఆ జిల్లాలలో ఏలూరు, తాడెపల్లిగూడెంలో ఆకలి యాత్రలు సాగించవలసిన అవసరం ఏర్పడింది. అది వాస్తవం కాదా ? గోదాములో కావలసినంత ధాన్యం నిల్వయున్నది. ఆ నిల్వయున్న ధాన్యం రవాణా లేక వ్యాగన్లు. లేక అక్కడ మూలుగుతున్నాయి. కాని తిండిలేక అన్నార్తులైన దానసూర్తులంతా అక్కడే నిలబడి అన్నమో అని మూలుగుతూ కూర్చున్నారు అక్కడ. "నూకలో రామచంద్రా" అని యేడ్చేవారున్నారు. "కాసులో బ్రహ్మానందా" అని ఏడ్చేవారున్నారు. కాని వారికి నూకలూలేవు, కాసులూలేవు. చివరకు జరిగింది ఏమిటి తినటానికి తిండిలేదు. ఇది ఈనాడు వున్నపరిస్థితి. "ఇంటిపేరు కస్తూరి, ఇంట్లో గబ్బిలాల కంపు" అన్నట్లు ఆంధ్ర దేశానికంతా పెద్ద ధాన్యాగారమని గోదావరి జిల్లాలో చాలా ఎక్కువ ధాన్యం వుంది. ఇతర రాష్ట్రాలకు కూడా మనం ఎగుమతి చేసుకుందాం అని చెప్పుకున్నచోటనే తిండిలేక అంగలార్చే ప్రజలు అంతా అన్నార్తులై చేత పొట్టపట్టుకుని తిరగవలసిన పరిస్థితి ఆకలియాత్ర చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. చౌకడిపోలలో సేరు 58 N.Ps. కు బియ్యం వస్తాయని కలక్టరు ప్రకటించటం ప్రజలు కొనుక్కోవడానికి పోతే, అక్కడ బియ్యం లేకపోగా బయట 75 nP. గాని దొరకని పరిస్థితివుంది. కృష్ణా జిల్లాలో

బందరులో కూడా ఆ రకమైన పరిస్థితి వుంది. ఆహారధాన్యాల ధరల నదుపులో పెట్టాలనే కోరిక ప్రభుత్వానికుందా ? ఆ సాహసం, ఉందా ? ప్రజలమీద విశ్వాసం వుందా ? ఆ సాహసం విశ్వాసం వుంటే ధరల నెందుకు అదుపులో పెట్టలేరు ? వాటిని అదుపులో పెట్టి ప్రజల సమస్యలను పరిష్కరించలేక, ప్రజలకు తోడ్పడలేనప్పుడు ఎందుకు యీ గద్దెలమీద కూర్చోవాలి ? దిగిపోతే ప్రజలు ఎంతో సంతోషిస్తారు. ఈ సమస్యను పరిష్కరించగలిగినవారు వస్తారు. గద్దెవదలకుండా జలగలా పట్టుకుని, సమస్య పరిష్కారం చేయకుండా ప్రజలకు వ్యతిరేకంగా పోతూ ఎక్కడ సమస్యను అక్కడ వదలిరావటం ఇది విజ్ఞత అనిపించుకుంటుందా అని అడుగుతున్నాను. మిల్లులు స్వాధీనం చేసుకుటామన్నారు. దేశంలోవున్న 16,18 వేల మిల్లులను ఎక్కడ స్వాధీనం చేసుకోగలుగుతారు ? వాటిని స్వాధీనం చేసుకోకపోతేమానె 10, 12 మంది చేతులలో వున్నట్టి బ్యాంకులను స్వాధీనం చేసుకోండి. అవి స్వాధీనం చేసుకోకుంటే ద్రవ్యోల్బణ సమస్యను పరిష్కారం చేసుకోవచ్చును. టోకు వ్యాపారస్తులకు, గుత్త వ్యాపారస్తులకు యిచ్చే Loans లేకుండా చేయవచ్చును. రైతాంగానికి అప్పులీయవచ్చును. అదనంగా ఉత్పత్తి పెంచవచ్చును. ఆ రకంగా దేశంలో వున్న సమస్యను పరిష్కారం చేయవచ్చును. ప్రభుత్వం ఈ ధాన్యం వ్యాపారం చేయబోయేముందు బ్యాంకులను స్వాధీనం చేసుకుంటే కావలసిన డబ్బు ప్రభుత్వం స్వాధీనంలో వుంటుంది. అప్పుడు యీ సమస్య పరిష్కారమవుతుంది. పుగాకు విక్రయం విషయంలో గ్రామాలలో రైతాంగం పరిస్థితి దారుణంగా వుంది. రైతాంగం తమ దగ్గర ఉన్న పుగాకు మొత్తం వ్యాపారుల చేతికియిచ్చారు. వ్యాపారులు గోడౌన్సులో నిల్వ పెట్టుకున్నారు. నిల్వపెట్టుకున్న వరకు విడుదల కావడం లేదు నిల్వ విడుదల కాకపోవటానికి కారణమేమిటి. ఇతర దేశాలనుంచి మనకు తగిన ఎగుమతులు రాలేదు. ఇక్కడ ఎగుమతులు చేసుకునేందుకు ఆర్డర్లు రాలేదు. ఇది ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. Call attention లు పెట్టారు, సదస్సులు పెట్టారు, సమావేశాలు చేశారు. కాని జరిగిందేమిటి ? విడుదల అయిందా ? ప్రభుత్వం మాత్రం విడుదల అయిందని చెప్పి ఆత్మ సంతృప్తి ప్రకటించారు. "మనదేశంలో నాణ్యమైన పుగాకు పండుతున్నది. ఇతరదేశాల వారికి నాసిరకం పొగాకు కావాలి. మీరుకూడా నాసిరకం పొగాకు పండించండని హితబోధ చేస్తున్నారు. అదెక్కడిపద్ధతి ? బంజరు భూములు సాగుచేస్తామంటే సాగుచేసి కష్టపడేదని మీకెందుకు ? సాగుకాకుండా సోమరులుగా వుండండి. ఈ

భూములలో పండించటం ఎందుకు ? బంజర్లుగా వుంచండి. అని ఈ రకమైన బోధచేయటం అర్థం కావటంలేదు. ఇదివరకు నాణ్యమైన పుగాకు పండించటానికి కావలసిన ఏర్పాటు చేశారు. అందుకొరకు Research Stations పెట్టారు. కాని ఇవాళ నాశిరకం పండించమంటున్నారు. నాసిరకం పండిస్తే రైతుకు గిట్టుబాటు అవుతుందా ? నాసిరకం పుగాకుకు వున్న Rate ఎంత ? పొలంలో ఎరువు లకుగాని, దానికిపెట్టే నాటు ఖర్చులుగాని పూశింగు ఖర్చులుగాని ఇవన్నీ కలిపితే యకరానికి 5, 6 వందలు ఖర్చు అవుతుంది. బ్యారనుకు అద్దె 200 రూ॥లు. ఒక యకరంలో నాసిరకం పొగాకు పుట్టో పంధుమో పండితే రైతు ఎక్కడనుండి తెచ్చి పొగాకుపండిస్తాడు? రైతునెందుకు ఈ నాసిరకం పుగాకు పండించమనేటట్లు? అందువల్ల పండించడం నాసిరకం ఆయినా మేలురకం పొగాకుకంటే ఎక్కువ రేటు సంపాదించి పెడతారా? అలా సంపాదించి పెట్టగలిగే స్థితికగాని, అలాంటి order తీసుకురాగలిగివ స్థితిగాని, రైతాంగానికి మేలుచేసే స్థితికిగాని ప్రభుత్వం పూనుకున్నదా అంటే పూనుకోలేదు. రైతాంగానికి డబ్బులు రాలేదు, వ్యాపారస్థులు యివ్వలేదు. వారికి ఆ నిలువలు విడుదల అయ్యేటట్లుగా కృషిచేయ చేయడానికి వెంటనే పూనుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి : అధ్యక్షా, సాధారణంగా గవర్నరుగారి ఉపన్యాసం రాబోతున్నది అంటే plan కు సంబంధించి ఏపని చేయగలిగాము, ఏపని చేయలేకపోయాము, అనేక ప్రధానమైన విషయాలు ఆ ఉపన్యాసంలో అసెంబ్లీ ముందు ప్రభుత్వం పెడుతుందని ఆశిస్తాము. కాని ఈ ఉపన్యాసం ఎవరు వ్రాశారోగాని చిన్న విషయాలగురించి చిన్న మనుష్యులు వ్రాసినట్లుగా కనబడుతున్నది గాని plan కు సంబంధించిన పెద్దవిషయాలగురించి Cabinet ఆలోచించి వ్రాసినట్లుగా నాకు అగుపించడంలేదు. అసలు ప్రారంభంలో తీసుకున్నా జవహర్ లాల్ నెహ్రూగారి మృతికి సంతాపం తెలుపుతూ మనం అందరం వారి అడుగుజాడలలో నడవాలని ప్రారంభించినటువంటి దానిలోకూడ దురదృష్టవశాత్తు ప్రభుత్వంవారి ప్రధాన ఆశయాలు ఏవి అనేదికూడ సక్రమంగా అర్థంచేసుకోలేదేమోననిపించేటట్లుగా వ్రాశారు. అసలు దానికి ఒకవిధమైన రూపం ఇవ్వడంలోనే చాల లోపించిందని నేను అనుకుంటున్నాను. జవహర్‌లాల్ నెహ్రూగారికి ఒక ప్రత్యేకత ఉన్నది. ఆప్రత్యేకత మన జాతీయోద్యమంలో ఆయన చేసిన కృషివల్ల ఏర్పడింది. ఆ ప్రత్యేకత ఏమిటి? ఒక under developed country independent economic development వైపు పోదలచుకుంటే అది ఒక

planned economy లో అభివృద్ధికావాలని, ఆ planned economy కూడ public sector ద్వారా అభివృద్ధికావాలని. ఈ public sector, ఈ planned economy anti-imperialist colonial, non-aligned foreign policy ద్వారా అమలుజరపాలని, వీటికి ఉన్న సన్నిహిత సంబంధాన్ని ఆయన ప్రత్యేక కృషిద్వారా భారతదేశానికి నేర్పించినటువంటి ఒక లక్షణం Democracy మిగతా విషయాలు general గా ప్రతిపక్షాలు మాట్లాడుతున్నటువంటి విషయాలే. ఈ democracyకి ఒక రూపం యిచ్చి ఆ రూపాన్ని తాము ఏదో ఒక పద్ధతిలో అమలు జరపడానికి ప్రయత్నించిన ప్రత్యేకత నెహ్రూగారిలో ఉన్నది. నెహ్రూగారికి మనం యిచ్చిన జోహారులు ఆతరువాత వారిని మనం అనుసరించాలని వ్రాసిన వాటిల్లో ఎక్కడా planned economy అనేదేమిగాని, public sector గురించి గాని, non-aligned policy అని meaning గాని లేదు అనేటట్లయితే—మన ప్రభుత్వానికి నెహ్రూగారి ప్రధాన ఆశయాలు గుర్తుకు ఉన్నాయా అనే సందేహం ఏర్పడుతున్నది. Third plan లో గాని రాబోయే fourth plan లో గాని వీరు అమలు జరుపుతున్న policy లు కూడ వీళ్ళకు గుర్తు ఉంటుందా అనే సందేహం కలుగుతూ ఉంటుంది. Five Year Plan గురించి fourth plan మనం ఏవిధంగా చేయాలి. "Over the last 3 years the State's plan effort steadily increased and the outlay for the years.....current year is Rs. 72.53 crores." అని వ్రాశారు. Rs. 72.58 crores అని కొన్ని figures యిచ్చారు. రూపాయలు ఖర్చు చేయడం మాత్రమే plan కాదు. అది ఒక భాగం. కాని మన plan లో ప్రధాన మైన భాగాలు కొన్ని వున్నాయి. ప్రధానమైన భాగాలలో industrial development కు సంబంధించి—Andhra Paper mills కు సంబంధించిన వ్యవహారంలో ఏమిచేశారనేది యింతులో పేర్కొనకపోవడం, కొత్తగూడెం fertilizer factory మనదేశానికి ప్రధానమైన భాగంగా మన plan లో వేసుకున్నటువంటిది private sector లోనైనా ఏమైపోయిందో ప్రస్తావించక పోవడం చూచేటట్లయితే—ప్రధానమైన plan sectors ఏమైపోతున్నాయి అనే విషయం అసలు ప్రభుత్వం దృష్టిలోనే లేదు.

ప్రభుత్వం దానినిగురించి ఆలోచిస్తున్నట్లో లేదో, మాకు, అసెంబ్లీ మెంబర్లకు దానిగురించి తెలియచెప్పకపోవడం చూచేటట్లయితే ప్రభుత్వం చిన్న విషయాలమీదకు కేంద్రీకరిస్తున్నది. ప్రధానమైన విషయాలు వీరి దృష్టిలో

లేవేమోననిపిస్తుంది. విద్యుచ్ఛక్తి తీసుకుందాము. విద్యుచ్ఛక్తికి సంబంధించి ఆంధ్రదేశం చాల వెనకబడి ఉన్నదని మనకందరకు తెలుసు. విద్యుచ్ఛక్తికి మనం కొన్ని plans వేసుకున్నాము. కొత్తగూడెం థర్మల్ స్టేషన్, రామగుండం థర్మల్ స్టేషన్ ఉన్నాయి. దురదృష్టవశాత్తు కొత్తగూడెం, రామగుండం థర్మల్ స్టేషన్స్ ఎన్నడో plan ప్రారంభించినాకూడ, World Bank పుణ్యమా అంటూ ఆ కాగితాలు అమెరికానుంచి హైదరాబాద్‌కు, హైదరాబాద్ నుంచి అమెరికాకు తిరుగుతున్నాయిగాని కొత్తగూడెం, రామగుండం థర్మల్ స్టేషన్స్‌కు ఒక స్వరూపం ఏర్పడి ఎప్పుడు ప్రారంభించబోతున్నారు, ఎప్పుడు పూర్తిచేయ బోతున్నారు: ఆంధ్రదేశంయొక్క—industrial development కు పునాది అయిన థర్మల్ స్టేషన్స్ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయడానికి తీసుకున్న కార్యక్రమం ఏమిటి? plan ఏమిటి? దానిని ఎంతమాత్రం successful గా అమలు జరిపినాము; జరపలేదు అనే విషయాన్ని ఎక్కడైనా పొందుపరచినారేమోనని వెదికి, వెదికి చూస్తే అదిమాత్రం అవుపించదు. మిగతావన్నీ అగుపిస్తాయి. Irrigation projects తీసుకున్నారు. Irrigation projects mention చేసినందుకు నేను సంతోషపడుతున్నాను. అందులో నాకు నొప్పికలిగించిన విషయం ఒకటి ఉన్నది: Tungabhadra high level canal ఎప్పుడు పూర్తి అవుతుందో యిందులో లేదు. రాజోలిబండ division scheme కు సంబంధించి end of March, 1965 కు పూర్తిచేస్తాము అనే హామీ యిందులో యివ్వబడుతున్నది. 1945 లో ప్రారంభమైన తుంగభద్ర ప్రాజెక్టు, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన Tdngabhadra high level canal—1964 లో—ఈనాటికి అది ఎప్పుడు పూర్తి అవుతుందో ప్రభుత్వానికి తెలియనటువంటి దుస్థితి ఏర్పడి ఉన్నది అంటే—ఆ ప్రాంతంలో ఉన్న క్షామ పీడిత ప్రజానీకం ఎంత ఆందోళనపడుతూ ఉంటుందో. ఎంత నిరాశచెందుతూ ఉంటుందో అనేవిషయాన్ని ప్రభుత్వం గమనించినట్లు లేదు. Tungabhadra high level canal కనీసం 1966లో 3rd five year plan పూర్తి అయ్యేటప్పటికి పూర్తి అవుతుందనే విషయం దీనిలో చూద్దాము అంటే యిందులో అది అవుపడడంలేదు. ప్రధానమైన productive centres మనకు irrigation, విద్యుచ్ఛక్తి, industries. ఈ మూడింటికి సంబంధించి ఈ address మాత్రం చాల వెనకబడి ఉన్నది. ప్రభుత్వ దృష్టిలో కూడ ఈ వెనుకబాటునే చూపించేటట్లయితే—రానున్న రెండు సంవత్సరాల కాలంలో ప్రభుత్వంయొక్క plans గురించిగాని స్కీమ్సు గురించిగాని ఆందోళన

పడవలసిన సమస్యగాని, తృప్తికరమైన సమస్యగాని కాదు ప్రభుత్వం మేజర్ సెక్టార్స్‌మీద కేంద్రీకరించి ఈ మేజర్ సెక్టార్స్‌లో మనం అభివృద్ధిని, అభ్యున్నతిని సాధిస్తేనేతప్ప మిగతా sectors యొక్క అభివృద్ధి అనేది వాటిదేని అభివృద్ధిగా ఉంటుందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటేగాని దీనికి తగినటువంటి ప్రత్యేకతను మీరు ఇవ్వలేరు అని నేను ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను. ఇక పోతే అధిక ధరలు, ఈ section చదువుతూ ఉంటే నాకు ఆశ్చర్యం వేస్తున్నది. నా amendment లో వ్రాసినట్లుగా There seems to be smug complacency in the minds of the Government. A serious thing is happening today. Prices are rising at a rate which is unimaginable.

ఇప్పుడు నాకు అనిపిస్తున్నది ఏమిటంటే—inflationary economy లో ఈనాడు దురదృష్టవశాత్తు ఈ prices 1921—22 period లో జర్మనీలో జరిగినట్లు, లేకపోతే 1944—45 period లో చైనాలో జరిగినట్లుగా మన కట్టులో లేనటువంటి విధంగా, అవి తప్పించుకు తిరుగుతున్నాయేమోననిపిస్తున్నది. దీనిని పట్టుకొనేది ఎట్లాగు అనే విషయాన్ని ఆలోచించి ఆ వివరణ ఏదైన మనకు యిస్తుందేమోనని నేను చూచాను. కాని ప్రభుత్వం దానినిగురించి ఏమి చెప్పనే లేదు. It has shown complete satisfaction over the steps that it has taken so far. What are those all steps, all the steps that the Government have enumerated here?

1. The Rice (A.P.) Price Control Order, 1963;
2. The Andhra Pradesh Exhibition of Price Lists of Goods Order, 1963;
3. The Andhra Pradesh Foodgrains Dealers' Licensing Order, 1964.

ఇవి enumerate చేసి 'thus all steps are being taken to arrest the rise in prices' అని తెలిపారు.

నేను ముఖ్యమంత్రిగారిని వినయంగా అడుగదలచుకొన్నాను. ఈ steps తీసుకొన్న తరువాత ఒక వస్తువుపైన ధర ఎక్కువైనా తగ్గిందా? ఒక్క వస్తువుపైన ధర తగ్గకుండా దినదినము పెరిగిపోతూ ఉంటే ఈ చర్యలు

తీసుకొన్న తరువాత ధరలు ఎందుకు పెరుగుతున్నట్లు ? ఈ విషయాన్ని ప్రభుత్వం గమనంలోకి తీసుకొని మిగతా చర్యలు తీసుకొనడానికి ఏమి ప్రయత్నం చేసినది? మరొక విచారకరమైన విషయం.

It has been decided to conti-ue the existing system. I am thankful to the Government that they have not abolished them.

దీని అర్థం అదేకదా! ఇప్పుడు నడుస్తున్న fair price shops రద్దుచేయరట. వాటిని అట్లాగే పెడతారట. పెట్టినంతమాత్రాన చాలా? District Towns లో, తాలూకా towns లోను జనాభా ఎక్కువగా వున్న ప్రదేశాలలో వీటిని increase చేసి రోజు రోజు ధాన్యాన్ని supply చేసి, ప్రతిరోజు ధాన్యం అక్కడ అమ్మేటట్లుగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే—ఏవిధంగా price ను cotrol చేయదలచుకున్నారు అని నేను ప్రభుత్వమును అడగదలచుకున్నాను.

Mr. Speaker: The House adjourns to tomorrow 8-30 a.m.

1-30 P. M. the House then adjourned till Half past Eight of the clock on Friday, the 3rd July, 1964.